చైతన్యరథం
సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## సింగయ్య మృతి కేసులో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు బాధాకరం

- ప్రభుత్వం వెంటనే అప్పీలుకు వెళ్లాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

9

# పెద్దకొడుకులా సేవ చేస్తున్నా

- కుప్పం ప్రజా వేదికపై సీఎం చంద్రబాబునాయుడు




- ప్రతి కుటుంబానికీ సంక్షేమం డబుల్
- నేరాలు చేస్తారు... నాపై నెపం నెడతారు
- ఇప్పుడున్నది 2014 సీఎం కాదు... 1995 సీఎం
- ఏడాదిలో కుప్పానికి హంద్రీ-నీవా నీళ్లు
- కుప్పంలో విమానాశ్రయం ఏర్పాటు దిశగా అడుగులు
- నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి రూ.50 కోట్లు
- కుప్పం అభివృద్ధికి బ్రహ్మాండమైన ప్రణాళిక
- అభివృద్ధికి, సంక్షేమానికి సైకిలే బెస్ట్

- వివరాలు 2,3లో...

## గడపగడపలో సీఎం

- మూడుగంటలపాటు ఇంటింటి ప్రచారం
- ఆత్మీయ స్వాగతం పలికిన తిమ్మరాజుపల్లి
- ప్రభుత్వ పనులు, లక్ష్యాలు వివరించిన చంద్రబాబు
- పీ-4కు సహకరిస్తామన్న 'మార్గదర్శు'లు
- సమస్యల పరిష్కారానికి సీఎం ఆదేశాలు

6





## కుప్పం అభివృద్ధికి రూ.1617 కోట్ల ఒప్పందాలు

- స్థానిక యువతకు శిక్షణ ఇవ్వనున్న హిందాల్కో ట్రస్ట్
- మరో మూడు సంస్థలతో కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ఒప్పందాలు
- బ్రాండ్ కుప్పంతో గిఫ్ట్ హ్యాంపర్ తయారీ

5



## చదువుల పండుగకు సర్వం సిద్ధం..!

- 10న రాష్ట్ర వ్యాప్తంగా 'మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0
- బడులతో తల్లిదండ్రుల బంధం బలోపేతానికి ప్రభుత్వ కృషి
- దేశంలోనే తొలిసారిగా ఒకే రోజు, ఒకేసారి ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలన్నింటిలోనూ మెగా పీటీఎం 2.0
- 61,135 విద్యా సంస్థల్లో 2,28,21,454 మందితో బృహత్ కార్యక్రమం
- సరికొత్త రికార్డులు నెలకొల్పనున్న మెగా పీటీఎం 2.0

8

## ఏడాదిలో ఎంతో సంక్షేమం, అభివృద్ధి

- మంత్రి లోకేష్‌తో సంతోషం పంచుకున్న జనం
- తాడేపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం
- ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించిన మంత్రి
- పలు సమస్యలను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువచ్చిన స్థానికులు
- పరిష్కరించి అండగా ఉంటామని మంత్రి భరోసా

7



## సింగయ్య భార్య పొంతన లేని మాటలు

- అసత్యాలు వల్లెవేయించి జగన్ నీచ రాజకీయాలు
- మంత్రి అనగాని సత్యప్రసాద్ ధ్వజం

11

## అబద్ధాలు చెప్పించారు

- సింగయ్య భార్యను బెదిరించి తప్పుడు స్క్రిప్ట్ చదివించారు
- మానవత్వంలేని మృగం జగన్
- లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు

10



ప్రభుత్వ విద్య బలోపేతంలో..

## ఉపాధ్యాయులపై పవిత్ర బాధ్యత

- సర్కారీ స్కూళ్లను అద్భుతంగా తీర్చిదిద్దటమే ఏకైక లక్ష్యం
- ఇకపై విద్యార్థుల అభ్యసన ఫలితాలపై దృష్టిపెడతాం
- విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టీకరణ
- ఉండవల్లి నివాసంలో 'షైనింగ్ టీచర్'ను ఘనంగా సత్కరించిన మంత్రి లోకేష్

3

చైతన్యరథం

# పెద్దకొడుకులా సేవ చేస్తున్నా



- ప్రతి కుటుంబానికీ సంక్షేమం డబుల్
- నేరాలు చేస్తారు... నాపై నెపం నెడతారు
- ఇప్పుడున్నది 2014 సీఎం కాదు... 1995 సీఎం
- ఏడాదిలో కుప్పానికి హంద్రీ-నీవా నీళ్లు
- కుప్పంలో విమానాశ్రయం ఏర్పాటు దిశగా అడుగులు
- నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి రూ.50 కోట్లు
- కుప్పం అభివృద్ధికి బ్రహ్మాండమైన ప్రణాళిక
- అభివృద్ధికి, సంక్షేమానికి సైకిలే బెస్ట్
- కుప్పం ప్రజా వేదికపై సీఎం చంద్రబాబునాయుడు

కుప్పం (చైతన్య రథం): విధ్వంసమైన రాష్ట్రాన్ని వికాసంవైపు అడుగులు వేయిస్తూ.. సంక్షేమం అభివృద్ధి చేపడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తూ.. ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకుగా పని చేస్తున్నానన్నారు. రెండు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ.1292.74 కోట్ల విలువైన అభివృద్ధి, సంక్షేమ, ప్రత్యేక పథకాల ప్రారంభోత్సవ, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలాగే కుప్పంలో రూ.1271.65 కోట్ల పెట్టుబడులు పెట్టే వివిధ కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ సందర్భంగా కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం, తుంసీ ఏపీ మోడల్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో కుప్పం ప్రజలతోనూ.. వివిధ పథకాల లబ్దిదారులను ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. కుప్పం అభివృద్ధి ప్రణాళికలను వివరించడంతోపాటు... రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఇదే సందర్భంలో అభివృద్ధికి ఆటంకం కలిగిస్తూ... రాజకీయాలను నేరమయం చేసే కొన్ని పార్టీల కుట్రలను సీఎం చందబాబు ఎండగట్టారు.

## కుప్పంలోని చివరి ఎకరానికీ హంద్రీ-నీవా నీళ్లు

కుప్పం అభివృద్ధికి బ్రహ్మాండమైన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు చంద్రబాబు వివరించారు. నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి సాధించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. "సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా మీ ముందుకు వచ్చా. దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా కుప్పాన్ని తయారు చేస్తాం. రూ.3,890 కోట్లు వెచ్చించి.. హంద్రీనీవా పనులు పూర్తి చేస్తున్నాం. కుప్పంలో ఇప్పటికే హంద్రీ-నీవా కాల్వల లైనింగ్ పనులు జరుగుతున్నాయి. కుప్పం నియోజకవర్గంలో రూ.42.07 కోట్లతో 30.14 కిలోమీటర్ల మేర హెచ్ఎన్ఎస్ఎస్ కాల్వ పనులు పూర్తయ్యాయి. కుప్పంలో చివరి ఆయకట్టు వరకూ నీళ్లు తీసుకువస్తాం. ఈ ఏడాదిలోనే కుప్పం నియోజకవర్గానికి హంద్రీనీవా నీళ్లు పారిస్తాం. అభివృద్ధి చేసే వారికి మాత్రమే సంక్షేమం గురించి మాట్లాడే హక్కుంటుంది. అప్పుచేసి సంక్షేమం చేస్తామనటం ఏంపరిపాలన..? అప్పు తెచ్చి అభివృద్ధి చేసి వచ్చిన ఆదాయాన్ని సంక్షేమానికి ఖర్చు చేయటమే నిజమైన ఆర్థిక వ్యవస్థ. గత ఏడాదిగా రాష్ట్రంలో ఈ విధానాన్నే అవలంబిస్తున్నాం. ప్రజలంతా ఆశీర్వదించబట్టే ఏడాదిగా సుపరిపాలనను రాష్ట్రంలో అందిస్తున్నాం. కుప్పంలో రూ.1292 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనుల్ని చేస్తున్నాం. ఇప్పటికే రూ.125 కోట్ల విలువైన పనులు కూడా పూర్తి అయ్యాయి. రాష్ట్రంలో గుంతలులేని రహదారులే లక్ష్యంగా పనిచేసాం. గతంలో మహిళలు కట్టెల పొయ్యిపై వంట చేయకూడదని దీపం పథకం అమలు చేశాం. నాడు దీపంతో గ్యాస్ కనెక్షన్లు ఇచ్చాం.. నేడు దీపం-2.0తో ఉచిత సిలెండర్లు ఇస్తున్నాం. స్వర్ణ కుప్పం ప్రాజెక్టులో భాగంగా రహదారులను సీసీ, బీటీ రోడ్లుగా మారుస్తున్నాం. కుప్పం నియోజకవర్గంలో ప్రతీ ఇంటిలోనూ వంటగ్యాస్ ఉంది" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

## బ్రాండ్ కుప్పం

"గతంలో బ్రాండ్ కుప్పం అనేది లేదు. ఇప్పుడు బ్రాండ్ కుప్పం పేరుతో మార్కెట్టులో ప్రమోట్ చేస్తాం. కుప్పంలో తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తాం. కుప్పంలో ఎయిర్‌పోర్టు రాబోతోంది. రూ.850 కోట్లను కుప్పం విమానాశ్రయానికి ఖర్చు చేయబోతున్నాం. విమానాశ్రయానికి భూములివ్వొద్దని కొందరు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తారు. ఎయిర్ పోర్టుకు భూమిచ్చిన వారికి మెరుగైన ప్యాకేజీ ఇస్తాం. అమరావతి రాజధానికి భూములిచ్చారు.. రాజధాని రైతులకూ ప్యాకేజీ ఇచ్చాం. కుప్పంలో ప్రతి ఇంటిపైనా సోలార్ ప్యానెల్ ఉండాలి. ప్రతి ఒక్కరూ సోలార్ ప్యానెల్ పెట్టుకునేంత వరకు నేను మీ వెంట పడతాను. ఇళ్లపై రూఫ్ టాప్ ఏర్పాటు ద్వారా మనమే సొంతగా విద్యుత్ తయారు చేసుకోవచ్చు. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగానే పీఎం సూర్యఘర్ పథకం కింద సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేస్తున్నాం. బీసీలకు రాయితీ కింద సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేస్తాం. సూర్యఘర్ పథకాన్ని పూర్తిగా వినియుగించుకుంటే కరెంటు కోతల పరిస్థితి ఉండదు. కరెంటు ఛార్జీలు కట్టే పరిస్థితి ఉండదు. కుప్పంలో ఏసీల అవసరం ఉండదు కానీ.. అవసరమైతే ఏసీలకు సోలార్ విద్యుత్ పెట్టుకోవచ్చు. ఇళ్లకే కాదు వ్యవసాయానికి సోలార్ విద్యుత్ వినియోగించుకోవాలి. వ్యవసాయ మోటార్లకు సోలార్ ప్యానెళ్లు బిగించుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వ పథకం కింద మోటార్లకు సోలార్ ప్యానెళ్లు బిగిస్తాం. కుప్పం రైల్వేస్టేషన్ ఆధునీకరిస్తాం. చెన్నైకి, బెంగళూరుకు వెళ్లే వారికి మరింత సౌకర్యంగా ఉంటుంది. పలమనేరు నుంచి కృష్ణగిరి రహదారికి నాలుగు లేన్ల రహదారి వేస్తున్నాం. కుప్పంనుంచి హొసూర్ వరకూ మరో సమాంతర రహదారి నిర్మిస్తాం. కృష్ణగిరి, బెంగళూరు, కోలార్, చెన్నైలమధ్య కుప్పం కేంద్రంగా మారుతుంది. బ్రహ్మాండమైన అభివృద్ధి కుప్పంలో జరగబోతోంది. కుప్పం రూపురేఖలు మార్చేందుకు ఓ అద్భుతమైన ప్రణాళిక తయారు చేశాం" అని చంద్రబాబు వివరించారు.

## ఆరోగ్యం, ఆదాయం, అభివృద్ధి

"కుప్పం ప్రజల ఆరోగ్యం బాగుండాలి. ఆదాయం పెరగాలి. అభివృద్ధి చెందాలి. ఈ దిశగానే స్వర్ణ కుప్పం-2029 విజన్ సిద్ధం చేశాం. అన్ని రంగాల్లోనూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి.. దేశానికే కుప్పం నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా. కుప్పంలో ఆలయాల అభివృద్ధి కోసం రూ.50 కోట్ల నిధులు మంజూరు చేశాం. నియోజక వర్గంలో అన్ని ఆలయాలను పునరుద్ధరించేందుకు ప్రణాళిక చేస్తున్నాం. గోకులం షెడ్లు కూడా పెద్దఎత్తున కట్టించాం. నియోజకవర్గంలోని ప్రతీ ఇంటికీ ఆవులను ఇచ్చాం. అదే ఇప్పుడు ప్రతి ఇంటికీ ఆదాయాన్ని సమకూరుస్తోంది. వచ్చే రోజుల్లో కుప్పంలో 10 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి అవుతుంది. నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం బాగుండాలి. 130 ఈ-ఆటోలతో చెత్త సేకరిస్తున్నాం. ఎలక్ట్రిక్ ఆటోలతో తడి చెత్త, పొడి చెత్త సేకరిస్తున్న తొలి నియోజకవర్గంగా కుప్పం మారింది. పర్యాటక కేంద్రంగానూ కుప్పాన్ని తీర్చిదిద్దేలా కార్యాచరణ చేస్తున్నాం. హార్టీ కల్చర్ హబ్ రాయలసీమ అయితే.. దానికి దిక్సూచిగా కుప్పం మారుతుంది. వివిధ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుని కుప్పం యువతకు ఉపాధి కల్పిస్తున్నాం. బిల్ గేట్స్ ఫౌండేషన్ -టాటాతో కలిసి డిజిటల్ హెల్త్ రికార్డులు తయారు చేస్తున్నాం. పైలట్ ప్రాజెక్టుగా కుప్పంనుంచే దీన్ని అమలు చేస్తున్నాం. కుప్పం నియోజకవర్గం కోసం జన నాయకుడు పోర్టల్ ద్వారా నియోజకవర్గంలో సమస్యలు, అర్జీలకు పరిష్కారం చేస్తున్నాం.

- (మిగతా వివరాలు 3లో)





చైతన్యరథం

## ప్రభుత్వ విద్య బలోపేతంలో..

# ఉపాధ్యాయులపై పవిత్ర బాధ్యత

- సర్కారీ స్కూళ్లను అద్భుతంగా తీర్చిదిద్దటమే ఏకైక లక్ష్యం
- ఇకపై విద్యార్థుల అభ్యసన ఫలితాలపై దృష్టిపెడతాం
- విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టీకరణ
- ఉండవల్లి నివాసంలో 'షైనింగ్ టీచర్'ను ఘనంగా సత్కరించిన మంత్రి లోకేష్
- విద్యార్థిగా మారి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సలహాలు, సూచనలు స్వీకరణ





ఉండవల్లి (చైతన్యరథం): ప్రభుత్వ విద్య బలోపేతం చేసే బృహత్తర లక్ష్యంలో ఉపాధ్యాయులపై పవిత్ర బాధ్యత ఉందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. విద్యాశాఖలో మొదటి ఏడాది సంస్కరణలు పూర్తయ్యాయి, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే ఏకైక ధ్యేయంతో పనిచేస్తున్నాం, ఇకపై విద్యార్థుల అభ్యసన ఫలితాలపై దృషిసారిస్తామని పేర్కొన్నారు. కర్నూలు జిల్లా పత్తికొండ మండలం మారుమూల గిరిజన గ్రామం జేఎం తండాలోని ప్రభుత్వ ఏకోపాధ్యాయ ప్రాథమిక పాఠశాలలో వృత్తిపట్ల అంకింతభావం చూపి అద్భుత ఫలితాలు సాధిస్తున్న ఉపాధ్యాయురాలు ఎం.కల్యాణి కుమారిని కుటుంబంతో సహా ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని మంత్రి నారా లోకేష్ 'షైనింగ్ టీచర్' పేరుతో బుధవారం ఘనంగా సత్కరించారు.

### విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది ఆదర్శంగా నిలిచారు

2017లో జేఎం తండా మండల పరిషత్ ఏకోపాధ్యాయ ప్రాథమిక పాఠశాలకు బదిలీ అయిన ఉపాధ్యాయురాలు కల్యాణి తన అంకితభావంతో పాఠశాల రూపురేఖలు మార్చి విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారు. ఉపాధ్యాయులందరికీ ఆమె ఆదర్శంగా నిలిచారు. తాను బాధ్యతలు చేపట్టేనాటికి పాఠశాలలో ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు కేవలం 14 మంది విద్యార్థులు మాత్రమే ఉండగా అందులో ఇద్దరు మాత్రమే క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేవారు. ఒకానొక దశలో పాఠశాలను మూసివేయాలని భావించారు. ఉపాధ్యాయురాలిగా ఆమె బాధ్యతలు చేపట్టిన తర్వాత సొంత నిధులతో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడంతో పాటు పాఠశాలలో మౌలికసదుపాయాల కల్పనకు కృషిచేశారు. తన పనితీరుతో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పాఠశాలపై తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించారు. దీంతో 2020-21 విద్యాసంవత్సరానికి విద్యార్థుల సంఖ్య 53 కి పెరిగింది. పొరుగు గ్రామాల నుంచి కూడా విద్యార్థులు చేరడం ప్రారంభించారు. ఇక్కడ విద్యనభ్యసించిన వారిలో 23 మంది విద్యార్థులు గురుకులాల్లో ప్రవేశం పొందగా, ఒకరికి ప్రతిష్టాత్మక నవోదయ పాఠశాలలో ప్రవేశం లభించింది. ప్రస్తుతం పాఠశాలలో 43 మంది విద్యార్థులు ఉన్నారు.

### విద్యార్థిగా మారిన విద్యాశాఖ మంత్రి

షైనింగ్ టీచర్‌తో సమావేశం సందర్భంగా విద్యార్థిగా మారిన విద్యశాఖ మంత్రి నారా లోకేష్.. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం చేపట్టాల్సిన చర్యలపై ఉపాధ్యాయురాలి నుంచి ఎంతో వినమ్రంగా సలహాలు సూచనలు స్వీకరించారు. వాటిని ఆచరణలో పెడతామని హామీ ఇచ్చారు. పట్టుదలతో స్కూల్‌ను అద్భుతంగా తీర్చిదిద్దారని అభినందించారు. సింగిల్ టీచర్‌గా ఉండి పెద్దసంఖ్యలో అడ్మిషన్లు తీసుకురావడం చరిత్ర అని ప్రశంసించారు. మీ నుంచి ఎంతో నేర్చుకోవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు కల్యాణి మాట్లాడుతూ.. తన వద్ద చదువుకునే విద్యార్థులు ఉన్నతంగా రాణించాలనే ఆశయంతో పనిచేశానన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కూడా మంచి విద్య లభిస్తుందనే నమ్మకం తల్లిదండ్రుల్లో కల్పించాలి. స్టార్ ఆఫ్ ది వీక్ పేరుతో ప్రతి సోమవారం హెూం వర్క్, హాజరు, క్రమశిక్షణ, ప్రేయర్, హ్యాండ్ రైటింగ్, వ్యక్తిగత పరిశుభ్రత, యూనిఫాంలో అత్యుత్తమంగా నిలిచిన విద్యార్థికి బహుమతి అందజేస్తాను. వారి ప్రోగ్రెస్‌ను నిరంతరం పర్యవేక్షిస్తాను. 'దీర్ఘాయుష్మాన్ భవ' పేరుతో విద్యార్థుల పుట్టినరోజు నాడు వ్యక్తిగత పరిశుభ్రత తెలియజేసేలా టీచర్‌కు సబ్బు ప్రదానం చేసే సంస్కృతి తీసుకువచ్చాం. పేద విద్యార్థులు చదువుకు దూరం కాకుండా ఉండేందుకు 'మా తొలి అడుగు' పేరుతో వారికి అవసరమైన పలక, బలపం, పెన్నులు, నోట్ పుస్తకాలు అందజేస్తాం. ఎవరైనా స్కూల్‌కు సెలవు పెట్టాలంటే ముందుగా అనుమతి తీసుకోవాలి. నేను సెలవు పెట్టాలన్నా అనుమతి తీసుకుంటాను. పిల్లలు బాగా చదవకపోతే తల్లిదండ్రులతో ఫోన్‌లో మాట్లాడతాను. ప్రతి రోజూ హెూంవర్క్ ఇస్తాను. చిన్న పిల్లలకు పండ్లు, కూరగాయల ఫొటోల ప్రదర్శన ద్వారా వారిలో చదువు పట్ల ఆసక్తి కలిగిస్తానని వివరించారు. మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ వల్ల ఎంతో ప్రయోజనం ఉందని, ఏకోపాధ్యాయ పాఠశాలలకు అదనంగా మరో టీచర్‌ను కేటాయించడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు.

### ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచాలి

ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో 9,600 పాఠశాలలకు తరగతికో ఉపాధ్యాయుడు ఉన్నారు. భవిష్యత్‌లో మరింత మెరుగుపరుస్తాం. విద్యార్థులకు హెూంవర్క్ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తాం. స్టార్ ఆఫ్ ది వీక్ ఆలోచన బాగుంది. డిజిటల్ విద్యకు ప్రాధాన్యత ఇస్తాం. ఇప్పటికే మెగా పీటీఎం నిర్వహణతో పాటు మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యం అందిస్తున్నాం. నిజానికి ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుంది. ఇక్కడే క్వాలిఫైడ్ టీచర్లు ఉంటారు. పట్టుదల ఉంటుంది. విద్యార్థులకు వర్క్ బుక్స్, రాజ్యాంగంపై చిన్నవయసులోనే అవగాహన కలిగించేలా చర్యలు తీసుకున్నాం. ముందు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు దృష్టిసారిస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రభుత్వం సీరియస్‌గా ఉందని తెలియాలి. డీఎస్సీని అడ్డుకునేందుకు 30 కేసులు వేశారు. అన్నింటినీ దాటుకుని ముందుకు వెళు న్నామన్నారు. సమాజంలోనూ మార్పురావాలని, విద్య ద్వారానే ఉన్నతస్థాయికి వెళ్తామన్నారు. ఇకపై ఉత్తమ ఉపాధ్యాయులను కలిసి సలహాలు, సూచనలు స్వీకరిస్తామని చెప్పారు.

కాగా విద్యాశాఖ మంత్రి స్వయంగా కలిసి సత్కరించడం పట్ల ఉపాధ్యాయురాలు కల్యాణి కుమారి హర్షం వ్యక్తం చేశారు.

# పెద్దకొడుకులా సేవ చేస్తున్నా

(2వ పేజీ తరువాయి)

10,393 మంది బంగారు కుటుంబాలు కుప్పంలో ఉన్నాయి. వీరందరికీ మార్గదర్శులను అనుసంధానం చేస్తాం" అని కుప్పం అభివృద్ధి ప్రణాళికలను సీఎం వివరించారు.

### పేదల కోసం అభివృద్ధి యజ్ఞం

"సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమానంగా చేస్తున్నాం. వచ్చిన ఆదాయం పేదవారికి కేటాయిం చాలి. అదే సమయంలో అభివృద్ధినీ సాధించాలి. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ఆ విధ్వంసాన్ని తలచుకుంటేనే భయం వేస్తోంది. రూ.10 లక్షల కోట్ల అప్పులు, అసలూ, వడ్డీలు కలిపి కట్టాలి. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలూ పడకేసేలా గత ప్రభుత్వం వ్యవహరించింది. కేంద్రం ఇచ్చిన డబ్బుల్ని కూడా వేరే వాటికి ఖర్చుపెట్టేసి వివిధ పథకాలను అస్తవ్యస్థం చేసింది. ప్రజల్ని కష్టపెట్టకూడదన్న లక్ష్యం తోనే సంక్షేమ కార్యక్రమాల్ని కొనసాగిస్తున్నాం. కొవ్వూ రు నియోజకవర్గంలో ఓ చర్మకారుడ్ని పలకరించి, డప్పు కళాకారులకిచ్చే పెన్షన్ ఇచ్చాను.. ఇది నాకు చాలా ఆనందాన్ని కలిగించింది. ఏ రాష్ట్రమూ ఏపీ ఇస్తున్నంత పెన్షన్ను ఇవ్వడం లేదు. కుప్పం పక్కనే తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు ఉన్నాయి.. అక్కడా ఇలా పెన్షన్లు ఇవ్వడం లేదు. దివ్యాంగులకు 12 రెట్లమేర పెంచి పెన్షన్ ఇస్తున్నాం. కిడ్నీలాంటి వ్యాధి గ్రస్తులకు కూడా ప్రభుత్వం సాయంచేస్తోంది. మంచా నికే పరిమితమైన వారికి రూ.15 వేలు ఇస్తున్నాం. మీ ఇంటికి పెద్దకొడుకు తరహాలో సేవచేస్తున్నా. కష్టాల్లో ఉన్న ప్రజల్ని ఆదుకోవటం కూటమి ప్రభుత్వ బాధ్యత. ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం పథ కం అమలు చేశాం. ఐదుగురు పిల్లలుంటే ఒకేసారి రూ.75వేలు చెల్లించాం. భవిష్యత్తులో కూడా ఈ పథ కాన్ని అమలు చేస్తూనే ఉంటాం. రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ.20వేలు చెల్లిస్తాం. గత ప్రభుత్వం రూ.7500 మాత్రమే ఇచ్చింది. గత ప్రభుత్వానికం టే.. డబుల్ సంక్షేమం చేస్తున్నాం. దీపంకింద గ్యాస్ పథకం, పెంచిన పెన్షన్ల కింద పేద, మధ్య తరగతతి వారిని ఆదుకుంటున్నాం. ఏ నాయకుడు ప్రజలకు అండగా నిలుస్తారు, జీవితాల్లో వెలుగులు నింపుతారో వారినే ఆదరించాలి. 3775 పెన్షన్లు కుప్పంలో అదనంగా ఇస్తున్నాం. రాష్ట్రంలో అర్హులందరికీ పెన్షన్లు ఇవ్వాలని నిర్ణయించాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలు అందుతున్నాయి. ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లకుండానే పౌరసేవలు అందేలా గవర్నెన్సును రూపొందించాం. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా సమస్య పరిష్కారం లభించేలా కార్యాచరణ చేపడుతున్నాం. ఆగస్టు 15లోగా 15 లక్షల బంగారు కుటుంబాలకు లక్షలమంది మార్గదర్శకులను సిద్ధం చేస్తాం. 2029నాటికి పేదరికం లేని రాష్ట్రాన్ని తయారు చేస్తా"మని చంద్రబాబు చెప్పారు.

### సైకిల్ ఈజ్ ది బెస్ట్

"కుప్పంలో 400 మంది డ్వాక్రా మహిళలకు ఈ-సైకిళ్లను అందిస్తున్నాం. ఎక్కువ శ్రమ లేకుండా సైకిల్ తొక్కవచ్చు.. వ్యాయామం కోసం కూడా సైకిల్ తొక్కాలి. అందుకే సైకిల్ ఈజ్ ది బెస్ట్, సైకిల్ తొక్కితే ఆరోగ్యం, ఆనందం. సైకిలే శాశ్వతం. గత ప్రభుత్వ హయాంలో ల్యాండ్ రికార్డులన్నీ అస్తవ్యస్తం చేశారు. 22ఏ భూముల్ని ఇష్టానుసారంగా అమ్మేశారు. రాష్ట్రంలో భూ వివాదాలు లేకుండా, ఆక్రమణలు లేకుండా కాపాడే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంది. గతంలో క్వార్టర్ బాటిల్ తాగి నానా యాగీ చేశారు. అఘాయిత్యాలకు పాల్పడ్డారు. రౌడీయిజం చేస్తే ఆటలు సాగనివ్వను. ప్రస్తుతం ఉన్నది సీబీఎన్-2014 కాదు.. సీబీఎన్-1995. 9సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన నాపై ఎప్పుడైనా నేరారోపణలు ఉన్నాయా..? ఇప్పుడు కొందరు రాజకీయాలను నేరమయం చేస్తున్నారు. బాబాయిని చంపి.. నాపై నేరం మోపారు. కారు కింద వారి కార్యకర్తల్నే తొక్కించి.. కుక్కపిల్లలా రోడ్డుపక్కన పడేశారు. ఇప్పుడు వారి కార్యకర్త మరణానికి కారణం ప్రభుత్వమేనంటున్నారు. కోడికత్తి, గులకరాయి లాంటి డ్రామాలాడి నాపైనే నెపం పెట్టారు. హత్యా రాజకీయాలు, శవ రాజకీయాలు చేయను. నాకు తెలిసింది ప్రజాహిత రాజకీయాలు మాత్రమే. రాక్షసులపై యుద్ధం చేస్తున్నా. అభివృద్ధి, సంక్షేమ కోసం యజ్ఞం చేస్తున్నా. యజ్ఞ ఫలితాలను ప్రజలకు అందిస్తాను. తప్పు చేసే వ్యక్తుల్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు. కులాలు మతాలు కాదు కావాల్సింది అభివృద్ధే. తద్వారా నియోజకవర్గం అభివృద్ధి జరగాలన్నదే నా ఆకాంక్ష. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి. అందుకే నెల రోజుల పాటు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని చేపడుతున్నాం. పార్టీ అధ్యక్షుడిగా పార్టీలో కార్యకర్తలను, సీఎంగా కలెక్టర్‌నుంచి క్షేత్రస్థాయిలో ఉద్యోగివరకూ అందరినీ సమన్వయంతో పనిచేయించి పొలిటికల్ గవర్నెన్సు చేస్తున్నాం. పీ-4 ద్వారా పేదలను ఆదుకునేలా బంగారు కుటుంబాలను- మార్గదర్శుల ద్వారా కార్యక్రమం అమలు చేస్తున్నాం" అని చంద్రబాబు వివరించారు.

కుప్పంలో కొత్తగా ఎంపికైన పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్లను సీఎం అందచేశారు. అలాగే దివ్యాంగులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. దీపం -2.0 పథకం కింద కొత్తగా వేయిమందికి గ్యాస్ కనెక్షన్లు అందచేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా కుప్పం వచ్చిన ముఖ్యమంత్రికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సహా చిత్తూరు, కుప్పం స్థానిక నేతలు, జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు.

# నవరత్నాలు (నవమోసాలు చేశారు)


| హామీ | అమలు స్థితి |
|---|---|
| 1. జగన్ హామీ: మద్య నిషేధం చేపట్టి ఓట్లు అడుగుతా.. | మాట తప్పాడు. పైగా విషపూరిత మద్యం పోసి వేలమంది ప్రాణాలు తీశారు. లక్షలాది పేదల ఆరోగ్యాలు గుల్ల చేశారు. రూ.60లు ఉన్న క్వార్టర్‌ను రూ.180లకు పెంచి పేదల సంపాదన కొల్లగొట్టి.. రూ.3,200 కోట్లు జగన్ ముఠా దోపిడీ చేసింది. |
| 2. ఐదేళ్లలో 25 లక్షల పక్కా ఇళ్లు కట్టిస్తాం. | అప్షన్ 3కింద అంటే.. ప్రభుత్వం నిర్మించి ఇచ్చే ఇళ్లు ఐదేళ్లలో పూర్తి చేసి ఇచ్చినవి కేవలం 25వేల ఇళ్లు మాత్రమే. |
| 3. జలయజ్ఞంతో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తా. | పోలవరం.. నదుల అనుసంధానాన్ని రివర్స్ టెండర్ పేరుతో కాంట్రాక్టర్‌ను మార్చి.. దాన్ని వరదల్లో విధ్వంసం చేశారు. ఇసుక మాఫియాకు అన్నమయ్య డ్యాంను గల్లంతు చేసి వరదల్లో 42 ప్రాణాలు బలిపెట్టారు. రాయలసీమ ప్రాజెక్టులకు చంద్రబాబు రూ.12,500 కోట్లు ఖర్చు చేయగా.. జగన్ ఖర్చు చేసింది కేవలం 2వేల కోట్లు మాత్రమే. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని నిర్లక్ష్యం చేశారు. |
| 4. రైతు భరోసాకు ఏటా రూ.12,500 ఇస్తా. | రాష్ట్ర నిధుల నుంచి రైతు భరోసాకు ఇచ్చింది కేవలం రూ.7,500 మాత్రమే. ఐదేళ్లలో ఒక్కో రైతుకు రూ.25 వేలు ఎగనామం పెట్టారు. |
| 5. అమ్మఒడికి ప్రతి విద్యార్థికి రూ.15వేలు ఇస్తా | ప్రతి విద్యార్థికి ఇస్తానన్న హామీపై మాట తప్పి ఒక్కరికే పరిమితం చేసి మోసం చేశారు. |
| 6. ఆరోగ్యశ్రీతో ఉచిత వైద్యం చేయిస్తా. | రూ.1,800 కోట్లు బకాయిలు పెట్టిపోయాడు. ఆ బకాయిల్ని కూడా కూటమి ప్రభుత్వం తీరుస్తున్నది. |
| 7. ఆసరాతో డ్వాక్రా రుణాలన్నీ మాఫీ చేస్తా. | 70శాతం మందికి వ్యక్తిగత రుణ మాఫీ రూ.5వేల నుంచి రూ.20వేలలోపు మాత్రమే. చంద్రబాబు పాలనలో డ్వాక్రా రుణ మాఫీ, పసుపు కుంకుమ ద్వారా అందరికీ సమానంగా రూ.20వేలు లబ్ధి. |
| 8. పెన్షన్ రూ.3వేలకు పెంచుకుంటూ పోతా. | తొలి ఏడాది పెంచింది రూ.250 మాత్రమే. |
| 9. ప్రతి విద్యార్థికీ ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తా | ఫీజు రీయింబర్స్‌మెంట్ వగైరాలు రూ.6,100 కోట్లు బకాయిలు పెట్టిపోయారు.<br>ఇలా నవరత్నాలను నవ మోసాలు చేశారు. |

# సూపర్ సిక్స్ (నూరుశాతం అమలు చేయడం పక్కా)

| | |
|---|---|
| 1. స్కూలుకువెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15,000 బాబు ష్యూరిటీ | 'తల్లికి వందనం' ద్వారా ప్రతి తల్లి ఖాతాలో రూ.13వేల నుంచి రూ.52వేల వరకూ జమ చేయడమైనది.<br>జగన్ 42లక్షలమందికే ఇవ్వగా.. చంద్రబాబు, లోకేష్ 67 లక్షల మందికి ఇచ్చారు. |
| 2. ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు. | ఇప్పటికే 1.83 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయడమైనది.<br>జగన్ పాలనలో గ్యాస్ రేట్లు భారీగా పెంచారు. |
| 3. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. | ఆగస్టు 15నుంచి తప్పక అమలు చేయబడుతుంది. ఆటో కార్మికులకు తగు సహాయం చేయబడుతుంది. |
| 4. యువతకు 20 లక్షల ఉద్యోగాలు/ నెలకు 3వేల నిరుద్యోగ భృతి. | డిఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాల భర్తీకి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. మెగా డిఎస్సీ హామీపై జగన్ మాట తప్పి.. ఐదేళ్లలో ఒక్క డిఎస్సీ కూడా జరుపలేదు. పైగా 6 లక్షల మందికి ఇస్తున్న నిరుద్యోగ భృతిని రద్దు చేశారు.<br>తొలి ఏడాదే 9.4 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించడం ద్వారా 8.5 లక్షల ఉద్యోగావకాశాలు కల్పించడమైనది.<br>వేద అభ్యాస యువతకు రూ.3వేలు భృతి ఇవ్వడమైనది. మిగిలిన నిరుద్యోగులకు భృతి ఇవ్వడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నది. |
| 5. ప్రతి రైతుకు ఏటా రూ.20వేల ఆర్థిక సాయం. | అన్నదాత సుఖీభవ ద్వారా రాష్ట్ర నిధుల నుంచి రూ.14వేలు ఇవ్వడానికి కసరత్తు పూర్తి కావొచ్చింది.<br>కేంద్ర పీఎం కిసాన్ నిధులు 6 వేలతో మొత్తం 20వేలు విడతల వారిగా జమ చేయబడతాయి.<br>జగన్ హయాంలో రైతు భరోసాకు రాష్ట్ర నిధులు రూ.7,500 మాత్రమే ఇచ్చారు. |
| 6. 19 నుంచి 59 సంవత్సరాల మధ్యనున్న మహిళలకు నెలకు రూ.1,500. | కసరత్తు జరుగుతున్నది. పీ-4 పథకం ద్వారా ఇప్పటికే 87వేల మందికి లబ్ధి. లక్ష కుట్టుమిషన్లు మహిళలకు ఇచ్చారు. అంగన్‌వాడీ వర్కర్లకు రూ.1.5లక్షలు, హెల్పర్లకు రూ.40వేలు గ్రాట్యుటీ మంజూరు. డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీ రుణ పరిమితి రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచడమైనది. |

- జగన్ పాలనలో మేనిఫెస్టో హామీల్లో తొలి ఏడాది 10శాతం మాత్రమే అమలు చేయగా.. చంద్రబాబు తొలి ఏడాదే 70శాతం అమలు చేశారు. ఇప్పటికే మొత్తం 750 సంక్షేమ అభివృద్ధి పనులు చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో 85 శాతం హామీలు ఎగనాం పెట్టారు.
- జగన్ పాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించగా.. చంద్రబాబు పాలనలో సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించకుండా స్వయం ఉపాధికి ఇస్తున్నారు.
- జగన్ పాలనలో అభివృద్ధి విధ్వంసానికి గురైతే.. కూటమి పాలనలో రోడ్లతోపాటు పోలవరం, ప్రజా రాజధాని, గృహ నిర్మాణాలు పెద్దఎత్తున జరుగుతున్నాయి.
- జగన్ ముఠా ప్రచారాలు తప్పికొట్టాలి. కూటమి ప్రభుత్వ విజయాల్ని క్షేత్రస్థాయిలో బ్రాండ్ చేయాలి.

- గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్



చైతన్యరథం

# కుప్పం అభివృద్ధికి రూ.1617 కోట్ల ఒప్పందాలు





కుప్పం (చైతన్య రథం): కుప్పం నియోజకవర్గం అభివృద్ధి, యువతకు నైపుణ్య శిక్షణకు సంబంధించి నాలుగు కంపెనీలతో కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ఒప్పందాలు కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో రూ.1617 కోట్ల విలువైన ఒప్పందాలు కుదిరాయి. హిందాల్కో జనసేవా ట్రస్ట్ భాగస్వామ్యంతో కుప్పంలోని యువతకు నైపుణ్యాభి వృద్ధి కేంద్రం ఏర్పాటుకు ఒప్పందం కుదిరింది. మూడేళ్లలో వెయ్యిమంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు హిందాల్కో ముందుకొచ్చింది. మొత్తం 750 కుటుంబాలకు ఉపాధి కల్పించనుంది. 50మంది బంగారు కుటుంబాలను కూడా హిందాల్కో ట్రస్ట్ దత్తత తీసుకోనుంది. ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మాన్యుఫాక్చరింగ్ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి కల్పించ నున్నారు. ప్రస్తుతం ఆయా రంగాల్లో పనిచేస్తున్న వారికీ రీ స్కిల్ కార్యక్రమం కింద నైపుణ్యాలను అందించనున్నారు. రూ.200 కోట్ల వ్యయంతో ఈ-ఆటోలు, ఈ-బైకులు, ఈ-స్వీపింగ్ ఎలక్ట్రిక్ మెషిన్ల తయారీ కంపెనీ స్థాపనకుగానూ ఈ-రాయస్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఒప్పందం కుదిరింది. తద్వారా 410మందికి ఉపాధి కలుగనుంది. కుప్పం



- **స్థానిక యువతకు శిక్షణ ఇవ్వనున్న హిందాల్కో ట్రస్ట్**
- **మరో మూడు సంస్థలతో కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ఒప్పందాలు**
- **బ్రాండ్ కుప్పంతో గిఫ్ట్ హ్యాంపర్ తయారీ**

నియోజకవర్గంలో ఇంటింటి చెత్త సేకరణకు 130 ఎలక్ట్రిక్ ఆటోలను ఈ-రాయస్ సంస్థ అందించనుంది. రూ.525 కోట్లతో సమీకృత పాల ఉత్పత్తుల పోషకాహార కాంప్లెక్స్ ఏర్పాటుకు ఏస్ ఇంటర్నేషనల్ సంస్థ -కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా 7 వేలమందికి ప్రత్యక్ష, పరోక్షంగా ఉపాధి కల్పనతోపాటు స్థానిక పాడి రైతులకు ఏస్ ఇంటర్నేషనల్ సహకారం అందించనుంది. రోజుకు 7.5 లక్షల లీటర్ల పాలను ప్రాసెస్ చేసేలా ప్లాంట్ నిర్మాణం చేపట్టనున్నారు. దీంతోపాటు రూ.372.8 కోట్ల పెట్టుబడితో ఎస్వీఎఫ్ సోయా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీతోనూ కడ ఒప్పందం చేసుకుంది. 2 లక్షలమంది రైతులకు లబ్ది కలిగేలా ప్లాంట్‌ను ఎస్వీఎఫ్ సోయా లిమిటెడ్ సంస్థ ఏర్పాటు చేయనుంది. 3 వేలమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కలగనున్నాయి. ఈ మూడు సంస్థలూ 2026 డిసెంబరునాటికి ఉత్పత్తి ప్రారంభించేలా కార్యాచరణ చేపట్టనున్నారు. దీంతోపాటు కుప్పంలో సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసేలా ఎస్పీడీసీఎల్ మరో ఒప్పందం చేసుకుంది. మరోవైపు కుప్పం బ్రాండ్ ప్రమోషన్‌లో భాగంగా సహజ సిద్ధంగా దొరికే వస్తువులతో కూడిన గిఫ్ట్ హ్యాంపర్ ప్యాక్‌ను స్థానిక ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్త తయారు చేశారు. స్థానికంగా కుప్పంలోనే దొరికే తేనె, జాస్మిన్, రోజ్ టీ, కుప్పం గ్రానైట్, ఆవు నెయ్యి ప్యాకెట్, బాత్ పౌడర్, మిల్లెట్ కుకీస్, కుప్పంలో దొరికే సోప్ నట్స్‌తో గిఫ్ట్ హ్యాంపర్ రూపొందించారు. గిఫ్ట్ హ్యాంపర్ వస్తువులను సీఎం చంద్రబాబు స్వయంగా పరిశీలించి అభినందించారు.





















# గడపగడపలో సీఎం

- మూడుగంటలపాటు ఇంటింటి ప్రచారం
- ఆత్మీయ స్వాగతం పలికిన తిమ్మరాజుపల్లి
- ప్రభుత్వ పనులు, లక్ష్యాలు వివరించిన చంద్రబాబు
- పీ-4కు సహకరిస్తామన్న 'మార్గదర్శు'లు
- సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి ఆదేశాలు





చిత్తూరు/ తిమ్మరాజుపల్లె (చైతన్య రథం): 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా కుప్పం పర్యటనలోవున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.. బుధవారం రాత్రి సమయంలో కూడా ఉత్సాహంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. చిత్తూరు జిల్లాలోని శాంతిపురం మండలం తిమ్మరాజుపల్లె గ్రామంలో బుధవారం రాత్రి నిర్వహించిన డోర్ టు డోర్ క్యాంపెయిన్‌లో పాల్గొన్నారు. అలుపెరుగని ముఖ్యమంత్రి చంద్రబాబు.. గడప గడపకూ వచ్చి పలకరిస్తుంటే -తిమ్మరాజుపల్లె మురిసిపోయింది. ప్రచారానికి ఊరు మొత్తం చంద్రబాబు వెంట కదలి వెళ్లింది. సీఎం చంద్రబాబు వెంట ఎంపీ దుగ్గిమళ్ల ప్రసాద్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కడపిడి వికాస్ మర్మత్ తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఏడాది పాలనలో ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలను 'డోర్ టు డోర్' చంద్రబాబు వివరించారు. త్వరలో ప్రభుత్వం అమలు చేయబోయే పథకాలనూ వివరిస్తూ.. ఏపీని ప్రగతి పథాన నిలిపేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేస్తూ వచ్చారు. ప్రతి ఇంట్లోనూ చదువుకుంటున్న పిల్లల గురించి.. 'ఏం చదువుతున్నారు. చదువెలా సాగుతోందని' కుశలంగా ప్రశ్నిస్తూ.. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని చైతన్యపర్చారు. కష్టాల్లోవున్న ఓ కుటుంబం పరిస్థితి తెలుసుకున్న చంద్రబాబు -ఇంటర్ చదువుతున్న విద్యార్థిని ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున చదివిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ఆరా తీస్తూ... 'తల్లికి వందనం' పథకం ఇంట్లో చదువుకుంటున్న పిల్లలందరికీ అందిందా? అందుతుందా? అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే తమ ఖాతాలలో సొమ్ములు పడ్డాయని ఆనందంగా చెబుతున్న తల్లులను చూస్తూ మురిపెంగా నవ్వుకుంటూ ముందుకు కదిలారు. కుటుంబాల ఆరోగ్యం.. కుటుంబంలోని వృద్ధుల పరిస్థితిపై ఆరా తీస్తూ.. ప్రతి ఇంటి పెద్ద కొడుకులా వివరాలు తెలుసుకున్నారు. తిమ్మరాజుపల్లిలో ఇంటింటి ప్రచారం చేపట్టిన సీఎం చంద్రబాబుకు గ్రామస్థుల నుంచి ఆత్మీయ స్వాగతం లభించింది. చాన్నాళ్ల తరవాత ఇంటికొచ్చిన పెద్ద కొడుకును ఆహ్వానించినట్టు.. సీఎం చంద్రబాబుకు హారతులిచ్చి ఇంట్లోకి స్వాగతం పలికారు. చేయని తప్పునకు చంద్రబాబు జైలుకెళ్లిన రోజులను గుర్తు చేసుకుని గ్రామస్థులు విలవిల్లాడారు. రాముడు అజ్ఞాత వాసం చేసినట్టే.. మీరూ 53 రోజులు అజ్ఞాతవాసం చేశారంటూ చంద్రబాబుపైవున్న ప్రేమ, ఆప్యాయతలను వ్యక్తం చేశారు. 'మీరు జైల్లో ఉన్నన్ని రోజులూ ఉపవాసం ఉన్నానని ఓ వృద్ధుడు గాఢతతో చెప్తుంటే చంద్రబాబు చలించిపోయారు. 'మీలాంటివారి అభిమానమే నన్ను ఉత్సాహంగా పరుగు పెట్టిస్తోందని చంద్రబాబు ఆ వృద్ధుడిని ఓదార్చారు. నిరుపేదరహిత రాష్ట్ర సాధనే లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా చంద్రబాబు పిలుపునిచ్చారు.

ఆర్థికంగా స్థితిమంతులైనవారు పేదలను ఆదుకోవాలని కోరుతూ.. పేదలను ఆదుకునేందుకు పీ-4ను ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు. ముఖ్యమంత్రి పిలుపునకు స్పందించిన తిమ్మరాజుపల్లె గ్రామస్థులు చల్లా మంజు, చల్లా బాలసుబ్రహ్మణ్యం ముందుకొచ్చి.. శక్తికొద్దీ పేద కుటుంబాలను దత్తత తీసుకుంటామని హామీ ఇచ్చారు. వాళ్లను ముఖ్యమంత్రి అభినందిస్తూ.. 'మీలాంటివారి కోసమే అన్వేషిస్తున్నా. ధనవంతులు పేదలను ఆదుకునేందుకు ముందుకొస్తే.. పేదలు మరింత అభివృద్ధి చెందుతారని చంద్రబాబు ఉద్ఘాటించారు. పీ-4తో రాష్ట్రవ్యాప్తంగా పేదలను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. సాక్ష్యాత్తూ ముఖ్యమంత్రే తమ ముందుకు రావడంతో.. గత ప్రభుత్వంలో తాముపడిన ఇబ్బందులను సీఎం చంద్రబాబుకు గ్రామస్తులు ఏకరువు పెట్టారు. సుమారు మూడు గంటల పాటు తిమ్మరాజుపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన సీఎం చంద్రబాబు, ప్రభుత్వం చేపడుతోన్న మరిన్ని కార్యక్రమాలను వివరించారు. త్వరలో అమలు చేయబోయే పథకాలను వివరిస్తూ.. గ్రామస్థుల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. గ్రామస్తుల సాదకబాధకాలు వింటూ.. తక్షణం పరిష్కరించదగ్గ వాటిపై అధికారులకు ఆదేశాలిస్తూ -ముఖ్యమంత్రి చంద్రబాబు తిమ్మరాజుపల్లెలో కలియతిరిగారు. పశువులను పెంచుకునేందుకు ఇళ్లవద్ద స్థలంలేని వారికోసం గ్రామంలో పశువుల షెడ్, మేతకు అవసరమైన వనరులు సమకూర్చాలంటూ అధికారులను ఆదేశించారు. తాగునీటి కోసం బోర్లు కావాలని పలువురు గ్రామస్తులు కోరడంతో.. తక్షణ ఏర్పాటుకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. కళాశాలల్లో సీట్లు కావాలంటూ పలువురు గ్రామస్థులు ముఖ్యమంత్రి చంద్రబాబు

కు విజ్ఞప్తి చేసుకున్నారు. విసుగు, విరామమన్నది లేకుండా గ్రామస్థులు చెప్పే ప్రతి సమస్యనూ సావధానంగా వింటూ సీఎం చంద్రబాబు సాగించిన 'డోర్ టు డోర్' సాగించిన ప్రభుత్వ పాలనా విజయాల ప్రచారం దిగ్విజయంగా సాగడమే కాదు, సీఎం ఉత్సాహం పలువురిని విస్మయానికి గురి చేసింది.













# ఏడాదిలో ఎంతో సంక్షేమం, అభివృద్ధి

- మంత్రి లోకేష్‌తో సంతోషం పంచుకున్న జనం
- తాడేపల్లిలో సుపరిపాలనలో - తొలి అడుగు కార్యక్రమం
- ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించిన మంత్రి
- పలు సమస్యలను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువచ్చిన స్థానికులు
- పరిష్కరించి అండగా ఉంటామని మంత్రి భరోసా



తాడేపల్లి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ ఏడాది పాలనను పురస్కరించుకుని మంగళగిరి నియోజక వర్గం తాడేపల్లిలోని మహానాడు కాలనీలో బుధవారం నిర్వహించిన సుపరిపాలనలో-తొలి అడుగు కార్యక్రమంలో విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి లోకేష్‌కు ప్రజలు ఘనస్వాగతం పలికారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ మంత్రి లోకేష్ ముందుకు సాగారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు మంత్రి దృష్టికి తీసుకురాగా ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. స్థానికుల చిరకాల కోరిక రిటైనింగ్ వాల్ ప్రాంతాన్ని పరిశీలించిన మంత్రి.. నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు సుపరిపాలనలో-తొలి అడుగుకార్యక్రమంలో పాల్గొనేందుకు మహానాడు కాలనీ ఒకటవ రోడ్డుకు చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికారు.

## బీసీ సామాజికవర్గం వ్యక్తి ఇంటికి వెళ్లి ఆరా

కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై బీసీ సామాజికవర్గానికి చెందిన వెదుళ్ల మధుబాబు ఇంటికి వెళ్లిన మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు అందాయా అని ప్రశ్నించారు. తమ దశాబ్దాల కల అయిన ఇంటి పట్టా అందించారని, రూపాయి ఖర్చు లేకుండా రిజిస్ట్రేషన్ చేసుకున్నామని ఈ సందర్భంగా మంత్రి లోకేష్‌కు మధుబాబు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఇంటి పట్టా కోసం తాము ఎక్కడికీ తిరగలేదని, బస్సులు పెట్టి మరీ తమను తీసుకెళ్లారని, భోజనంతో పాటు బట్టలు పెట్టి ఇంటి పట్టా అందించారని ఆనందం వ్యక్తం చేశారు. ఇంటర్ చదువుతున్న తమ కుమార్తెకు తల్లికి వందనం సాయం అందిందని, దీపం పథకం కింద గ్యాస్ సబ్సిడీ నగదు బ్యాక్ అకౌంట్‌లో జమ అయిందన్నారు. ప్రభుత్వ పథకాలు, పనితీరు పట్ల తమకు చాలా ఆనందంగా ఉందన్నారు. కుమారుడు ఇంటర్ పూర్తిచేశాడని, త్వరలోనే ఇంజనీరింగ్‌లో చేరుస్తామని తెలిపారు. పిల్లలు బాగా చదువుకోవాలని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ వారికి చెప్పారు.



















### ఇంటి పట్టాల గురించి గతంలో ఎవరూ పట్టించుకోలేదు

**- యాపతి లక్ష్మి, మహానాడు కాలనీ, తాడేపల్లి**



నా కుమారుడికి తల్లికి వందనం పథకం కింద సాయం అందింది. మేం నివసిస్తున్న ఇంటికి పట్టా ఇచ్చారు. ఇన్నేళ్లలో ఎవరూ, ఎప్పుడూ పట్టించుకోలేదు. గ్యాస్ సబ్సిడీ నగదు కూడా అందింది. మా నాన్నకి వృద్ధాప్య పెన్షన్ ఇస్తున్నారు. ఈ ప్రాంతంలో గంజాయి నియంత్రణకు చర్యలు తీసుకున్నారు. గతంలో కంటే గంజాయి వినియోగం బాగా తగ్గింది. రిటైనింగ్ వాల్ నిర్మిస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

### రిటైనింగ్ వాల్ నిర్మించాలి

**షేక్ మెహబూబా, మహానాడు కాలనీ, తాడేపల్లి**



ఇంటి పట్టా అందించి మా 40 ఏళ్ల కలను నెరవేర్చారు. మా పిల్లలకు తల్లికి వందనం కింద సాయం అందింది. వరదలు వచ్చినప్పుడు మునిగిపోకుండా రిటైనింగ్ వాల్ నిర్మిస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు. మాకు చాలా ఆనందంగా ఉంది.

### ఇంటికి పట్టా వచ్చింది, రిజిస్టర్ కూడా చేశారు

**- బొందిలి భాగ్యలక్ష్మి, బాయి, మహానాడు కాలనీ, తాడేపల్లి**

నెలనెలా మొదటి తేదీనే ఇంటివద్దకు వచ్చి పెన్షన్ అందిస్తున్నారు. గత నెలలో రేషన్ కూడా ఇంటికే తెచ్చి ఇచ్చారు. ఇకపై నెలనెలా ఇంటికే తెచ్చి రేషన్ సరుకులు అందజేస్తామని డీలర్ చెప్పారు. గ్యాస్ సిలిండర్ డబ్బులు ఖాతాలో పడ్డాయి. మా ఇంటికి పట్టా ఇచ్చారు. చంద్రబాబు పాలన బాగుంది. నారా లోకేష్ మళ్ళీ మళ్ళీ ఎమ్మెల్యేగా గెలవాలని కోరుకుంటున్నాను.

చైతన్యరథం

# చదువుల పండుగకు సర్వం సిద్ధం..!

- 10న రాష్ట్ర వ్యాప్తంగా 'మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0
- బడులతో తల్లిదండ్రుల బంధం బలోపేతానికి ప్రభుత్వ కృషి
- దేశంలోనే తొలిసారిగా ఒకే రోజు, ఒకేసారి ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలన్నింటిలోనూ మెగా పీటీఎం 2.0
- 61,135 విద్యా సంస్థల్లో 2,28,21,454 మంది పాల్గొనే బృహత్ కార్యక్రమం
- సరికొత్త రికార్డులు నెలకొల్పనున్న మెగా పీటీఎం 2.0



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు పెద్ద పండుగ అంటే సంక్రాంతి. విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ ఆలోచనతో మరో పెద్ద పండుగ పరిచయమైంది. అదే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాల విద్యా సంక్రాంతి. ఏ రంగమైనా ప్రగతిపథంలో పయనించాలంటే, ఆ రంగానికి సంబంధించిన వారి భాగస్వామ్యంతోనే సాధ్యమని నమ్మే విద్యా మంత్రి లోకేష్.. ఏపీ మోడల్ ఎడ్యుకేషన్‌ను దేశానికి దిక్సూచిగా నిలపాలనే కృత నిశ్చయంతో ఉన్నారు. విద్యా సంస్కరణలు ఓ పక్క, సమస్యల పరిష్కారం మరోవైపు చేపడుతూనే.. విద్యా బుద్ధులు నేర్పే టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటీలు, దాతలు, పూర్వ విద్యార్థులందరినీ బడుల బాగులో భాగస్వాములను చేయాలనే ఆలోచనకు తొలి అడుగుగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (మెగా పీటీఎం) ను 2024 డిసెంబర్ 7న నిర్వహించారు. అత్యంత ఘనంగా, ప్రయోజనాత్మకం గా రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పీటీఎం ఇచ్చిన స్ఫూర్తితో 'మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 (మెగా పీటీఎం 2.0)కు రూపకల్పన చేశారు. పిల్లలు-వారి తల్లిదండ్రులకు బడిని మరింత చేరువ చేసేలా, విద్యాప్రయాణంలో అందరి భాగస్వామం ఉండేలా జూలై 10న రాష్ట్ర వ్యాప్తంగా 'మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 (మెగా పీటీఎం 2.0) నిర్వహించనున్నారు.

## ప్రభుత్వ- ప్రైవేటు విద్యాసంస్థల్లో ఆత్మీయ సమావేశాలు


పేరెంట్ టీచర్ మీటింగ్స్ సాధారణంగా ప్రతి విద్యాసంస్థలోనూ జరిగేవే. ప్రభుత్వ పాఠశాలల్లోనూ కొన్ని చోట్ల పీటీఎంలు జరుగుతుంటాయి. ఇవి కూడా ఏదో జరపాలి కాబట్టి...అనే విధంగా జరుగుతాయి. మొక్కుబడి కాదు, బడితో ఆత్మీయ బంధం ఏర్పడాలి అనే లక్ష్యంతో ఒకేసారి 2024, డిసెంబర్ 7న 44,956 పాఠశాలల్లో నిర్వహించిన మెగా పీటీఎంలో 25.46 లక్షల మంది తల్లిదండ్రులు, 27,395 మంది పూర్వవిద్యార్థులు, 22,200 మంది దాతలు, 36,918 మంది ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. దేశంలో ఇంతటి బృహత్ కార్యం జరగడం ఆంధ్రప్రదేశ్‌లోనే మొట్టమొదటిసారి. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహణ సత్ఫలితాలు ఇస్తుండడంతో మరింత విస్తృత పరిచేందుకు ప్రైవేటు విద్యాసంస్థల లోనూ అదే రోజు పీటీఎం ఏర్పాటు చేయాలని సంకల్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా జూలై 10న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఎయిడెడ్, ప్రైవేట్ అన్ ఎయిడెడ్, జూనియర్ కాలేజీలలో 'మెగా పీటీఎం 2.0' కార్యక్రమాన్ని నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆ రోజున 61,135 విద్యా సంస్థల్లో జరిగే 'మెగా పీటీఎం 2.0' కార్యక్రమంలో దాదాపు 2,28,21,454 మంది (74,96,228 మంది విద్యార్థులు, 3,32,770 మంది ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, దాతలు, తదితరులు 1,49,92,456 ) పాల్గొననున్నారు.

## సన్నాహక చర్యలు

'మెగా పీటీఎం 2.0' కార్యక్రమం విజయవంతం చేయడానికి సన్నాహక చర్యలు చేపట్టాలని విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ఆదేశాలు మేరకు విద్యాశాఖ ఉన్నతాధికారులు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యాశాఖ సెక్రటరీ కోన శశిధర్, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి.విజయ్‌రామరాజు, ఇంటర్మీడియేట్ విద్య డైరెక్టర్ కృతికా శుక్లా, సమగ్ర శిక్షా ఎస్పీడీ బి.శ్రీనివాసరావు మెగా పీటీఎం విజయవంతానికి అహరహం శ్రమిస్తున్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి ఆర్జేడీలు తమ పరిధిలో జిల్లా విద్యాశాఖాధికారులు, ఏపీసీలతో, మండల విద్యాశాఖాధికారులతో సమన్వయం చేసుకుని, నిశితంగా పర్యవేక్షించాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతాధికారులు సూచనలు ఇచ్చారు.

## లక్ష్యం...

పిల్లలందరికీ నాణ్యమైన విద్యను అందించడానికి, రాష్ట్రవ్యాప్తంగా సంపూర్ణ అభివృద్ధిని నిర్ధారించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపడుతోంది.




విద్యా పురోగతి కోసం ప్రజల భాగస్వామ్యం ముఖ్యంగా తల్లిదండ్రుల పాత్ర కీలకమని పిల్లల ఉచిత, నిర్బంధ విద్యా హక్కు చట్టం, 2009 (ఆర్‌టీఈ), జాతీయ విద్యా విధానం, 2020 (ఎన్ఈపీ) సూచించిన నేపథ్యంలో పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహణలు అవసరమయ్యాయి.

## ప్రయోజనాలు.. సూచనలు

పేరెంట్-టీచర్ మీటింగ్ (పీటీఎం) తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి ఒక కీలక వేదికగా పనిచేస్తుంది.

పీటీఎంలు తల్లిదండ్రులకు వారి పిల్లల విద్యా పురోగతి, ప్రవర్తన, సామాజిక సమస్యల గురించి అవగాహన చేసుకోవడానికి సహాయపడతాయి, అదే సమయంలో ఉపాధ్యాయులు.. పిల్లల ప్రయోజనం కోసం తల్లిదండ్రుల సహకారాన్ని కోరడానికి వీలు కల్పిస్తాయి.

ఈ సహకార ప్రయత్నాన్ని ప్రోత్సహించడానికి, ప్రభుత్వం అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఒకే రోజు మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లను (మెగా పీటీఎంలు) వేడుకగా నిర్వహించాలని సంకల్పించింది.

మెగా పీటీఎం తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు వారధి. తద్వారా ప్రతి పిల్లవాడి ఫలితాలను మెరుగుపరచడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి పనిచేయడానికి వీలు కల్పిస్తుంది.

## హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు

ఉపాధ్యాయులు.. తల్లిదండ్రులకు విద్యార్థుల సమగ్ర పురోగతి కార్డులను (హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు) అందిస్తారు. తద్వారా ప్రతి బిడ్డ విద్యా పురోగతి తెలుసుకుంటారు.

ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సమావేశంలో పాఠశాల విద్యాపరమైన పనితీరు, మౌలిక సదుపాయాల లోపాలు, కార్యాచరణ ప్రణాళికలను తెలియజేస్తారు.

సరదా కార్యకలాపాలు, ఆటలు ద్వారా కార్యక్రమంలో పాల్గొన్న అందరు తల్లిదండ్రులమధ్య స్నేహ భావాన్ని పెంపొందించవచ్చు.

విద్యార్థుల, పాఠశాలల విజయ గాథలను ప్రస్తావించి ప్రశంసిస్తారు.

## గ్రీన్ పాస్ పోర్ట్

ఈ కార్యక్రమంలో భాగంగా కుటుంబ ఫోటో బూత్‌లు, పాజిటివ్ పేరెంటింగ్ సెషన్‌లు, ఏక్ పేడ్ మా కే నామ్ (అమ్మ పేరుతో మొక్క నాటడం) భాగంగా గ్రీన్ పాస్‌పోర్ట్‌ఉన్నాయి. గ్రీన్ పాస్ పోర్టు అంటే, ఆ విద్యార్థి నాటిన మొక్కలు, పెంపకం వివరాలు ఉంటాయి.

ఆసక్తిగల విద్యార్థులు మొక్కలు సరఫరా చేయడానికి నమోదు చేసుకోవడానికి 'లీప్ యాప్' అందుబాటులో ఉంది.

మానసిక ఆరోగ్యం, డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సందేశాలు, పిల్లల పురోగతిపై ఇంటరాక్టివ్ సెషన్‌లు ఉంటాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన 'మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 (మెగా పీటీఎం 2.0) విద్యా వ్యవస్థ వికాసానికి మార్గదర్శకత్వం వహించనుంది. చదువుల పండుగలో కోట్లాది పాల్గొని విద్యా సంక్రాంతిని సందడిగా మార్చనున్నారు. విద్యాప్రయాణంలో మజిలీగా నిలిచేలా 'మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 నిర్వహణకు అధికారులు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు.



# మానవత్వం లేని నీచుడు జగన్




- ఆయన నిర్లక్ష్యానికి ఓ దళిత వృద్ధుడు బలయ్యాడు
- సింగయ్య మృతిపై దర్యాప్తు జరిగితే కుట్ర బయటపడుతుందని జగన్ రెడ్డికి భయం
- ఈ కేసులో తదుపరి చర్యలు నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు బాధాకరం
- ప్రభుత్వం వెంటనే అప్పీలుకు వెళ్లాలి
- జగన్ రెడ్డి కేసుల్లో 13 ఏళ్లయినా అతీగతీ లేని విచారణ
- విచారణ వేగవంతం చేసి న్యాయాన్ని బతికించాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

అమరావతి (చైతన్యరథం): జగన్ కారు కింద పడి దళితుడు సింగయ్య మృతి చెందిన తదుపరి చర్యలను నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం ఆశ్చర్యం కలిగించిందని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. కేసు పూర్వాపరాలు పరిశీలించకుండా తదుపరి చర్యలు నిలిపివేయాలని కోర్టు అదేశించడం బాధాకరమన్నారు. సింగయ్య మృతిపై పోలీసులు విచారణ జరిపితే కుట్రలు బయటపడతాయని జగన్మోహన్ రెడ్డి భయపడుతున్నారు కాబట్టే కోర్టులను ఆశ్రయిస్తున్నారని విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ... పల్నాడు జిల్లా పర్యటనకు వెళుతున్న సమయంలో జగన్ రెడ్డి ప్రయాణిస్తున్న కారు చక్రాల కింద ఒక దళిత వృద్ధుడి తల నలిగిపోతుంటే.. పట్టించుకోకుండా చేతులూపుకుంటూ వెళ్ళిపోయారని దుయ్యబట్టారు. ఈ ఘటనపై కారులో ఉన్న వారిని కూడా బాధ్యులను చేస్తూ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేస్తుంటే జగన్మోహన్ రెడ్డి భయపడుతున్నారు. ఈ కేసుపై దర్యాప్తు జరగకుండా స్టే విధించాలంటూ న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. దర్యాప్తు సక్రమంగా జరిగితే సింగయ్య మరణం వెనకున్న కుట్ర ఎక్కడ బయటపడుతుందోనని గజగజ వణుకుతున్నారు. జరిగిన నేరమంతా డ్రైవర్ మీదే తోసేయాలని చూస్తున్నారు. అంతా డ్రైవరే చేశాడు. నాకేం తెలియదని నంగనాచి కబుర్లు చెబుతున్నారు. కారులో డ్రైవర్ పక్కన కూర్చున్న వ్యక్తిగా, కారు తాత్కాలిక ఓనర్‌గా ఉన్న జగన్‌కు ప్రమాదంపై బాధ్యత లేదా? ప్రమాదానికి గురైన వ్యక్తిని మీ కార్యకర్తలే ముళ్లపొదల్లోకి లాగేస్తే మీరు ఎందుకు వారిని వారించలేదు జగన్ రెడ్డీ? వెంటనే ప్రథమ చికిత్స అందించి ఉంటే ఆ దళితుడు బతికేవాడు.

అతను ప్రాణాలు కోల్పోవడానికి కారకుడు జగన్ రెడ్డే. పోలీసు ఆంక్షలను ధిక్కరించి ఓ యుద్ధానికి పోతున్నట్లు బెట్టింగ్ బ్యాచ్‌ను ప్రోత్సహించేందుకు వెళ్తున్న సమయంలో జరిగిన ఆ ఘటనకు జగన్ రెడ్డి బాధ్యుడు కాదా? ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసి, ఒక రాజకీయ పార్టీని నడుపుతున్న జగన్ రెడ్డి పల్నాడు పర్యటనలో మానవత్వాన్ని కోల్పోయారని వర్ల రామయ్య ధ్వజమెత్తారు.

### హైకోర్టు స్టే బాధాకరం

న్యాయస్థానాలు కూడా కేసు పూర్వాపరాలు పూర్తిగా పరిగణించకుండా దర్యాప్తుపై స్టే విధించడం బాధాకరం. ఇది చట్టబద్ధమేనా? ఈ కేసుపై పోలీసులు దర్యాప్తు చేసి నిజానిజాలు భయటపెడితే అసలు నేరస్థులు బయటకొస్తారు. ఆంధ్రప్రదేశ్ ఎంవీ యాక్ట్ నమోదైన ఈ కేసులో తదుపరి చర్యలు ఆపాలని కోర్టు స్టే ఇవ్వడం ఆశ్చర్యం కలిగించింది. చట్టాన్ని ధిక్కరించి ఏదో యుద్ధానికి పోతున్నట్లు పోలీసుల ఆదేశాలను ఉల్లంఘించి జనాన్ని సమీకరించుకుని వెళుతున్న సమయంలో జరిగిన ప్రమాదాన్ని తేలిగ్గా తీసుకోవడం న్యాయమా? దర్యాప్తు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా చేయండి అని పోలీసులకు ఆదేశాలివ్వవచ్చు కానీ పూర్తిగా దర్యాప్తు ఆపేయండి అని హైకోర్టు చెప్పడం సబబా అని వర్ల సందేహం వ్యక్తం చేశారు.

### ప్రభుత్వం వెంటనే అప్పీల్‌కు వెళ్ళాలి!

సింగయ్య మరణం వెనుక పెద్ద కుట్ర దాగుందని మాకు అనుమానంగా ఉంది. దీనిపై లోతైన దర్యాప్తు జరగాలి. కోర్టు ఇచ్చిన స్టే సబబుగా ఉందని మా దళిత వర్గాలకు అనిపించడం లేదు. ప్రభుత్వం వెంటనే హైకోర్టు ఇచ్చిన స్టేపై అప్పిల్‌కి వెళ్ళాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కేసులో జగన్ రెడ్డి, విడదల రజిని, కారులో ఉన్న మిగిలిన వారి పాత్ర ఏమిటనే దానిపై విచారణ జరపాలి. జగన్‌రెడ్డి నిర్లక్ష్యం వల్ల ఓ దళితుడు బలయ్యాడు గనుక దీనిపై పై కోర్టులో అప్పీల్ చేసి న్యాయాన్ని బతికించాలని వర్ల విజ్ఞప్తి చేశారు.

### జగన్‌పై కేసుల విచారణ వేగవంతం కావాలి

ఎప్పుడో 2012, మార్చి 31న జగన్ పై సీబీఐ 11 చార్జీషీట్‌లు వేసింది. మరో 3 కేసుల్లో ఈడీ కూడా ఛార్జ్‌షీట్‌లు వేసింది. ఈ కేసుల ఇంతవరకు అతీగతీ లేకపోవడం శోచనీయం. మొన్నటి వరకు తాను ముఖ్యమంత్రిగా ప్రతి శుక్రవారం కోర్టుకు వస్తే కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి పోయి కూడా 13 నెలలు అవుతున్నా కోర్టుకు హాజరుకావడం లేదు. ఈ కేసు పురోగతిపై సంబంధిత బాధ్యులు రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలి? ముద్దాయిగా జగన్‌కు ఇస్తున్న వెసులుబాటు న్యాయస్థానాల్లో సామాన్య ముద్దాయికి కూడా వర్తిస్తుందా? వర్తింప చేస్తున్నారా? ముఖ్యమంత్రి అయినా, సామాన్యుడైనా ఎవ్వరికైనా న్యాయం ఒకటే అని కోర్టులు అంటే మరి జగన్ రెడ్డిపై ఛార్జ్‌షీట్‌లు దాఖలయినా 13 ఏళ్లుగా ఎందుకు విచారణ జరగడం లేదు? అందరికీ ఒకేలా న్యాయం జరుగుతుందని సీబీఐ, న్యాయస్థానం, కేంద్రం ప్రకటించాలి. జగన్ రెడ్డిపై ఉన్న అన్ని కేసులపై వేగంగా విచారణ జరిపి న్యాయాన్ని బతికించాలని న్యాయస్థానాన్ని వర్ల రామయ్య కోరారు.

## స్వర్ణాంధ్ర- 2047 లక్ష్య సాధనకు కృషి చేయాలి

**- సమీక్షలో మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి**



తూర్పు నాయుడుపాలెం (చైతన్యరథం): స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యాలను చేరుకునేందుకు సమష్టిగా కృషి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పిలుపు ఇచ్చారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 పై బుధవారం నాడు ప్రకాశం జిల్లా తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గ స్వర్ణాంధ్ర విజన్ యాక్షన్ ప్లాన్ సభ్యులతో మంత్రి సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి డోలా మాట్లాడుతూ... అన్ని రంగాల్లోనూ 15 శాతం వృద్ధి రేటు సాధించేందుకు లక్ష్యం మేరకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గంలో ప్రధానంగా పరిశ్రమలు, ఉద్యాన, వ్యవసాయ రంగాల్లోనూ చక్కని పురోగతి సాధించేందుకు అవకాశం ఉందన్నారు. పేదరికం లేని సమాజమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని, ఆ లక్ష్యానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు బాధ్యతా యుతంగా పనిచేయాలని మంత్రి డోలా అన్నారు.

## అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్ ఓ మైలురాయి

- రాష్ట్రంలో క్రూయిజ్ టూరిజం అభివృద్ధికి కృషి
- పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ హామీ
- కార్డేలియా సముద్ర విహార నౌకను ప్రారంభించిన మంత్రి
- వర్చువల్‌గా పాలొన్న కేంద్రమంత్రి సోనోవాల్



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖపట్నం చరిత్రలో అంతర్జాతీయ క్రూయిజ్ టర్మినల్ ఓ మైలురాయిగా నిలుస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం విశాఖలో పర్యటించిన మంత్రి కందుల దుర్గేష్ విశాఖపట్నం పోర్టులో కొత్తగా నిర్మించిన అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్‌కు వచ్చిన కార్డేలియా సముద్ర విహార నౌకను వర్చువల్‌గా పాల్గొన్న కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలరవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అలలపై ఆహ్లాదకరమైన ప్రయాణ అనుభూతులను అందించే విలాసవంతమైన సముద్ర విహార నౌకను ప్రారంభించడం ఆనందంగా ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. తద్వారా చెన్నై-విశాఖ-పుదచ్చేరి మధ్య క్రూయిజ్ సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ సందర్భంగా నౌకలో కల్పించిన వసతులను, పర్యాటకులకు అందించే సౌకర్యాలను, ప్రయాణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏపీటీడీసీ ఏర్పాటు చేసిన పర్యాటక స్టాళ్లను మంత్రి దుర్గేష్ సందర్శించారు. అనంతరం టెర్మినల్ బిల్డింగ్, స్పెషల్ లాంజ్, టూరిజం ఆపరేటర్స్ కౌంటర్స్, తదితర అంశాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఇంత గొప్ప కార్యక్రమంలో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. విశాఖ పోర్టు అథారిటీ అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్ ఏర్పాటు చేయడం గర్వంగా ఉందన్నారు. రాష్ట్రంలో వీలైనంత త్వరగా క్రూయిజ్ టూరిజంను అభివృద్ధి చేస్తామన్నారు. విశాఖపట్నం ప్రకృతి సహజ సిద్ధ అందాలు, సుదీర్ఘ సముద్రతీరం, అందమైన సినీ లొకేషన్లు, చారిత్రక కట్టడాలు తదితర అందాలకు నెలవన్నారు. ఈ క్రమంలో టూరిజం సర్క్యూట్ లను ఏర్పాటు చేసి విశాఖను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతున్నామన్నారు. క్రూయిజ్ టూరిజం వల్ల పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నామన్నారు. 2047 నాటికి ఏపీని ప్రపంచంలోనే గొప్ప పర్యాటక కేంద్రంగా మార్చేందుకు కృషిచేస్తామన్నారు. ఈ టెర్మినల్ నిర్మాణంతో విశాఖ ప్రతిష్ట మరింత పెరగనుందన్నారు.

ప్రధాని నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఏపీని పర్యాటకుల గమ్యస్థానంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. గత ఏడాదిగా టూరిజం రంగంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టామన్నారు. టెంపుల్ టూరిజంతో పాటు విభిన్న పర్యాటక ప్రక్రియలు ఆంధ్రప్రదేశ్‌లో అందుబాటులోకి తెస్తున్నామన్నారు. రాష్ట్ర నాయకత్వం మీద నమ్మకంతో పలువురు ఇన్వెస్టర్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారన్నారు.

ఇటీవల విశాఖలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు అహర్నిశలు పనిచేసిన విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ను మంత్రి దుర్గేష్ ప్రశంసించారు. కార్యక్రమంలో కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలరవాణా సహాయ మంత్రి శాంతను ఠాకూర్, కేంద్ర సెక్రటరీ టీకే రామచంద్రన్, ఎంపీ శ్రీభరత్, టూరిజం శాఖ స్పెషల్ సెక్రటరీ అజయ్ జైన్, విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీ యాదవ్, విశాఖ పోర్టు అథారిటీ ఛైర్మన్ డా. అంగముత్తున్, తదితరులు పాల్గొన్నారు.

# సింగయ్య భార్యతో అబద్ధాలు చెప్పించారు

- మానవత్వంలేని మృగం జగన్
- తన కారు కిందపడి చనిపోయిన సింగయ్య ఇంటికెళ్లి ఎందుకు పరామర్శించలేదు?
- దళితుడనే చులకన భావంతోనేనా?
- ఈ పాపం జగన్‌ను వదిలిపెట్టదు
- లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు ధ్వజం



అమరావతి (చైతన్యరథం): జగన్ రెడ్డిని ఆయన చేసిన పాపాలు వెంటాడుతున్నాయని, సింగయ్య మృతి కేసుతో పాటు.. మిగిలిన కేసుల్లో కూడ శిక్ష అనుభవించక తప్పదని లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో పిల్లి మాణిక్యరావు మాట్లాడుతూ సింగయ్య మృతిపై మానవత్వం లేని మృగంలా జగన్ రెడ్డి వ్యవహరించాడనే విమర్శలు రావడంతో.. ఆయన భార్యతో నేర రచయితలు రాయించిన ఒక కట్టుకథను చదివించారని తప్పుబట్టారు. ఈ ఘటన విషయం తెలిసిన వెంటనే రాజకీయాలకు తావులేకుండా ఆసుపత్రికి వెళ్లి సింగయ్య కుటుంబానికి సాయం చేసింది టీడీపీ నాయకుడు కల్లూరి శ్రీను అని తెలిపారు. జగన్ పాలనలో ఎన్నో అత్యాచారాలు, హత్యలు జరిగాయి. నిందితులు వైసీపీ వాళ్లయితే బాధితులను బెదిరించి ప్రెస్ మీట్‌లు పెట్టించే అలవాటు జగన్ రెడ్డిది. తన పార్టీ కార్యకర్త తన కారు కింద పడి చనిపోతే జగన్ రెడ్డి వెంటనే ఎందుకు స్పందించలేదు? రక్తపు మడుగులో ఉన్న సింగయ్యను ఆసుపత్రికి తీసుకెళ్లమని ఎందుకు ఆదేశించలేదు? ఇంత దారుణ ఘటన జరిగాక ఒక్క గంటైనా తన కార్యక్రమాన్ని వాయిదా వేసుకుని మానవత్వాన్ని ఎందుకు చూపించలేదు. మానవత్వం ఉన్న నాయకుడిగా మా యువ నాయకుడు లోకేష్.. చనిపోయింది వైసీపీ కార్యకర్త అయినా వెంటనే సింగయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆదుకోవాలని మా పార్టీ నాయకులను ఆదేశించారు. దాన్ని కూడా తప్పుబట్టే ప్రయత్నం చేస్తున్నారు. మీరు రాసిచ్చిన స్క్రిప్ట్‌లోని అబద్ధాలు మాట్లాడలేక సింగయ్య భార్య తడబడతుంటే.. పక్కన ఉన్న వైసీపీ మూకలు కలుగజేసుకుని లోకేష్ మనుషులు వచ్చి బెదిరించినట్లుగా చెప్పాలని వెనుకనుండి అందించారు. చిన్నగాయాలకే తన భర్త ఎలా చనిపోయాడో తెలియదు అన్నట్లుగా ఆమెతో మాట్లాడించారు. సింగయ్యను వైసీపీ కార్యకర్తలు ఆసుపత్రికి తీసుకెళ్లాలనుకున్నా తీసుకెళ్లనివ్వలేదని పోలీసులపై నెపం నెట్టే కుట్ర చేస్తున్నారని మాణిక్యరావు మండిపడ్డారు.

### మీ దుర్మార్గం అందరికీ తెలుసు

జగన్ రెడ్డి ఎంత దుర్మార్గుడో రాష్ట్రం మొత్తానికి తెలుసు. 2019లో వివేకా హత్య జరిగినప్పుడు రాష్ట్రం ఉలిక్కిపడింది. అది గుండెపోటు కాదని.. గొడ్డలిపోటని దేశ ప్రజలందరి కంటే ముందు తెలిసిన వ్యక్తి జగన్ రెడ్డి. అన్నీ తెలిసికూడా వివేకా మృతదేహం దగ్గరకు వెళ్లి ఏమీ తెలియనట్లుగా అమాయకంగా నిలబడ్డాడు. రక్తం పంచిన తండ్రి తమ్ముడు గొడ్డలివేట్లతో రక్తపు మడగులో దారుణ హత్యకు గురైతే... తన సొంత సాక్షి టీవీలో ఏమీ జరగలేదని తప్పుడు ప్రచారం చేయించాడు. సీబీఐ, సిట్ చేసిన విచారణలో వెల్లడైన వాస్తవాల్లో.. వివేకా హత్యలో జగన్ పాత్ర ఉందని బయటపడటంతో రాష్ట్ర ప్రజలు నివ్వెరపోయారు. రాత్రి బాత్ రూమ్‌లో చంపడం.. పగలు టీవీల్లో గుండెపోటు అని ప్రచారం చేయడం.. రక్తపు మరకలతో ఉన్న మృతదేహం దగ్గరకు వెళ్లి అమాయకంగా చూడటం.. జగన్‌కే సాధ్యం. జగన్ నటన ముందు పెద్దపెద్ద సినీనటులు కూడా దిగదుడుపే అని మాణిక్యరావు దుయ్యబట్టారు.

### రాజకీయాలకే జగన్ అనర్హుడు

ఇంతటి కర్కోటక మనస్తత్వం ఉన్న జగన్ రాజకీయాలకే అనర్హుడు. ఇంత చేసినోడు సింగయ్య మృతిని పక్కదారి పట్టించలేడా? సింగయ్య భార్యచేత ప్రెస్‌మీట్ పెట్టించి స్క్రిప్ట్ చదివించలేడా? సింగయ్యకు యాక్సిడెంట్ జరగలేదు, చిన్నచిన్న దెబ్బలతో కాలుమీద కాలేసుకుని హాయిగా ఉన్నాడని ఘటన జరిగిన రోజు వైసీపీ సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెట్టించారు. జగన్ వాహనం సింగయ్య మెడపైకి ఎక్కి.. ప్రాణాపాయస్థితిలో ఉంటే వైసీపీ సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టారు. తాను సత్తెనపల్లి వెళ్లి తిరిగి వచ్చేటప్పుడు సింగయ్య తన కారు కింద పడ్డాడని, అది తనవాళ్లు చెబితే తెలిసిందని, అందుకు తన వాళ్లను పంపి ఎక్స్‌గ్రేషియా ఇవ్వమన్నట్లు అహంకార పూరితంగా జగన్ రెడ్డి వారం రోజుల క్రితం ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. వెళ్లేటప్పుడు యాక్సిడెంట్ జరిగితే.. తిరిగి వచ్చేటప్పుడు జరిగిందని ట్వీట్ పెట్టడం.. చేసిన తప్పును కప్పిపుచ్చేందుకు చేసే ప్రయత్నం కాదా? అసలు జగన్ రెడ్డికి మానవత్వం ఉందా? వాహనం కింద పడి గాయపడిన సింగయ్యను నిర్దాక్షిణ్యంగా ముళ్ల కంపల్లో పడేసి వెళ్లిపోతే.. పోలీసులు బాధ్యతగా తీసుకొని అంబులెన్స్‌లో ఆసుపత్రికి పంపారు. నేడు సింగయ్య కుటుంబాన్ని జగన్ ఇంటికి పిలించుకొని ఉత్తుత్తి ముద్దులు పెడితే ఆయన మృతికి న్యాయం జరగదు. రాష్ట్రంలో ప్రమాద ఘటనలు జరిగినప్పుడు మృతుల కుటుంబాలకు పరిహారంగా కోటి, రెండు కోట్లు డిమాండ్ చేసే జగన్ సింగయ్య కుటుంబానికి రూ.4 కోట్లు ఎందుకు ఇవ్వలేదు? తనకు వేల కోట్లు ఆస్తులు ఉన్నాయి కదా? బెదిరించి తప్పుడు స్క్రిప్ట్‌లు చదివించినా సింగయ్య భార్య మనసులో మాత్రం ఆమె భర్తను చంపింది జగనే అన్న ఆవేదనైతే ఉంది. సింగయ్య కుటుంబాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. వైసీపీ ఒక రాజకీయ పార్టీ కాదు. ఒక ఉగ్రవాద సంస్థ. సింగయ్య మృతి పాపం జగన్ రెడ్డికి తప్పకుండా తగులుతుందని మాణిక్యరావు స్పష్టం చేశారు.

# ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయం

- హామీల అమలుకు కట్టుబడిన కూటమి ప్రభుత్వం
- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పార్థసారథి
- సీతారామపురం గ్రామంలో ప్రజలనుండి మంచి స్పందన



నూజివీడు (చైతన్యరథం): ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ఎంతో బాధ్యతతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నదని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి మంత్రి పార్థసారథి బుధవారం ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం సీతారామపురం గ్రామంలో ఇంటింటినీ సందర్శించి ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. ప్రభుత్వం నుండి అందుతున్న లబ్ధి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థులు స్పందిస్తూ కూటమి ప్రభుత్వ పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. ఇది బాధ్యత కలిగిన మంచి ప్రభుత్వం అని ప్రశంసించారు.

ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. సుపరిపాలన తొలి అడుగు పేరుతో ప్రతి పల్లెలోనూ కూడా ఎమ్మెల్యేలు, మంత్రులు తిరుగుతుంటే ప్రజల నుండి మంచి వస్తోందన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సంక్షేమం అందిస్తూనే అభివృద్ధిని కూడా పరుగులు తీయిస్తోందన్నారు. కేవలం బటన్లు నొక్కడమే పాలనగా భావించిన జగన్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ అధోగతికి చేర్చారన్నారు. సీఎం చంద్రబాబు ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూనే, పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళుతున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రూ.3 వేలు ఉన్న పెన్షన్‌ను ఒకేసారి రూ.4 వేలకు పెంచిందన్నారు. గత ప్రభుత్వం 45 లక్షల మందికి అమ్మఒడి వేస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో 67 లక్షల మంది పిల్లలకు ఇచ్చిందన్నారు. ఏడాది మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. అన్న క్యాంటీన్లను పునరుద్ధరించాం. మెగా డీఎస్సీతో 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తున్నాం. త్వరలోనే అన్నదాతా సుఖీభవ పథకం అమలు చేస్తాం. ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని మంత్రి పార్థసారథి తెలిపారు.

తొలుత సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొనేందుకు సీతారామపురం గ్రామానికి చేరుకున్న మంత్రికి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లిన మంత్రి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా అని తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకొని, వారు అందజేసిన అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఏడాది పాలనలో జోడెడ్లలా అభివృద్ధి, సంక్షేమం

- ఐదేళ్ల వైసీపీ పాలనలో అధోగతికి రాష్ట్రం
- ఆర్థిక లోటును పూడ్చుకుంటూ సంపద సృష్టి
- జగన్ మాదిరిగా మోసం చేయం, హామీలన్నీ అమలు చేస్తాం
- సుపరిపాలనలో తొలి అడుగులో మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి
- గోగినేనివారిపాలెంలో ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలన విజయాలను వివరించిన మంత్రి



కొండపి (చైతన్యరథం): ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో జరిగిన విధ్వంసం, ఆర్థిక లోటును పూడ్చుకుంటూ సంపద సృష్టితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా పాలన సాగిస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం నాడు ప్రకాశం జిల్లా కొండపి మండలం గోగినేనివారిపాలెంలో కార్యకర్తల కోలాహలంతో పండుగ వాతావరణంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మంత్రి డోలా ప్రారంభించారు. ముందుగా గ్రామంలోని నరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి అనంతరం ఎస్సీ కాలనీలో ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుని యాప్ లో నమోదు చేశారు. ప్రజలకు కరపత్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా మంత్రి డోలా మాట్లాడుతూ.....వైసీపీ ఐదేళ్ల పాలనలో జరిగిన విధ్వంసం, ఆర్థిక లోటును పూడ్చుకుంటూ సంపద సృష్టితో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. ఏడాదిలోనే ప్రతి గ్రామంలో పెద్ద ఎత్తున సిమెంటు రోడ్ల నిర్మాణం, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశాం. ఈ గ్రామంలోనే రూ. 55 లక్షలతో సిమెంట్ రోడ్లు నిర్మించాం. జగన్ మాదిరిగా తాము ప్రజలను మోసం చేయబోమన్నారు. అన్ని హామీలు అమలు చేస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్ రూ.4 వేలకు పెంచాం. ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా ఒక్కొక్కరికి రూ.13 వేలు తల్లికి వందనం ఇస్తున్నాం. మహిళలకు ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పిస్తాం. త్వరలో అన్నధాత సుఖీభవ కింద కేంద్రం ఇచ్చేదానితో కలిపి ప్రతి రైతుకు రూ. 20 వేలు అందజేస్తాం. ఇంటి నిర్మాణం కోసం ఎస్సీ, బీసీలకు కూటమి ప్రభుత్వం రూ.3 లక్షలు ఇస్తోంది. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నాం. ఓ వైపు ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తూ, మరోవైపు రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకొచ్చి యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. కూటమి ప్రభుత్వం ప్రతిక్షణం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్దే ద్యేయంగా పనిచేస్తూ ముందుకు సాగుతోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రానున్న రోజుల్లో రాష్ట్ర ముఖ చిత్రం మారనుందని మంత్రి డోలా ఉద్ఘాటించారు.

# అభివృద్ధికి సంక్షేమాన్ని జోడించి సుపరిపాలన

**అపార అనుభవంతో రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్న సీఎం చంద్రబాబు - కావలిలో మంత్రులు నారాయణ, నిమ్మల**



కావలి (చైతన్యరథం): ఐదేళ్ల జగన్ విధ్వంస పాలనతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఛిన్నాభిన్నమైన పరిస్థితుల్లో సైతం అభివృద్ధికి సంక్షేమాన్ని జోడించి సుపరిపాలన అందిస్తున్న ప్రభుత్వం తమదని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. బుధవారం జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డిలతో కలిసి నెల్లూరు జిల్లా కావలి పట్టణంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి ప్రారంభించారు. కావలి రూరల్ ప్రజల దశాబ్దాల కల అయిన కొత్త శివాలయం నుండి ఇందిరమ్మ కాలనీ వరకు రోడ్డును కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి నారాయణ మాట్లాడుతూ కావలి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కృష్ణారెడ్డి అని, నిరంతరం నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి లక్షల రూపాయలు అప్పును మిగిల్చి వెళ్లిందన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్‌ను అందజేయకపోవడంతో అనేక రకాల కేంద్ర ప్రభుత్వ పథకాలు నిలిచిపోయాయన్నారు. అయితే అపార అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో గత సంవత్సర కాలంగా ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి కృషి చేశామన్నారు. అదేవిధంగా స్థానిక సంస్థల నిధులను వాటి పరిధిలోనే వ్యయం చేసేందుకు వీలుగా నిబంధనలను సవరించామన్నారు. ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు.

**సుపరిపాలన దిశగా ప్రభుత్వ అడుగులు: మంత్రి నిమ్మల**

గత సంవత్సర కాలంగా విధ్వంసం నుండి వికాసం వైపు రాష్ట్రాన్ని నడిపించిన కూటమి ప్రభుత్వ సుపరిపాలనను రాష్ట్ర ప్రజలందరూ గమనించాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. గతానికి ప్రస్తుతానికి ఉన్నటువంటి స్పష్టమైన తేడాను గమనించి ప్రజలందరూ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసకురావటమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నదని, యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును కచ్చితంగా పూర్తి చేస్తామన్నారు. తనకు కావలితో ఎంతో అనుబంధం ఉందని, తమ ప్రాంతమైన పాలకొల్లు మాదిరే ఇక్కడా ఆక్వాకల్చర్ బాగా అభివృద్ధి చెందిందని, శాసనమండలి సభ్యులు బీద రవిచంద్రతో కలిసి పనిచేసామన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే తపనగల వ్యక్తి కృష్ణారెడ్డి అని, అలాగే కష్టపడి పనిచేయడంలో మంత్రి నారాయణ తమలాంటి వారికి ఆదర్శమన్నారు.

**పారిశ్రామికంగా కావలి ముందంజ: ఎమ్మెల్యే కృష్ణారెడ్డి**

రాబోయే రోజుల్లో కావలి పట్టణం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే కృష్ణారెడ్డి అన్నారు. పోర్టు, ఇతర పరిశ్రమల రాకతో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు దొరుకుతాయన్నారు. కావలి ప్రజల దశాబ్దాల కల నెరవేర్చిన మంత్రి నారాయణను కావలి ప్రజలు జీవితకాలం మరువరన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకనుగుణంగా పనిచేస్తూ, వారికి తోడునీడగా ఉంటూ, నిరంతరం శ్రమ చేసే వ్యక్తి మంత్రి నారాయణ అని అన్నారు. అదేవిధంగా కావలి రైతాంగానికి రూ.3 కోట్ల 80 లక్షల నిధులు మంజూరు చేసిన ఇరిగేషన్ మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# సింగయ్య భార్య పొంతన లేని మాటలు

- **అబద్ధాలు వల్లెవేయించి జగన్ నీచ రాజకీయాలు**
- **అమాయకురాలిని బెదిరించి తప్పుడు స్క్రిప్ట్ చదివించారు**
- **మంత్రి అనగాని సత్యప్రసాద్ ధ్వజం**



అమరావతి (చైతన్యరథం): జగన్ కారు కింద పడి మృతి చెందిన దళితుడు సింగయ్య కుటుంబంతో నీచ రాజకీయాలు చేస్తున్నారని రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. అమాయకురాలైన సింగయ్య భార్యను అడ్డం పెట్టుకుని తాడేపల్లి వైసీపీ పెద్దలు రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ఆరోపణలు చేయిస్తున్నారని విమర్శించారు. బెట్టింగ్ బ్యాచ్‌కి పరామర్శ పేరుతో వెళుతూ దారిలో సింగయ్యని పొట్టనపెట్టుకోవడమే కాకుండా నేడు పరామర్శ అని ఆయన భార్యని పిలిపించుకుని తాడేపల్లి పెద్దలు స్క్రిప్ట్ రాసిచ్చి చదివించటం అత్యంత నీచమన్నారు. సింగయ్య భార్య చెప్పిన మాటల్లో పొంతన లేదు. అంబులెన్సులో చంపేశారు అంటోంది, హాస్పిటల్‌లో చేర్పిన తరువాత నా భర్త నాతో మాట్లాడారు అంటోంది... ఈ విధంగా ఆమెను బెదిరించి అబద్ధాలు చెప్పిస్తున్నారు. భర్తని చంపి ఆమెకు అన్యాయం చేశారు. ఇప్పుడు ఆమెకు న్యాయం జరగకుండా అడ్డుపడుతున్నారు. జగన్మోహన్ అంత క్రూరమైన మనిషి ఇంకొకరు ఉండరు. జగన్ కారుకింద పడి గాయపడ్డ సింగయ్యను వైసీపీ నాయకులు రోడ్డు పక్కకు నిర్లక్ష్యంగా నెట్టివేస్తే, ఆయన ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నించిన పోలీసులపై కూడా ఆరోపణలు చేయటం దుర్మార్గం. కారుతో తొక్కించి చంపిందే కాకుండా బాధలో ఉన్న కుటుంబాన్ని అడ్డం పెట్టుకుని జగన్ రెడ్డి నీచ రాజకీయాలు చేస్తున్నాడు. బాధితులను తప్పుదోవ పట్టించే కుట్ర చేస్తున్నారు. సొంత బాబాయ్‌ని క్రూరంగా గొడ్డలితో హత్య చేయించి ఏమీ తెలియనట్టు దండవేసి సంతాపం తెలిపిన మహా నటుడు జగన్ రెడ్డి. శవ రాజకీయాలు చేయటం జగన్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య. శవాల మీద చిల్లర ఏరుకోవటం అతనికి అలవాటని మంత్రి అనగాని దుయ్యబట్టారు. సింగయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాం. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆ కుటుంబానికి అండగా నిలుస్తుంది. సింగయ్య కుటుంబం పట్ల మంత్రి నారా లోకేష్‌కి సానుభూతి ఉంది. సింగయ్య పిల్లలు ఎటువంటి ఇబ్బంది పడకూడదని లోకేష్ కోరుకుంటున్నారని మంత్రి అనగాని స్పష్టం చేశారు.

# విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రం

- **సీఎం చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి పరుగులు**
- **అదే సమయంలో మరింత మెరుగైన సంక్షేమం**
- **ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం**
- **సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వ పాలన**
- **సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



టెక్కలి (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనతో రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చి, విధ్వంసం సృష్టించారని, నేడు సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గంలోని కోటబొమ్మాళి మండలంలో మంత్రి అచ్చెన్నాయుడు బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఇంటింటికీ వెళ్లి గత ఏడాది కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, వచ్చిన పెట్టుబడులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుని, ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. ఏడాది పాలనలో విజయాలను పొందుపరిచిన కరపత్రాలను ప్రజలకు అందించారు. ప్రతి కుటుంబాన్ని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని వార్డు నాయకులకు, అధికారులకు సూచించారు. అభివృద్ధిని ప్రతి ఇంటికి చేరవేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

**అభివృద్ధే లక్ష్యంగా ముందడుగు**

రాష్ట్రంలో అభివృద్ధే లక్ష్యంగా కూటమి పార్టీలు ఎప్పటికప్పుడు సమన్వయంతో ముందుకెళ్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రాబోయే నాలుగేళ్లలో చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై పక్కా ప్రణాళిక ఉందన్నారు. కూటమి పార్టీలపై ప్రజలు పెట్టుకున్న ఆకాంక్షలను నెరవేరుస్తూ వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని కూటమి నాయకులకు సూచించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండటం మన బాధ్యత అని గుర్తుచేశారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, భవిష్యత్తులో ఏం చేస్తామో ప్రజలకు స్పష్టంగా చెప్పాలన్నారు. సంక్షేమం అంటే ఏంటో చూపించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకుని పరిపాలన చేస్తున్నామని, ఐటీ రంగంలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టబోతున్నామని వెల్లడించారు. చేసిన అభివృద్ధిని ప్రజలకు చెప్పడం కూడా చాలా ముఖ్యమని, రాష్ట్ర విభజన వేళ అనేక సమస్యలు వచ్చినా నిలదొక్కుకుంటూ, 2014-19 మధ్య మంచి పరిపాలన అందించామని తెలిపారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి కుంటుపడిందని, నేరాలు విపరీతంగా పెరిగాయని, లా అండ్ ఆర్డర్ నిర్వీర్యమయిందని, వైసీపీ మూకలు విచక్షణారహితంగా దాడులకు తెగబడ్డారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులను వైసీపీ నేతలు పక్కదారి పట్టించి, జేబులు నింపుకుని అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సుమారు 85 కేంద్ర ప్రభుత్వ పథకాలను పునరుద్ధరించామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సుపరిపాలనలో తొలి అడుగు వేసి విజయవంతంగా పూర్తిచేశామన్నారు.

**రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా..**

2024 ఎన్నికల్లో ప్రజలు సరైన సమయంలో... సరైన నిర్ణయం తీసుకుని కూటమి ప్రభుత్వానికి అధికారం వచ్చేలా చేసారని అన్నారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న రాష్ట్రాన్ని సరైన మార్గంలో నడిపిస్తూ, రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. కూటమిలో బ్లాక్ మెయిల్ రాజకీయాలు ఎప్పుడూ చేయలేదని, కేంద్ర ప్రభుత్వం కూడా మన రాష్ట్రానికి తగు విధంగా సహకరిస్తోందన్నారు. ప్రస్తుతం సమస్యలన్నీ పరిష్కారం అయ్యాయని చెప్పడం లేదని, ఇంకా చాలా సమస్యలు పరిష్కరించాల్సి ఉందన్నారు. సేవారంగం, పారిశ్రామికరంగం, వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామని, ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్లు పెంచామని, పంటలకు గిట్టుబాటు ధర ఇచ్చి రైతులను ఆదుకుంటూ, అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకూ రూ.20 వేలు నగదును అందచేస్తున్నామని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతుల అభివృద్ధికి 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలను పంపిణీ చేశామని, పాడి రైతుల కోసం రూ.2 లక్షల సబ్సిడీతో పాడిషెడ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించామన్నారు. మత్స్యకారులకు ఉపాధిని దెబ్బతీసే 217 జీవోను రద్దు చేసి , మత్స్యకారుల సేవలో పథకం ద్వారా రూ.20 వేల ఆర్థిక సాయం కింద రూ. 259 కోట్ల రూపాయలు ఇప్పటికే అందచేశామని తెలిపారు.

**ప్రజలు సంతోషంగా ఉన్నారు**

కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలోనే ప్రజల మన్ననలను చూరగొందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను పెంచి ప్రజల నమ్మకాన్ని సాధించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పేదల ఆకలి తీర్చేందుకు అన్నక్యాంటీన్లను పునరుద్ధరించామని, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందచేస్తున్నామని, చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకాన్ని అమలు చేశామని తెలిపారు. బీసీ సంక్షేమానికి పెద్దపీట వేసిన ప్రభుత్వం బడ్జెట్లో రూ.47,456 కోట్లు కేటాయించిందని, నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం, చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించిందని మంత్రి తెలిపారు. మహిళా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని డ్వాక్రా మహిళలకు రూ.28 వేల కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు, 13 నుంచి 11 శాతానికి వడ్డీ తగ్గించి స్త్రీనిధి ద్వారా రూ. 4,500 కోట్లు రుణాలు మంజూరు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు పైబడి ఒప్పందాలు జరిగాయని, తద్వారా 8.5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మంత్రి తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు.

# సుపరిపాలనలో తొలి అడుగుకు బ్రహ్మరథం

- ఇది మంచి ప్రభుత్వమంటూ స్వాగతిస్తున్న ప్రజలు
- ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ సంతోషం
- జయపురం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనలో మంచిని వివరించిన మంత్రి
- ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు



కూడేరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఎంతో బాధ్యతతో ప్రజలకు సేవ చేస్తోందని, 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన మంచిని ఇంటింటికీ తెలియజేసేందుకు చేపట్టిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి మంత్రి పయ్యావుల కేశవ్ బుధవారం అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం, కూడేరు మండలం, జయపురం గ్రామంలో పాల్గొని ఇంటింటినీ సందర్శించి వారితో ఆప్యాయంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. ప్రభుత్వం నుండి వారికి అందుతున్న లబ్ధి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ప్రజలు కూటమి ప్రభుత్వం పనితీరుపై హర్షం వ్యక్తం చేస్తూ, ఇది బాధ్యత కలిగిన మంచి ప్రభుత్వం అని మంత్రికి తెలిపారు.

**జోడెడ్లలా సంక్షేమం, అభివృద్ధి**

ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా చేపట్టిన సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రతి పల్లెలోనూ కూడా కూటమి ఎమ్మెల్యేలు, మంత్రులు తిరుగుతుంటే ప్రజల నుండి అద్భుతమైన స్పందన వస్తోందన్నారు. ఎక్కడికి వెళ్లినా కూడా ప్రజలు ఇది మా ప్రభుత్వం, సుపరిపాలన అందించే మంచి ప్రభుత్వం, తమ ఆశలు, ఆకాంక్షలు తీర్చే ప్రభుత్వమని సంతోషంగా చెబుతున్నారన్నారు. గతంలో అరాచక ప్రభుత్వం ఉన్నదని, ప్రజలను భయభ్రాంతులను గురి చేశారని తెలిపారు. సంక్షేమం అంటే మొత్తం అభివృద్ధి కార్యక్రమాలు ఆపేసి నాలుగు పథకాలు అమలు చేయడం కాదు, సంక్షేమం ఇస్తూనే అభివృద్ధిని పరుగులు తీయించటం సమర్థుడైన నాయకుడి వల్లనే సాధ్యమవుతుందన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ .3 వేలు ఉన్న పెన్షన్‌ను ఒకేసారి రూ.4 వేలకు పెంచి లబ్ధిదారులకు అందిస్తోందన్నారు. గత ప్రభుత్వం 45 లక్షల మందికి అమ్మఒడి అమలు చేస్తే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో 67 లక్షల మంది పిల్లలకు రూ.10 వేల కోట్లు ఇచ్చిందన్నారు. మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించామని మంత్రి పయ్యావుల తెలిపారు.

**జిల్లా రుణం తీర్చుకుంటాం**

అనంతపురంజిల్లాకు సంబంధించి హంద్రీనీవా కాలువని వెడల్పు చేస్తున్నాం, డిస్ట్రిబ్యూటరీల పనులు వెంటనే ప్రారంభించేలా ఆదేశాలు ఇస్తామని తెలిపారు. తాము బాధ్యతతో ప్రజల కోసం పని చేస్తున్నామని, ఇంకా చేయలసింది ఎంతో ఉందన్నారు. జిల్లా రుణం తీర్చుకునేందుకు పార్టీ నాయకులు, ఎమ్మెల్యేలు, మంత్రులు అందరం బాధ్యతతో పని చేస్తున్నామని తెలిపారు. 5 సంవత్సరాల వైసీపీ పాలనలో జిల్లా ప్రగతి గురించి మాట్లాడని నాయకులు, సంఘాలు నేడు అవాకులు, చవాకులు మాట్లాడుతున్నారని మంత్రి తప్పుబట్టారు.

**సమస్యలు తెలుసుకున్న మంత్రి**

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనేందుకు జయపురం గ్రామానికి చేరుకున్న మంత్రి పయ్యావులకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లిన మంత్రి.. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వారు చెప్పే సమస్యలు వింటూ వారు అందజేసిన అర్జీలను స్వీకరించారు. ప్రభుత్వ పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న జయపురం గ్రామానికి చెందిన ఎస్.బేబీ.. ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలికి తగిలిన గాయానికి వైద్యం కోసం సుమారు రూ.2 లక్షల ఖర్చయిందని మంత్రికి తెలపగా.. విద్యార్థినిని మంత్రి పరామర్శించి మెడికల్ బిల్స్ అన్నీ అందజేయాలని, ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇంకా ఏమైనా సస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకొని బేబీ తల్లి ఎస్.కవితకు వితంతు పింఛన్‌ను మంత్రి అందజేశారు.

అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జయపురం గ్రామంలోని 55 మందికి రైతులకు 105 రకం కంది విత్తనాలను మంత్రి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమాదేవి, జిల్లా, మండల స్థాయి అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో ఏపీది కొత్త బెంచ్ మార్క్

- 67 లక్షల మందికి తల్లికి వందనం, 64 లక్షల మందికి సామాజిక భద్రతా పెన్షన్లు
- అభివృద్ధి, సంక్షేమం ఎజెండాగా పక్క రాష్ట్రాలతో పోటీ
- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీల అమలులో మిన్న
- వైసీపీకి ఇచ్చిన ఒక్క అవకాశంతో రాష్ట్రం పాతికేళ్లు వెనక్కి
- సుపరిపాలనలో తొలి అడుగులో మంత్రి గొట్టిపాటి రవికుమార్



అద్దంకి (చైతన్యరథం): సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో కొత్త బెంచ్ మార్క్ సెట్ చేసిందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గ పరిధిలోని బల్లికురవలో బుధవారం జరిగిన... సుపరిపాలనలో తొలి అడుగు – ఇంటింటికీ తెలుగు దేశం కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఎస్ఆర్ నిధులతో చిరు వ్యాపారులకు 16 తోపుడు బళ్లు , దివ్యాంగులైన లబ్ధిదారులకు 8 ట్రై స్కూటీలను అందజేశారు. ఆ తరువాత ఎస్సీ, బీసీ కాలనీలతో పాటు మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో మంత్రి గొట్టిపాటి పర్యటించారు. ఈ క్రమంలో మంత్రి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో అందించిన సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలతో మాట్లాడి పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల అమలులో చిన్ని చిన్న సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే పరిష్కరించి లబ్ధిదారులకు సత్వర న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**దేశంలో ఎక్కడా లేని విధంగా....**

సుపరిపాలనకు సంబంధించి సంక్షేమ పథకాల అమలులో ఆంధ్రప్రదేశ్ కొత్త బెంచ్ మార్క్ సృష్టించిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా వేల కోట్ల రూపాయిలను సంక్షేమానికి ఖర్చు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే లక్ష్యంతో రాష్ట్రంలోని 67 లక్షల మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.15,000 చొప్పున తల్లికి వందనం అందించామన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కేవలం 42 లక్షల మందికి మాత్రమే అమ్మ ఒడి పథకం అందేదని చెప్పారు. అదే విధంగా సామాజిక భద్రతా పెన్షన్ల విషయంలోనూ ఏ రాష్ట్రంలో లేని విధంగా 64 లక్షల మంది లబ్ధిదారులకు ఏడాదికి రూ.34,000 కోట్లు వెచ్చించి పెన్షన్లను పంపిణీ చేస్తున్నట్లు మంత్రి వివరించారు. పింఛన్‌ను వెయ్యి రూపాయిలు పెంచడానికి గత ప్రభుత్వానికి ఐదేళ్లు పట్టిందని మంత్రి గొట్టిపాటి ఎద్దేవా చేశారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజుల వ్యవధిలోనే రూ.3 వేల పెన్షన్‌ను ఒకేసారి రూ. 4 వేలు చేయడంతో పాటు దివ్యాంగులకు రూ.10 వేలు ఇస్తున్నామని తెలిపారు. పూర్తిగా మంచానికే పరిమితమైన రోగులకు నెలకు రూ.15,000 అందిస్తున్నామన్నారు. దీపం పథకం కింద అర్హులకు మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లను అందిస్తున్నట్లు తెలిపారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోనే ఇప్పటి వరకు సుమారు రూ.50 కోట్లతో రోడ్లు నిర్మించినట్లు వెల్లడించిన మంత్రి గొట్టిపాటి... గ్రామీణ ప్రాంతాల్లోనూ సీసీ రోడ్లుతో పాటు తారు రోడ్లు కూడా నిర్మించామన్నారు.

**వేధింపులతో పెట్టుబడిదారుల పరార్...**

ఒక్క అవకాశం అంటూ అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వ విధ్వంసక విధానాలతో ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి ఆమడ దూరంలో ఆగిపోయిందని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. అభివృద్ధిలో రాష్ట్రం 25 సంవత్సరాలు వెనక్కి పోయిందన్నారు. గత ప్రభుత్వ వేధింపులతో ఎందరో పెట్టుబడిదారులు రాష్ట్రం నుంచి పారిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పారిశ్రామికవేత్తల్లో విశ్వాసం నింపి తిరిగి పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పెట్టుబడిదారుల్లో మరలా నమ్మకం కలిగించి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా యువనేత లోకేష్ అనేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వ్యాపారవేత్తలకు రాయలసీమ, అనంతపురం వంటి జిల్లాల్లో అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. పెట్టుబడిదారులకు పూర్తి భరోసా కల్పిస్తామని చెప్పారు. తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు దీటుగా అభివృద్ధిలో మన రాష్ట్రం పోటీ పడేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి గొట్టిపాటి వివరించారు. యువనేత లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి 16,300 టీచర్ పోస్టులను కూడా భర్తీ చేస్తున్నామని తెలిపారు. వీటితో పాటు 20 లక్షల ప్రైవేటు ఉద్యోగాల కల్పనకు కూడా అన్ని చర్యలూ తీసుకుంటున్నామన్నారు.

**సంక్షేమం, అభివృద్ధి ప్రధాన ఎజెండాగా....**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి ప్రధాన ఎజెండాగా ముందుకు వెళ్తుందని మంత్రి గొట్టిపాటి వివరించారు. పథకాల అమలు, ప్రజల సంతృప్త స్థాయిలకు సంబంధించి అధికారులు కీలకంగా వ్యవహరించాలన్నారు. గత ప్రభుత్వ విధానాలతో ఆర్థిక వ్యవస్థ కుదేలైనా...ఎన్నికల హామీలను అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్‌తో పాటు మిగిలిన పథకాలనూ త్వరలోనే లబ్ధిదారులకు అందిస్తామన్నారు. అర్హులైన లబ్ధిదారులు అందరికీ క్షేత్రస్థాయి వరకు పథకాలు అమలయ్యేలా, సంక్షేమ ఫలాలు అందేలా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో ప్రజలకు సహకరించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విదేశాల్లో చదివిన వైద్యుల సమస్యలు పరిష్కరించాలి

**- అధికారులకు మంత్రి సత్యకుమార్ ఆదేశం**



విజయవాడ (చైతన్యరథం): పలు విదేశాల్లో వైద్యవిద్య నభ్యసించి శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం ఎదురు చూస్తున్న వైద్యుల డిమాండ్‌పై వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ సంబంధిత అధికారులతో డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం విస్తృతంగా చర్చించారు. ఈ విషయంపై విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ వైద్య సంఘం చైర్మన్ డాక్టర్ శ్రీహరిరావు, రిజిస్ట్రార్ డాక్టర్ రమేష్, డీఎంఈ డాక్టర్ నరసింహం, ఇతర ఉన్నతాధికారులతో పలు అంశాలపై చర్చించారు.

విదేశీ వైద్య విద్యార్థుల పర్మినెంట్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి జాతీయ వైద్య సంఘం(ఎన్ఎంసి) పలు విడతలుగా జారీ చేసిన ఆదేశాలపై చర్చించారు. కోవిడ్ కాలంలో ఆన్‌లైన్ వైద్య విద్య అభ్యసించిన వారు మన దేశంలో చేయాల్సిన ఇంటర్న్‌షిప్ కాలపరిమితి, విద్యార్థుల అభిప్రాయాల్ని ఎన్ఎంసికి తెలియజేసి సమస్యకు పరిష్కార మార్గాన్ని కనుగొనాలని మంత్రి ఆదేశించారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ వైద్య సంఘం (ఏపీఎంసీ) చైర్మన్ డాక్టర్ శ్రీహరిరావు, రిజిస్ట్రార్ డాక్టర్ రమేష్ త్వరలో ఢిల్లీ వెళ్లి ఎన్ఎంసి అధికారులతో భేటీ కానున్నారు.

2021 వరకు శాశ్వత రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరికీ రిజిస్ట్రేషన్ చేశామని ఏపీఎంసీ అధికారులు మంత్రికి వివరించారు. తదుపరి వచ్చిన దరఖాస్తులు మన దేశంలో చేయాల్సిన ఇంటర్న్‌షిప్ కాలపరిమితిపై స్పష్టత కోసం పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. తాజాగా జాతీయ వైద్య సంఘం విదేశాల్లో వైద్యవిద్యనభ్యసించిన ప్రతి విద్యార్థీ నిబంధనల మేరకు ఒకటి నుండి రెండు సంవత్సరాల పాటు భారత దేశంలో ఇంటర్న్‌షిప్ చేయాలని నిబంధన విధించింది.

# గడప గడపకూ ఏడాది పాలన విజయాలు

**- ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరిస్తాం**
**- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర**

మచిలీపట్నం (చైతన్యరథం): ఏడాది పాలనలో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నో విజయాలు సాధించిందని, ప్రజలకు మెరుగైన సంక్షేమ పథకాలు అందిస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సయిజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం సుల్తానగరంలో ప్రతిష్టాత్మకంగా "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమాన్ని బుధవారం ఆంజనేయస్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు. ఇంటింటకీ వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. తల్లికి వందనం, పెన్షన్లు, ఉచిత గ్యాస్ పథకాల గురించి వివరించాంరు. ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. స్థానిక సమస్యలను పరిష్కరించా ల్సిందిగా అక్కడికక్కడే అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ సుపరిపాలనకు ఏడాది పూర్తైన సందర్భంగా ప్రభుత్వ



విజయాలను ప్రజలకు తెలియ జేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. బూత్ స్థాయిలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పనితీరును, చేసిన మంచిని ప్రజలకు వివరించబోతున్నాం. ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉంది. గుంతలమయమైన రోడ్ల నుండి రాష్ట్రానికి విముక్తి కలిగించాం. మచిలీపట్నంలో 205 బూత్‌లలోని ప్రతి గడపకు వెళ్తాం. బందరులో 30 వేల పెన్షన్లు అందిస్తున్నాం. తల్లికి వందనం పథకాన్ని అర్హులైన ప్రతి బిడ్డకి అందించాం. నియోజకవర్గంలో రూ.32 కోట్ల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణాలను పూర్తి చేశాం. సుల్తానగరంలో రూ.70 లక్షలతో 1.2 కి.మీ సీసీ రోడ్లు నిర్మించాం. టిడ్కో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాం. చరిత్ర సృష్టించేలా పెన్షన్ల పంపిణీ చేపట్టాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రతి లబ్ధిదారుడికి రూ.4,000 పెన్షన్ అందిస్తున్నాం. రైతులకు త్వరలోనే అన్నదాత సుఖీభవ ద్వారా 20వేల రూపాయలు అందిస్తాం. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ఆగస్టు 15 నుంచి అమలు చేయనున్నాం. ఉచిత బస్సుతో ఆటో డ్రైవర్లు నష్టపోకుండా వారికి కూడా ఆర్థిక సాయం చేస్తాం.

పోలవరం, అమరావతి పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాం. బందరు పోర్టు నిర్మాణాన్ని వచ్చే ఏడాదికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసు కుంటున్నాం. ఇళ్ల స్థలాల పంపిణీ కూడా త్వరలోనే ప్రారంభించబోతున్నాం. ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. మచిలీపట్నంలో పోర్టు ఆధారిత పరిశ్రమల ఏర్పాటు లక్ష్యంగా అనేక చర్యలు తీసుకుంటున్నాం. షిప్పింగ్ కంపెనీ, స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అనేకమంది ముందుకు వచ్చారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సహకరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. ఉద్యోగ, ఉపాధికి మచిలీపట్నం కేంద్రంగా మారాలనే తపనతో పనిచేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

# నూజివీడు ట్రిపుల్ ఐటీలో సీటుకు క్యాస్ట్ సర్టిఫికెట్ సమస్య







**- సీటు ఇప్పించి ఆదుకోవాలని పేద విద్యార్థిని ఆవేదన**
**- కోల్డ్ స్టోరేజీలో పసుపు బస్తాలు అగ్నికి ఆహుతి**
**- పరిహారం ఇప్పించాలని అభ్యర్థించిన రైతులు**
**- టీడీపీ కేంద్ర కార్యాయంలో వినతుల వెల్లువ**
**- అర్జీలు స్వీకరించిన కేంద్ర మాజీమంత్రి పనబాక లక్ష్మి**

అమరావతి (చైతన్యరథం): వివిధ సమస్యల పరిష్కారం కోసం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి ప్రజలు తరలివచ్చారు. బుధవారం జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో టీటీడీ బోర్డు మెంబర్, కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం ఎలమంద గ్రామానికి చెందిన వై.మహేశ్వరి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. బేడ బుడగ జంగం కులానికి చెందిన తనకు క్యాస్ట్ సర్టిఫికెట్ లేకపోవడంతో ట్రిపుల్ ఐటీ కాలేజీలో సీటు తిరస్కరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను పదవ తరగతిలో 582 మార్కులు సాధించి నూజివీడు ట్రిపుల్ ఐటీ కాలేజీలో సీటుకోసం దరఖాస్తు చేసుకున్నానని.. అయితే కుల ధ్రువీకరణ పత్రం లేని కారణంగా తనకు సీటు ఇవ్వడానికి కాలేజీ వారు నిరాకరిస్తున్నారని, దయచేసి తనకు సీటు ఇప్పించాలని అభ్యర్థించారు.

అనంతపురం జిల్లా రాప్తాడు మండలానికి చెందిన అనిక్ కుమార్ విజ్ఞప్తి చేస్తూ..ఆర్‌డబ్ల్యూఎస్ స్కీమ్ కింద బుక్కరాయసముద్రం 2వ పంపు హౌస్‌లో ట్యాంక్ మిషన్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న తమకు కొన్ని నెలల నుండి జీతాలు రాక ఇబ్బంది పడుతున్నామని, దయచేసి కాంట్రాక్టర్‌కు చెప్పి తర్వగా జీతాలు ఇప్పించాలని వేడుకున్నారు.

జిందాల్ కంపెనీ కోసం తమ భూములు తీసుకుని 16 ఏళ్లు దాటినా ఆ భూముల్లో కంపెనీ ఏర్పాటు చేయనందున తమ భూములు తమకు ఇప్పించాలని విజయనగరం జిల్లాకు చెందిన పలువురు రైతులు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు. 2008- 2009లో జిందాల్ కంపెనీ కోసం బొడ్డవర, కిల్తంపాలెం, ముసిడిపల్లి, ఖండేపల్లి పంచాయతీలలో దాదాపు 1,124 ఎకరాలు భూములను రైతుల నుండి తీసుకున్నారని తెలిపారు. అయితే ఇప్పటివరకు కంపెనీ పెట్టలేదన్నారు. కంపెనీకోసం భూములు ఇచ్చిన ఐదేళ్లలోపు కంపెనీ పెట్టకుంటే చట్ట ప్రకారం ఆ భూములు రైతులకు తిరిగి ఇవ్వాలని, జిందాల్ కంపెనీ తీసుకున్న భూములపై తిరిగి తమకు హక్కులు కల్పించాలని ఆయా గ్రామాలనుండి వచ్చిన రైతులు అభ్యర్థించారు.

విజయనగరం జిల్లా మెరకముడిదం మండలం కొర్లం గ్రామానికి చెందిన తాతారావు, అప్పల స్వామి విజ్ఞప్తి చేస్తూ.. తమ భూములను ఇద్దరు వ్యక్తులు ఆక్రమించుకున్నారని, వారి నుండి తమ భూములు విడిపించాలని కోరారు.

హోంగార్డు ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి తన వద్ద రూ.6 లక్షలకు పైగా డబ్బులు తీసుకొని చక్రాయపేట మండలం కుప్పగుంటపల్లికి చెందిన గొద్దెలగల శ్రీనివాసులు అనే వ్యక్తి తనను మోసం చేశాడని అతనిపై చర్యలు తీసుకొని డబ్బులు ఇప్పించాలని అన్నమయ్య జిల్లా పుల్లంపేటకు చెందిన సంకీర్తన అభ్యర్థించారు.

2024 జనవరి 19న గుంటూరు జిల్లా దుగ్గిరాలలోని శుభమ్ మహేశ్వరి కోల్డ్ స్టోరేజీలో అగ్ని ప్రమాదం జరిగి సుమారు లక్ష పసుపు బస్తాలు అగ్నికి ఆహుతి అయ్యి రైతులు నష్టపోయారని, వాటికి సంబంధించిన పరిహారం నేటికి అందలేదని, దయచేసి త్వరగా పరిహారం వచ్చేలా చూడాలని బాధిత రైతులు విజ్ఞప్తి చేశారు.

# ఎన్టీఆర్ హెల్త్ వర్శిటీ క్రియాశీలకంగా వ్యవహరించాలి

**- నాణ్యమైన వైద్య విద్య ప్రమాణాలకోసం కళాశాలలపై నిఘా**
**- లక్ష్యం లేకుండా సాగుతున్న పరిశోధన కార్యక్రమాల్ని గాడిన పెట్టాలి**
**- 39 ఏళ్ల విశ్వవిద్యాలయ పనితీరు సమీక్ష, సంస్కరణల కోసం కమిటీ వేస్తాం**
**- సమీక్షలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్**



విజయవాడ (చైతన్యరథం): 39 ఏళ్ల చరిత్ర కలిగిన డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయ పనితీరును వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ బుధవారం సమీక్షించారు. విశ్వవిద్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో రెండు గంటలకు పైగా సమగ్రంగా చర్చలు జరిపారు. 1986లో విశ్వవిద్యాలయం ఏర్పాటైనప్పట్నించీ వైద్యారోగ్య శాఖా మంత్రి స్థాయిలో సమీక్ష జరగడం ఇదే మొదటిసారి అని అధికారులు తెలపగా మంత్రి ఆశ్చర్యపోయారు. పలు ప్రధాన విషయాల్లో విశ్వవిద్యాలయం పనితీరు మెరుగుపడాలని మంత్రి వ్యాఖ్యానించారు. గతానికి భిన్నంగా ఇకనుంచి విశ్వవిద్యాలయం క్రియాశీలకంగా వ్యవహరించి వైద్య విద్య వికాసానికి కృషి చేయాలని ఆయన ఆదేశించారు.

***తనిఖీలు ఎక్కడ?***

సమీక్ష సందర్భంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ప్రధాన విషయాలపై దృష్టి పెట్టకుండా సాధారణ బాధ్యతల నిర్వహణతో సాగుతోందని మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని వైద్య కళాశాలల్లో విద్యాబోధన నాణ్యతను పెంచడంపై ఇంతవరకు దృష్టి సారించిన దాఖలాలు లేవని ఆయన అన్నారు. కేవలం సిలబస్ తయారీ, పరీక్షల నిర్వహణకు పరిమితమవడం డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం చట్టం స్ఫూర్తిని, ఆశయాలను నిర్లక్ష్యం చేసినట్లవుతుందని మంత్రి సత్యకుమార్ ఆక్షేపించారు. ఉన్నత వైద్య విద్య నాణ్యత కోసం మౌలిక సదుపాయాలు, బోధనా తీరులు, వైద్యులు, విద్యార్థుల హాజరుపై పటిష్టమైన నిఘా విధానాన్ని రూపొందించాలని మంత్రి ఆదేశించారు. వైద్య విద్య, పరిశోధన ప్రమాణాలను పెంచేందుకు పటిష్టమైన విధివిధానాలతో విశ్వవిద్యాలయ అధికారులు కృషి చేయాలని మంత్రి ఆదేశించారు. ఇందుకు సంబంధించి నివేదికలను క్రమం తప్పకుండా తమకు పంపాలని ఆయన సూచించారు.

***పరిశోధనా రంగాన్ని గాడిన పెట్టాలి***

విశ్వవిద్యాలయ స్థాపన ఏర్పాటు ఉద్దేశాల్లో ఒకటైన వైద్య విద్య పరిశోధన తీరుతెన్నులపై మంత్రి ఆరా తీశారు. నిర్దిష్టమైన లక్ష్యాలు, ప్రణాళికల మేరకు పరిశోధనలు జరగడంలేదని తెలుసుకున్న మంత్రి కొంతమేరకు అసంతృప్తికి గురయ్యారు. రాష్ట్రంలో విస్తృత స్థాయిలో ప్రభుత్వాసుపత్రులు ప్రతిరోజూ వేలాదిమందికి ఓపీ, ఐపీ సేవలు అందిస్తూ వ్యాధులకు సంబంధించి పెద్ద ఎత్తున సమాచారాన్ని సేకరిస్తున్నప్పటికీ ఇందుకనుగుణంగా వ్యాధులు, ప్రాంతాల వారీగా పరిశోధనలు జరగకపోవడం, మొక్కుబడిగా పరిశోధనా ప్రాజెక్టుల్ని చేపట్టడం సబబు కాదని మంత్రి అన్నారు. విశ్వవిద్యాలయం సామర్థ్యం, భవిష్యత్తు ప్రణాళికలకు సంబంధించిన అంశాలపై సమగ్రంగా సమీక్షించి తగు మార్పుల్ని, సంస్కరణలను సూచించడానికి ఒక ఉన్నతస్థాయి నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తామని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ప్రకటించారు. 1986లో ఏడు అనుబంధ కాలేజీలతో ప్రారంభమైన డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ప్రస్తుతం 500లకు పైగా వైద్య విద్య, దంత విద్య, ఆయుష్ మరియు నర్సింగ్ కళాశాలలున్నాయి. ఈ సమీక్షా సమావేశంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి, డిఎంఇ డాక్టర్ నర్సింహం, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# జగన్ అనే చీడపురుగు జైలుకు పోవడం ఖాయం

**•కోటబొమ్మాళిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి అచ్చెన్న**



కోటబొమ్మాళి (చైతన్యరథం): జగన్ అనే చీడపురుగు త్వరలోనే జైలుకు పోవడం ఖాయమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళి మండలం కాపుగోదాయవలసలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయాలకు అర్హత లేని జగన్ లాంటి వ్యక్తి రాష్ట్రంలో ఉండకూడదని అన్నారు. వైసీపీ హయాంలో విధ్వంసకర పాలన సాగిందని విమర్శించారు. గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లాంటి సమర్థవంతమైన నాయకుడు నేతృత్వంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సమానంగా పరుగులు పెడుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వైసీపీ నాయకులకు కనపడటం లేదా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిందని, గత ఐదేళ్లలో రాష్ట్రంలో ప్రజలకు స్వేచ్ఛ లేని పరిస్థితి చూశామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు స్వేచ్ఛ వచ్చిందని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో పెట్టుబడిదారులు రాష్ట్రం విడిచి వెళ్లారని, చంద్రబాబునాయుడుపై నమ్మకంతో రాష్ట్రంలో తిరిగి పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా సుపరిపాలనలో తొలి అడుగు

**•ఇంటింటికి వెళ్లి కూటమి పాలన గురించి వివరించిన నేతలు**



కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో తెలుగుదేశం నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ కార్యక్రమాలు వివరించి, ఏడాదిలో ఏం చేశారో, భవిష్యత్తులో ఏం చేస్తారో అనే అంశాలను ప్రజలకు వివరించారు. ప్రజాప్రతినిధులు కరపత్రాలు పంచుతూ ఇంటింటికి తిరిగారు, సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

అనంతపురం జిల్లా కూడేరు మండలం జయపురంలో మంత్రి పయ్యావుల కేశవ్ పర్యటించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కూటమి పాలనపట్ల ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తోందని మంత్రి చెప్పారు. ఐదేళ్ల పాలనలో జగన్ దోచుకోవడం దాచుకోవడం తప్ప చేసిందేమీ లేదని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. సత్యసాయి జిల్లా గోరంట్ల మండలంలో ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు.

సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్. పుట్టపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో అభివృద్ధిని ఎవరు అడ్డుకోలేరని పార్టీలకతీతంగా చేసి చూపుతానని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. సంవత్సర కాలంలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు.

కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలు బుధవార పేటలో పర్యటించిన మంత్రి సంవత్సరం రోజుల్లో ఎప్పుడు లేని విధంగా రాష్ట్రంలో పెట్టుబడులు వచ్చాయన్నారు. మంత్రి ఎన్ఎండీ ఫరూక్ నంద్యాల సాయిబాబానగర్‌లో ఇంటింటికి తిరుగుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల వివరించి సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగారు.

వైసీపీ పాలనకు కూటమి ప్రభత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు తెలుసుకున్నారని మంత్రి నారాయణ అన్నారు. నెల్లూరులో పర్యటించిన మంత్రి ఏడాదిగా రాష్ట్రం చాలా ప్రశాంతంగా ఉందన్నారు. అస్తవ్యస్తమైన రాష్ట్రాన్ని చంద్రబాబు గాడిలో పెడుతూ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని చెప్పారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వ విజయాలను గడప గడపకు వెళ్లి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వివరించారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరులో ప్రభుత్వ పథకాలపై స్థానికులకు అవగాహన కల్పించారు. సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గంలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి సుపరిపాలనలో తొలిఅడగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. గోగినేని వారిపాలపాలెంలో ఇంటింటికి తిరిగిన మంత్రి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. బాపట్ల జిల్లా బల్లికురవలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించారు. మహిళలు వృద్ధులతో మాట్లాడి సంక్షేమ పథకాలు, పింఛన్లు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పొన్నూరు ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర కుమార్ నియోజకవర్గంలోని మామిళ్లపల్లిలో ఇంటింటికి తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఎంపీ కేశినేని చిన్ని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించి ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. కృష్ణాజిల్లా కోడూరు మండలం విశ్వనాధపల్లిలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ పర్యటించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో 80 శాతం నెరవేర్చినట్లు చెప్పారు. కూటమి పాలన పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. కృష్ణా జిల్లా మచిలీపట్నం మండలంలో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు.

ఐదేళ్ల క్రితం రాష్ట్రంలో దురదృష్టకర పాలనను చూశామని ప్రజా సమస్యలను ప్రస్తావించిన వారిపై దాడులకు దిగారని కొల్లు రవీంద్ర విమర్శించారు. విధ్యంసంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. ప్రజా సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో దశల వారీ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కూటమి పాలనలో రాష్ట్రం ప్రగతి బాటలో పయనిస్తోందని గుడివాడఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రాధాన్యత ప్రకారం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.

జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేసి, అప్పుల పాలు చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గంలో ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. సీఎం చంద్రబాబు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కబెడుతూనే సంక్షేమాన్ని, ప్రగతిని అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని నిమ్మల గుర్తుచేశారు. నూజివీడు మండలం పల్లెర్లమూడిలో మంత్రి కొలుసు పార్థసారథి పర్యటించారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమ ఫలాల గురించి ప్రజలకు వివరించారు.

ఉమ్మడి విజయనగరం జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గంట్యాడ మండలం జగ్గాపురంలో పర్యటించారు. ఏడాది పాలనలో సంక్షేమాన్ని కొనసాగిస్తూ రాష్ట్రంతోపాటు ఉత్తరాంధ్ర అభివృద్ధికి బాటలు వేశామన్నారు. సాలూరు నియోజకర్గంలో మంత్రి సంధ్యారాణి వర్షంలో సైతం ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి ఏడాది పాలన గురించి వివరించారు. రాజాంలో ఎమ్మెల్యే కొండ్రు మురళీ, విజయనగరంలో ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, పార్వతీపురం ఎమ్మెల్యే విజయచంద్ర, కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి నియోజకవర్గాల్లో ఇంటింటికి తిరుగుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అధోగతి కూటమి రాకతో ప్రగతి బాట...

**•ప్రజల మద్దతుతోనే ప్రజాస్వామ్యం బలపడుతుంది : ఎమ్మెల్యే కోళ్ల**



కొత్తవలస (చైతన్యరథం): కొత్తవలస మండలం బలిగొట్టం గ్రామంలో సుపరిపాలనకు తొలిఏడాది సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి మాట్లాడుతూ... "ఏడాది పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో సంక్షేమం, అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ ముందుకెళ్తుందని, ఒక్క శృంగవరపుకోట నియోజకవర్గంలోనే దాదాపు 135 కోట్ల రూపాయలకు పైగా అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించామన్నారు. సుపరిపాలనలో భాగంగా ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు గొరపల్లి రాము, ఉపాధ్యక్షులు యల్లపు సూరిబాబు, ప్రధాన కార్యదర్శి కనకాల శివ, మాజీ జేడ్పిటీసీ కోళ్ల శ్రీను, బొబ్బిలి అప్పారావు మాస్టర్, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ రత్నాజీ, బంగారు రమేష్, మాజీ సర్పంచ్ కోరుపోలు అప్పారావు, నక్కరాజు చిన రాము, మాజీ సర్పంచ్ బొబ్బిలి రమణ, తెలుగుయువత విరోతు శివాజీ, కర్రీ చిన్న, యూనిట్ ఇన్‌ఛార్జ్ గొంప దుర్గా ఉమేష్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో ప్రజా అభిప్రాయ సేకరణ



నర్సీపట్నం (చైతన్యరథం): సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం బుధవారం టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వర్షాన్ని లెక్కచేయకుండా ఇంటింటికి వెళ్లి, ప్రజలకు "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమాన్ని వివరించారు. పథకాలు అమలుపై ముద్రించిన కరపత్రాలను అందజేశారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, వారి సమస్యలపై సమాచారాన్ని సేకరించారు. ఈ సందర్భంగా చింతకాయల పద్మావతి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వ తొలి సంవత్సరానికి ప్రజలు మంచి స్పందన వస్తుందన్నారు. ప్రస్తుతం అమలౌతున్న సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా, "తల్లికి వందనం" ద్వారా అర్హత ఉన్న ప్రతి తల్లి బ్యాంక్ ఖాతాల్లో పిల్లల సంఖ్యను అనుసరించి నిధులు జమవుతున్నాయని పేర్కొన్నారు. అలాగే, దీపం పథకం, డీఎస్సీ ద్వారా యువతకు ఉద్యోగాలు, ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, త్వరలోనే రైతు భరోసా నిధులు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. అన్న క్యాంటీన్ల స్థాపన, 4000 రూపాయల పింఛన్ పంపిణీ కూడా జరుగుతోందని పేర్కొన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీలో గతంలో సమస్యల సమయంలో రూ.21 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ, స్మశానాల అభివృద్ధి చేపట్టామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొరుప్రోలు శ్రీను, వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీలో చేరిన బూర్జ వైసీపీ నాయకులు

పార్వతీపురం (చైతన్యరథం): సీతానగరం మండలం బూర్జ గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం మధ్యాహ్నం ఆ గ్రామానికి చెందిన సుమారు 70 కుటుంబాలు వైసీపీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరగా, ఎమ్మెల్యే వారికి టిడిపి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయ్‌చంద్ర మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పెద్దఎత్తున ఇతర పార్టీల నాయకులు కార్యకర్తలు టీడీపీలో చేరుతున్నారని వెల్లడించారు. అభివృద్ధిని ఆకాంక్షించే నాయకులు ఎవరైనా టీడీపీలో చేరితే స్వాగతిస్తామని ఆయన తెలిపారు. పార్టీలో చేరిన నాయకులకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## కూటమి పాలనలో ప్రశాతంగా సాగుతున్న ప్రజా జీవనం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయంత్రం రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్థానిక 38వ డివిజన్‌లో పర్యటించారు. డివిజన్‌లోని ఇంటింటికీ వెళ్లి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికుల వివరాలు అడిగి తెలుసుకుని పై టీడీపీ యాప్‌లో అప్‌లోడ్ చేసి వారితో సెల్ఫీ దిగారు. కరపత్రాలు అందచేసి ప్రభుత్వం అమలు చేస్తున్న, అమలు చేయబోయే పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలు చాలా ప్రశాంతంగా ఉన్నారని, సత్వరం సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. ప్రజలకు ఏం కావాలో వారి ఆలోచనలకు తగ్గట్టుగా పనులు చేయడం జరుగుతోందన్నారు. అర్హులకు సమయానికి ఎన్టీఆర్ భరోసా అందుతోందని, ఇటీవల విద్యార్థులకు తల్లికి వందనం డబ్బులు అందాయని, త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం కాబోతోందన్నారు. వీటితో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు త్వరలో ప్రారంభమవుతాయన్నారు. డివిజన్ ఇన్‌ఛార్జ్ బుడ్డిగ రవి, నాయకులు బుడ్డిగ గోపాలకృష్ణ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు- ఇది ప్రజా విజయం

**●ప్రతిపక్ష హోదా లేని వారూ ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నారు**

**●ఇంటింట ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్**



రామచంద్రపురం (చైతన్యరథం): సుపరిపాలనలో తొలి అడుగు విజయం రాష్ట్ర ప్రజలకు అంకితమని, వారి సంక్షేమమే ధ్యేయంగా భవిష్యత్తు పాలన ఉంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జూలై 2వ తేదీ నుంచి ప్రారంభమైన “సుపరిపాలనలో తొలి అడుగు” ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురంలోని 1,2,3 వార్డుల్లో ప్రచారం ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి ఏడాదిలో కూటమి పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు వివరించారు. అలాగే ప్రజాభిప్రాయాలు సేకరించి పై టీడీపీ యాప్‌లో పొందుపరిచారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ... గత ఏడాది కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిందని, కరపత్రాలు పంచుతూ వివరించారు. 2014 - 2019లో అభివృద్ధి, సంక్షేమం రెండూ చేసినా, ప్రజలకు సరిగా చెప్పలేకపోయిన కారణంగా 2019లో పార్టీకి నష్టం కలిగిందని గుర్తుచేశారు. ఈసారి అలాంటి పొరపాటు జరగకూడదని, చేసిన ప్రతి మంచి పనిని ప్రజల్లోకి తీసుకెళ్ళ న్నామన్నారు. వైసీపీ హయంలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిందని, కానీ ఇప్పుడు పారిశ్రామిక వేత్తలు తిరిగి విశ్వాసంతో నవ్యాంధ్రలో రూ.9.34 లక్షల కోట్లతో పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నారని తెలిపారు. వీటి ద్వారా 8.5 లక్షల ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందన్నారు. గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రావడం కూటమి ప్రభుత్వ ఘనత అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే అతిపెద్ద స్థాయిలో 64 లక్షల మందికి పింఛన్లు అందిస్తుండగా, ఇందుకు ఏడాదికి రూ.34 వేల కోట్లు ఖర్చువుతున్నట్లు చెప్పారు.

**సూపర్ 6 హామీలలో భాగంగా**

తల్లికి వందనం పథకం కింద 67.27 లక్షల విద్యార్థులకు నగదు జమ చేశామని, దీపం -2 కింద ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు 15 నుంచి మహిళలకు అమలు, డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, అన్నదాత సుఖీభవ, మత్స్యకార భరోసాకు రూ.250 కోట్లు, 204 అన్నా క్యాంటీన్లు ద్వారా రూ.5కే నాణ్యమైన భోజనం, అర్చకులకు, నాయీ బ్రాహ్మణులకు, పాస్టర్లకు, ఇమామ్ మౌజన్లకు గౌరవ వేతనాలు అందిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. అలాగే పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణం, ల్యాండ్ టైటిలింగ్ యాక్టర్ రద్దు, 77 ప్రాజెక్టుల పథకాల పునరుద్ధరణ వంటి అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రతిపక్ష హోదా లేని పార్టీలు కూటమి ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తూ, కుల, మతాల పేరిట రెచ్చగొడుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వమని, జరుగుతున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లి వారి దీవెనలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు కాకినాడ రామారావు, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, గరికపాటి సూర్యనారాయణ, నియోజకవర్గ, మండల కన్వీనర్లు, యూనిట్, బూత్ కన్వీనర్లు, అనుబంధ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానంతో నేరాలు కట్టడి



తుని (చైతన్యరథం): నేరాల నియంత్రణకు సాంకేతిక పరిజ్ఞానంతో గట్టి చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. కాకినాడ జిల్లా తునిలో జైళ్ల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్, ఆధునికీకరించిన ఉప కారాగారాన్ని ఎమ్మెల్యే యనమల దివ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. జైళ్లలో గత ఐదేళ్లుగా కనీసం సీసీ కెమెరాలు కూడా పని చేయని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి దాదాపు లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. విజయవాడ కమిషనరేట్ పరిధిలో 7500 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు, రాజకీయాలకు సంబంధం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి అనుగుణంగా పని చేయాలని, రాజకీయ నాయకులకు అనుగుణంగా పని చేస్తే ఇబ్బందులు వస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## వైసీపీ నేతలకు కళ్ళు కనిపించడం లేదేమో

**●సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో వైసీపీ నేతలపై ఎమ్మెల్యే వేగుళ్ళ మండిపాటు**



మండపేట (చైతన్యరథం): ఎన్నికలప్పుడు ఇచ్చిన ఆరు వాగ్దానాలకు గానూ ఇప్పటికే మూడు అమలు చేశాం, ఆగస్టు నెలలోగా మరో రెండు అమలు చేయనున్నాం, అయినా సరే వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. బహుశా వారికి కళ్ళు కనిపించడం లేదేమో అంటూ మండిపడ్డారు రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా తొలుత రాయవరం మండలం, నదురుబాద గ్రామం నుండి ఉదయం ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టి నదురుబాద అనంతరం వి.సావరం గ్రామాలలో ఎమ్మెల్యే వేగుళ్ళ ఇంటింటికీ పర్యటించారు. అనంతరం మధ్యాహ్నం మండపేట 9వ వార్డులో ఎమ్మెల్యే వేగుళ్ళ పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి పథకాలు అన్ని అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తెలియజేయాలని ప్రజలను కోరారు. ప్రజలు చెప్పిన సమస్యలను ప్రభుత్వం రూపొందించిన యాప్‌లో నమోదు చేశారు. అనంతరం వేగుళ్ళ మాట్లాడుతూ... గత వైసీపీ పాలనకు ఇప్పటి కూటమి ప్రభుత్వానికి ఎంతో వ్యత్యాసం ఉందన్నారు. గత ప్రభుత్వం విధ్వంసంతో పాలన సాగిస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వం సుపరిపాలనే ధ్యేయంగా పాలన సాగిస్తుందన్నారు. ఇప్పటికే పాత పింఛను కాకుండా వృద్ధులకు వెయ్యి రూపాయలు, వికలాంగులకు 3000 రూపాయలు పెంచి అందివ్వడం జరిగిందన్నారు. అలాగే తల్లికి వందనం పథకంలో భాగంగా ఎంత మంది పిల్లలు ఉంటే అంతమంది 15000 చొప్పున అందివ్వడం జరిగిందన్నారు. దీపం పథకంలో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్‌లను అందించామన్నారు. అలాగే యువతకు 20 లక్షల ఉద్యోగాల్లో భాగంగ ఇప్పటికే 5 లక్షల ఉద్యోగాలు కల్పించడం జరిగిందని, మరో నాలుగున్నర లక్షల ఉద్యోగాలు కల్పించే విధంగా ఇప్పటికే పరిశ్రమలు సిద్ధంగా ఉన్నాయన్నారు. రాబోయే రోజుల్లో మిగతా లక్ష్యాలను సాధిస్తామన్నారు. రైతు సంక్షేమం పథకాన్ని ఈ నెలలోనే అమలు చేయనుండగా, ఆగస్టు నెలలో ఉచిత ఆర్టీసీ ప్రయాణం అమలు కానుందన్నారు. కేవలం ప్రతీ మహిళకు 1500 రూపాయలు ఇవ్వాల్సిన పథకం ఒక్కటే పెండింగ్‌లో ఉందన్నారు. అది కూడా జగన్ దుర్మార్గంగా చేసిన లక్షల కోట్ల అప్పులే కారణమన్నారు.

## వినుకొండలో తొలి అడుగు ఇంటింటికి ప్రచారం

**● పాల్గొన్న ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు**



వినుకొండ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏడాది కాలంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా అద్భుతమైన సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. “సుపరిపాలనలో తొలిఅడుగు” ఇంటింటికి ప్రచారం కార్యక్రమంలో బుధవారం శావల్యాపురం మండలం కారుమంచి గ్రామంలో జీవీ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యమని ఆయన వివరించారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, మానుకొండ శివప్రసాద్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెదకూరపాడులో తొలి అడుగు కార్యక్రమం... పాల్గొన్న భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు (చైతన్యరథం): అమరావతి మండలం, దిగుడు గ్రామంలో జరిగిన సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. ఏడాది కూటమి ప్రభుత్వం పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక కారణాలతో ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను తెలుసుకుని పథకాలు అందని వారి వివరాలను పై టీడీపీ యాప్‌లో నమోదు చేయించారు. రానున్న నాలుగు సంవత్సరాల్లో కూటమి ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు.



జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట) చైతన్యరథం

## ఇంటింటికి వెళ్లి ప్రజాభిప్రాయ సేకరణ చేసిన ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు



విజయవాడ (చైతన్యరథం): సుపరిపాలనలో తొలిఅడుగు పేరుతో ఇంటింటికీ వెళ్లి ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుని స్థానికంగా ఉన్న డ్రైనేజి, ఇతర సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు. బుధవారం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "సుపరిపాలనలో – తొలి అడుగు" కార్యక్రమం 27వ డివిజన్ దుర్గాపురం సాంబమూర్తి రోడ్, రజక కళ్యాణ మండపం ఎదురుగా ఉన్న రజిక వీధి నుండి బూత్ నెంబర్ 212, 213 నందు మరియు 62వ డివిజన్ 62వ బూత్ నందు ఇంటింటికి తెలుగుదేశం అవగాహన సదస్సు కార్యక్రమంలో బొండా ఉమామహేశ్వరరావు స్థానిక నేతలతో కలిసి పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ ఏడాది పరిపాలన గురించి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ... నాలుగోవసారి ముఖ్యమంత్రిగా తొలిఏడాది పూర్తి చేసుకున్న చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నారన్నారు కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజలకు వివరించేలా రాష్ట్ర వ్యాప్తంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, ప్రజలకు చేసిన మేలు చేయబోయే పనులు ప్రజలకు వివరించి వారి ప్రజావిశ్వాసం పొందేలా కార్యాచరణ రూపొందించుకుంటు తెలుగుదేశం పార్టీ కుటుంబ సాధికార సారధుల నుండి రాష్ట్ర స్థాయి నాయకులు వరకు ప్రతి ఒక్కరూ ప్రజల ఇంటి వద్దకే వెళ్లి ప్రజల నుండి అభిప్రాయాలను రాష్ట్ర కార్యాలయానికి పంపిస్తున్నామని తెలిపారు.

## ఏడాది పాలనలో అభివృద్ధి, 140 సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే



జగ్గయ్యపేట (చైతన్యరథం): సుపరిపాలనలో తొలిఅడుగు డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా బుధవారం జగ్గయ్యపేట మండలం, తిరుమలగిరి గ్రామంలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ పరిశీలకులు దొంతు చిన్న ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొఠారు సత్యనారాయణ ప్రసాద్, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, తిరుమలగిరి దేవస్థాన మాజీ చైర్మన్ దర్శి విజయ నరసింహారావు, దేవస్థాన మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్ పసుపులేటి శ్రీనివాసరావు, క్లస్టర్ అడుసుమల్లి ప్రభాకర్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండు కిషోర్, గుమ్మ మధు, గుమ్మ వెంకటేష్, కాశినీడి బుజ్జిబాబు, యామర్తి బోస్ యాదవ్, ఇమ్మడి వెంకటేశ్వరరావు, గుడారు నాగర్జున, కరిసే సాలమన్ రాజు, కరిసే రవి, బొప్పాల మనోజ్, ఎనికె గోపి, ఆళ్లూరి రమణ తదితరులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లి పట్టణంలో ఇంటింటికి ఎమ్మెల్యే కన్నా



సుపరిపాలనకు తొలి అడుగులో భాగంగా బుధవారం సత్తెనపల్లి పట్టణంలోని 11వ వార్డులో ఇంటింటికి క్యాంపెయిన్‌లో నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణతో కలిసి ప్రజల వద్దకు వెళ్లి ఏడాది కూటమి పాలనలో ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు... చేయబోతున్న మంచిని వివరించారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంపిణీ చేశారు.

## కూటమి రాకతో రాష్ట్రం ప్రగతి బాట: వెనిగండ్ల రాము

**●ఇంటింటికి తిరుగుతూ... ఏడాది పాలనలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే**



గుడివాడ (చైతన్యరథం): వైసీపీ అయిదేళ్ల పాలనలో అధోగతి పాలైన రాష్ట్రం.. కూటమి పాలనతో తిరిగి ప్రగతి బాట పట్టిందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ పట్టణంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాము బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలతో కలిసి పట్టణంలోని మూడో వార్డులో ఎమ్మెల్యే రాము విస్తృతంగా పర్యటించారు. వార్డులో ఇంటింటికి తిరుగుతూ ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ, ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను ప్రజలకు అందచేశారు. తమ ఇళ్లకు వస్తున్న ఎమ్మెల్యే రాము టిడిపి నేతలకు, వీధి వీధిన మహిళలు, ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.... ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు.... నియోజకవర్గ వ్యాప్తంగా నెల రోజులపాటు సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలోనే ప్రజల మన్ననలను చూరగొందని అన్నారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం పింఛన్ల పెంపు, అన్నక్యాంటీన్ల పునరుద్ధరణ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం తదితర పథకా లను అమలు చేసిందన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకు ఏమీ చేయలేదన్నారు. ఏడాదికాలంగా నియోజకవర్గంలోని గ్రామాల్లో, వార్డుల్లో డ్రైన్లు, తాగునీటి సమస్యను మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్నామన్నారు.ప్రజల నుండి వచ్చిన సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో దశల వారీ పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు.

## కష్టాల్లో ఉన్న ప్రజల్ని ముఖ్యమంత్రి ఏడాదిలోనే గట్టెక్కించారు

**● ప్రజల సంతోషాన్ని జీర్ణించుకోలేకే దుష్ప్రచారం చేస్తున్నారు : ప్రత్తిపాటి పుల్లారావు**




చిలకలూరిపేట (చైతన్యరథం): కష్టాల్లో ఉన్న రాష్ట్రాన్ని, కన్నీళ్లపాలైన ప్రజల్ని సంవత్సరంలోనే చంద్రబాబునాయుడు గట్టెక్కించారని, దేశంలో ఏ రాష్ట్రం అమలుచేయని విధంగా పలు సంక్షేమ పథకాలు అమలుచేస్తూనే, రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి శ్రమిస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సుపరిపాలనలో తొలిఅడుగు... ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ప్రత్తిపాటి బుధవారం పట్టణంలోని పలువార్డుల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడి, ప్రభుత్వ పనితీరుపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.

**తల్లికి వందనంతో ప్రభుత్వం చరిత్ర సృష్టించింది..**

తల్లికి వందనం పథకంతో బిడ్డల చదువులకు కూటమిప్రభుత్వం ఎనలేని భరోసా కల్పించి చరిత్ర సృష్టించిందన్న ప్రత్తిపాటి... త్వరలోనే అన్నదాతా సుఖీభవ పథకంలో భాగంగా ప్రతి రైతుకు దశలవారీగా రూ.20వేలు అందచేయనుందన్నారు. దీపం-2పథకంలో భాగంగా సంవత్సరానికి 3 ఉచిత సిలిండర్లు అందిస్తూ, వాటికి సంబంధించిన నగదును ఒకేసారి మహిళల ఖాతాల్లో వేస్తోందన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు.. మెగాడీఎస్సీ అమలు.. ప్రతినెలా ఒకటో తేదీనే ఠంఛన్‌గా సామాజిక పింఛన్ల పంపిణీ.. జీతభత్యాల చెల్లింపు.. ఆహారభద్రతలో భాగంగా అన్నాక్యాంటీన్ల ఏర్పాటుతో కూటమి ప్రభుత్వం ప్రజల హృదయాలు గెలిచిందని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్ని మంచి వ్యక్తిత్వ వికాసకేంద్రాలుగా తీర్చిదిద్దుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేదిశగా విద్యాశాఖమంత్రి లోకేశ్ పలు నిర్ణయాలు అమలుచేస్తున్నారని ప్రత్తిపాటి తెలియచేశారు. పెట్టుబడుల ఆకర్షణతో పాటు.. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు కృషిచేస్తున్నారని, ఇప్పటికే ఆ దిశగా రాష్ట్రానికి 9.50లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించారని ప్రత్తిపాటి తెలిపారు.

**మంచి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసే వారిని ప్రజలు తరిమికొట్టాలి...**

పనిచేసే ప్రభుత్వ పనితీరు ఎలా ఉంటుందో ప్రజలు గమనించాలని, పనిగట్టుకొని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నవారిని తరిమికొట్టాలని ప్రత్తిపాటి ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలకు మంచిచేయడాన్ని జీర్ణించుకోలేకనే రౌడీరాజకీయాలు చేస్తూ, సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటివారిని ప్రజలు శాశ్వతంగా రాష్ట్రం నుంచి బహిష్కరించాలని ప్రత్తిపాటి సూచించారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): ప్రజా సంక్షేమం లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ తెలిపారు. నియోజకవర్గం కేంద్రమైన గన్నవరం గౌడపేటలో బుధవారం ఉదయం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌడపేటలో పర్యటించిన యార్లగడ్డ ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సంవత్సర కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్రంలో అధ్వాన్నంగా ఉన్న రహదారులపై గుంటలు పుడ్చే కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఈ సంవత్సరకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ.12 వేల కోట్లు ఖర్చు చేసి 20వేల కిలోమీటర్ల రోడ్లను బాగు చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన చెత్త పన్నును రద్దుచేసి ప్రజలకు పోరాట కలిగించిన సంగతి గుర్తు చేశారు. 8.50 లక్షల మంది రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ. 13.5 వేల కోట్లు చెల్లించామన్నారు. రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకాన్ని ఈ నెలలోనే అమలు చేస్తామన్నారు. వచ్చే నెల నుంచి రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ముందుగా పాత గన్నవరంలోని శ్రీలక్ష్మి తిరుపతమ్మ ఆలయంలో యార్లగడ్డ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# రాష్ట్రంలో సందడిగా 'సుపరిపాలనలో తొలి అడుగు'

ఏపీ ప్రభుత్వం చేపట్టిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం సందడిగా సాగుతోంది. టీడీపీ ప్రజాప్రతినిధులు ఊరూ వాడా తిరుగుతూ.. కూటమి ఏడాది ప్రగతిపై ప్రజలకు వివరిస్తున్నారు. పలు జిల్లాల్లో మంత్రులు ఇంటింటికీ తిరుగుతూ.. అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ ఫలాల గురించి ప్రజలకు వివరించారు. ప్రభుత్వ కార్యక్రమాలు వివరించి, ఏడాదిలో ఏం చేశారో, భవిష్యత్తులో ఏం చేస్తారో అనే అంశాలను ప్రజలకు వివరించారు. ప్రజాప్రతినిధులు కరపత్రాలు పంచుతూ ఇంటింటికి తిరిగారు, సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని నేతలు పేర్కొన్నారు. ఒకటో తారీఖు వస్తే గ్రామాల్లో పండుగ వాతావరణం ఉందన్న నేతలు దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా రూ.4000 పింఛన్ ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే డబుల్ సంక్షేమాన్ని ఇచ్చిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ఉద్ఘాటించారు. ఏ ప్రభుత్వం ఉంటే తమకు మంచి జరుగుతుందో ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. కూటమి పాలన రాకతో రాష్ట్రంలో ప్రశాంతి నెలకొందని, ఓటమిని జీర్ణించుకోలేని వైసీపీ నాయకులు ఫేక్ ప్రచారంతో కూటమిపై విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని నేతలు మండిపడ్డారు.


తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ లావు, ఎమ్మెల్యే యరపతినేని


అనపర్తిలో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం


ఎన్టీఆర్ జిల్లా కొండపల్లిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న నేతలు


గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో కార్యక్రమం


తిరువూరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న పార్టీ శ్రేణులు


విజయవాడ పట్టణంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎంపీ కేశినేని శివనాథ్


పాణ్యంలో ప్రజలతో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే గౌరుచరితరెడ్డి


ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్


ఏడాది పరిపాలనలో చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్న ఎంపీ బైరెడ్డి శబరి


చీరాలలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య


తొలి అడుగు విజయాలపై రంపచోడవరంలో ప్రజలకు ఎమ్మెల్యే శిరీషదేవి అవగాహన


జగ్గంపేటలో తొలి అడుగు కార్యక్రమం సందర్భంగా ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న జ్యోతుల నవీన్


కాకినాడ రూరల్ లో ప్రచార కార్యక్రమం చేపట్టిన పిల్లి అనంతలక్ష్మి దంపతులు, పార్టీ శ్రేణులు


పిఠాపురం గొల్లప్రోలులో ఇంటింటి ప్రచారం చేపట్టిన టీడీపీ నేత వర్మ


పెద్దాపురంలో రోడ్‌షో నిర్వహించిన ఎంపీ సానా సతీష్, ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప


తునిలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యనమల దివ్య


పులివెందులలో ప్రభుత్వ పథకాల అమలు గురించి ప్రజలకు తెలియజేస్తున్న బీటెక్ రవి


మార్కాపురంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి


నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ


శ్రీశైలంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ప్రచారం

















# తొలి ఏడాది కూటమి సుపరిపాలన అద్భుతం

**- అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో అందిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు**

**- మహిళలకు, రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన రాష్ట్ర మంత్రి నారాయణ**

నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 13 వ డివిజన్ యలమవారిదిన్నె నుంచి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ గారు చేపట్టారు. డివిజన్లోని ఇంటింటికీ వెళ్లి ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని మంత్రి ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాన్ని ప్రతీ ఇంటి సభ్యునికి అందజేశారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అందిస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మంత్రి నారాయణ ప్రజలను కోరారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా డివిజన్ కు విచ్చేసిన మంత్రి నారాయణకు స్థానికులు అడుగడుగునా నీరాజనాలు పలికారు. అందర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ... ప్రభుత్వ పథకాలను వివరిస్తూ... కరపత్రాలు అందజేస్తూ... మంత్రి నారాయణ ముందు కదిలారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంతో పండుగ వాతావరణం కనిపించిందన్నారు. 13వ డివిజన్ లోని ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాల గురించి వివరించే క్రమంలో ప్రజలు చూపుతున్న ఆదరణ మరువలేనిదని తెలియజేశారు. ప్రతీ ఇంటికి మూడు, నాలుగు ప్రభుత్వ పథకాలు చేరాయని సంతోషం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ తొలి ఏడాది పాలనలో ప్రజలంతా చాలా సంతోషంగా ఉన్నారన్నారు. ఇదే క్రమంలో ప్రజల వద్ద నుంచి ఏవైనా సమస్యలు ఉంటే కూడా అడిగి తెలుసుకుంటున్నామని చెప్పారు. అవకాశం ఉన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించామన్నారు. గత ప్రభుత్వానికి మా ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు తెలుసుకొన్నారని తెలిపారు. ఏడాదిగా రాష్ట్రం చాలా ప్రశాంతంగా ఉందని ప్రజలు చెబుతున్నారన్నారు. ఇళ్ళు చుట్టుముట్టడాలు, గోడలుదూకి వెళ్ళి అరెస్టులు చేసే పరిస్థితి ఇప్పుడు లేదని ప్రజలే అంటున్నారని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల అప్పుల ఊబి కూరుకుపోయామని, సీఎం చంద్రబాబు చొరవతో బయటపడుతోందన్నారు. ఆర్థిక పరిస్థితిని చక్కబెడుతూ పథకాలను సీఎం



చంద్రబాబు అమలు చేస్తున్నారని తెలియజేశారు. తల్లికి వందనం నిధులు అకౌంట్‌లలో పడ్డాయన్నారు. మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ హామీ నెరవేర్చారని చెప్పారు. అన్నా క్యాంటీన్లు పునరుద్ధరించారని హర్షం వ్యక్తం చేశారు. మాటప్రకారం పెన్షన్ 4 వేల రూపాయలకు పెంచి ఇస్తున్నామని తెలిపారు. అతి త్వరలో మహిళలకు ఉచిత బస్సు ఆగస్ట్ నుంచి అమలు చేయబోతున్నారని చెప్పారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు మూడు విడతల్లో 20 వేలు ఇవ్వబోతున్నారన్నారు. పేదల అభ్యున్నతి కోసం పీ4 కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేపట్టారని మంత్రి తెలియజేశారు. సీఎం పిలుపుతో మార్గదర్శకులు ముందుకొస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలు ఓపిక పడితే మానిఫెస్టో హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జెడ్పిటిసీ విజేతా రెడ్డి, డివిజన్ నాయకులు కాయల తిరుపతి, ఊటుకూరు చంద్ర, కాయల ప్రసాద్, కాయల కృష్ణ పాల్గొన్నారు.

### పలమనేరులో

వి.కోట మండలం కొంగాటం పంచాయతీలోని పడిగల కుప్పం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి కార్యక్రమాన్ని ప్రారంభించిన పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి గారు.... ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు ఆయన వివరించారు.

# చరిత్ర సృష్టించనున్న ఏపీ

సర్వేపల్లి, (చైతన్యరథం): సుపరిపాలనలో తొలి అడుగు...ఇంటింటికీ తెలుగుదేశం మనుబోలు మండలం కొమ్మలపూడిలోఎమ్మెల్యే సోమిరెడ్డి



చంద్రమోహన్‌రెడ్డి ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో అమలు చేసిన పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. ఆయన వెంట కుమారుడు రాజగోపాల్ రెడ్డి, శృతి పాల్గొన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాల అమలుపై ప్రజలను సోమిరెడ్డి ఆరా తీశారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబు సారథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ఏపీ కొత్త చరిత్ర సృష్టిస్తుందన్నారు.





















# రాష్ట్రంలో వ్యవస్థలను సర్వనాశనం చేసిన వైసీపీ!

**నిప్పులు చెరిగిన ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్**

అద్దంకి, ( నేడు జరిగిన అద్దంకి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొత్తగా కొలువు తీరిన ఛైర్మన్, వైస్ ఛైర్మన్, కమిటీ సభ్యులకు మంత్రి గొట్టిపాటి అభినందనలు తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం 2014లో ఏర్పడిన అద్దంకి మార్కెటింగ్ కమిటి పని తీరును మంత్రి గొట్టిపాటి కొనియాడారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా వ్యవసాయ ఉత్పత్తులు అమ్ముకునేలా రైతులకు గత మార్కెటింగ్ కమిటీ సౌకర్యాలు కల్పించిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 220 పైగా వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉంటే రైతులు పండించిన కూరగాయలను, పంటను దళారుల ప్రమేయం లేకుండా నేరుగా అమ్ముకునే సౌకర్యం కల్పించామని అన్నారు. రైతులు పండించిన పంటను అమ్ముకునేందుకు వస్తే వారి నుంచి కూడా అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు తెలిపారు. కొత్తగా కొలువు తీరిన కమిటీ రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు సాగాలని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆకాంక్షించారు. వైసీపీ ప్రభుత్వం అన్నీ వ్యవస్థలను సర్వనాశనం చేసినట్లే మార్కెటింగ్ యార్డులను కూడా నాశనం చేసిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయాన్ని కొత్త పుంతలు తొక్కిస్తుందని తెలిపారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగాన్ని పరిచయం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం ప్రతి మండలానికి రెండు డ్రోన్లను కేటాయించినట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఇందులో భాగంగానే తాను మంత్రిగా బాధ్యతలు చేపట్టేటప్పుడు తొలి సంతకం రైతులకు 45 వేలు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు పైనే చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కొరిశపాడు మండలం పి. గుడిపాడు గ్రామంలో ఉద్యానవన పంటలను మంత్రి నారా లోకేశ్ కూడా పరిశీలించారనితెలిపారు. ఉద్యానవన పంటలకు పెద్ద ఎత్తున సబ్సిడీ ఇచ్చి కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని చెప్పారు. అయితే నేడు ఉద్యానవన పంటలకు



నిలయమైన పి. గుడిపాడు గ్రామానికి చెందిన వ్యక్తి ఛైర్మన్ కావడం సంతోషమని అన్నారు. త్వరలోనే పి గుడిపాడు గ్రామంలో వ్యవసాయ మార్కెట్ యార్డు ఏర్పాటు చేస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. అద్దంకి ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందేలా ఓవర్ ట్యాంకుల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా చెప్పారు.

















రతనాల సీమ పసుపు రంగు పరుచుకుంది. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలేసింది. అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత లోకేష్ ఇచ్చిన పిలుపును ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, మంత్రులు, మాజీమంత్రులు రాయలసీమ వ్యాప్తంగా మారు .. మోగించారు. ఇంటింటికీ వెళ్ళారు. ప్రతి ఒక్కరినీ కలిశారు. అధినేత, యువ నేతలు ఆపన్నులను కలుపుగోలుగా కలిసిపోయి ఆప్యాయంగా పలుకరిస్తున్న తీరును స్ఫూర్తిగా తీసుకున్నారు. శ్రేణులంతా ప్రజలతో మమేకమైపోయారు. దీనితో కరవు సీమ పులకరించిపోయింది. జనత పరవశించింది. పండుగ వాతావరణంతో కళకళలాడింది, కదిరి, అనంతపురం, హిందూపురం, కళ్యాణ దుర్గం, రాయదుర్గం, గుంతకల్లు, ధర్మవరం, కడప, కర్నూలు, నంద్యాల, ఆళ్లగడ్డ, మడకశిర, పులివెందుల, శింగనమల, శ్రీశైలం, రాప్తాడు, ఇలా సీమ ప్రాంతాలన్నీ టీడీపీ శ్రేణుల సందడితో రోజంతా ఆహ్లాదం వాతావరణం సంతరించుకుంది.

# చంద్రబాబు పాలనలో సీమ సుభిక్షం

## కలియుగ శిశుపాలుడు జగన్ ..ఇది జనం చెబుతున్న నిజం... సుపరిపాలనకు తొలి అడుగులో మంత్రి సవిత





గోరంట్ల, (చైతన్యరథం): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని గోరంట్ల మండలం వానవోలు పంచాయతీ కొలింపల్లి గ్రామంలో మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి మీకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని నివాసితులను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను అప్పటికప్పుడు అధికారుల సమక్షంలో పరిష్కరించారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రాష్ట్రానికి ఏం చేశారు అనే విషయాలను, భవిష్యత్తులో ఏమేమి చేస్తారో కూడా వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏడాది కాలంగా ప్రభుత్వం ఎన్నో మంచి పనులు చేసిందన్నారు. గత వైసీపీ హయంలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిందన్నారు. ఆ సంక్షోభం నుండి బయట పడి ఒక పక్క అభివృద్ధితో మరోపక్క సంక్షేమంలో సైతం దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా 64 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామన్నారు. ఇందుకు ఏడాదికి 34వేల కోట్లు అవుతుందన్నారు. సూపర్ సిక్స్ హామీలలో భాగంగా తల్లికి వందనం కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు ఇప్పటికే నగదు జమ చేశామన్నారు .దీపం-2 పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాము. 16,347 ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ ప్రక్రియ తుది అంకానికి చేరింది. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని ఈ నెలలో అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు నగదు చేస్తామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 204 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి, రూ.5లకే పేదల ఆకలి తీరుస్తున్నామని తెలిపారు. జగన్ కలియుగ శిశు పాలుడని తప్పు మీద తప్పులు చేసుకుంటూ వెళు తున్నాడన్నారు. ప్రజా సమస్యలపై గతంలో వైసీపీ ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లిన పాపాన పోలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సీఎంతో, ఉప ముఖ్యమంత్రి మంత్రులు, ఎమ్మెల్యేలు ఇల్లు ఇల్లు తిరుగుతున్నారు. 11 సీట్లకు ప్రజలు పరిమితం చేసిన ప్రజలతో ఎలా మలుసుకోవాలో ఇప్పటికీ జగన్‌కు తెలియదన్నారు. జగన్ ఐదేళ్లలో చేసింది దాచుకోవడం, దోచుకోవడమే తెలిపారు.. కూటమి పాలనలో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటీ నెరవేరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జులు, భూత్ ఇన్చార్జులు, కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

### గుమ్మగట్టలో...

సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గుమ్మఘట్ట మండలం, కెపి కుంట గ్రామంలో రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు విస్తృతంగా పర్యటించిన

### శింగనమలలో...

శింగనమల, (చైతన్యరథం): గార్లదిన్నె మండల కేంద్రంలో నిర్వహించిన "సుపరిపాలన లో తొలి అడుగు....ఇంటింటికీ టీడీపీ" కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, అనంతపురం జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్‌తో కలిసి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. "సుపరిపాలనలో తొలి అడుగు ....ఇంటింటికీ టీడీపీ" కార్యక్రమంలో ఏడాదిగా అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. అనంతరం రచ్చకట్ట సమావేశం ఏర్పాటు చేసి ప్రజల నుంచి నేరుగా పలు సమస్యలపై అర్జీలను స్వీకరించారు.

### ఆళ్లగడ్డలో..

సుపరిపాలనలో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా ప్రభుత్వం చేసిన పథకాల గురించి అహోబిలంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు వివరించారు.

### ధర్మవరంలో

ధర్మవరం నియోజకవర్గానికి సంబంధించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని పట్టణంలోని 17వ వార్డులో పరిటాల శ్రీరామ్ లాంఛనంగా ప్రారంభించారు. స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి శ్రీరామ్ ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్ని, అభివృద్ధి కార్యక్రమాల్ని వివరించారు. అలాగే ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. కొన్ని చోట్ల సంక్షేమ పథకాలు అందలేదని చెప్పగా.. ఆసమస్యలను రాసుకున్నారు. మరికొన్ని చోట్ల సమస్యల్ని కూడా శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఏడాది పాలనపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని ఈ సందర్భంగా శ్రీరామ్ అన్నారు.

### అనంతలో...

ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్రంలో జగన్ రెడ్డి వినాశనం సృష్టించారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వైసీపీ పాలనపై విరుచుకుపడ్డారు. సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ కార్యక్రమాన్ని అనంతపురం నగరంలో ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజాస్పందనను తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను కూడా అడిగి తెలుసుకుని పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలిచ్చారు. టీడీపీ నాయకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






















# ఇక దేశంలో ఉద్యోగాల ఉప్పెన

### ఖేలో భారత్‌కు కేంద్రం ఆమోదముద్ర: అశ్వినీ వైష్ణవ్ వెల్లడి



దేశంలో భారీ సంఖ్యలో ఉద్యోగాల సృష్టితో పాటు ప్రైవేటు రంగంలో పరిశోధనలు నవ్యావిష్కరణల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రపంచస్థాయి శిక్షణ ప్రక్రియలను క్రీడాకారులకు సమకూర్చడం సంబంధిత పాలనా వ్యవస్థలను బలోపేతం చేయడమే లక్ష్యంగా నూతన జాతీయ క్రీడా విధానం ఖేలో భారత్‌కు ఆమోదం తెలిపింది. ఒలింపిక్ క్రీడల నిర్వహణ మన దేశానికి తేవడం వ్యూహాత్మకమేనని ఆయన చెప్పారు. ప్రధాని మోదీ అధ్యక్షతన మంగళవారం ఢిల్లీలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సమాచార ప్రసారశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. కేంద్ర బడ్జెట్ ప్రకటించిన అనుసంధాన ప్రోత్సాహం (రపమ్)కు తాజాగా రూ.18.106 రోట్లు వెచ్చించడానికి మంత్రి మండలి ఆమోదం తెలిపింది. కోట్ల ఉద్యోగాలు సృష్టి లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. దీనితో 166 కోట్ల మంది తొలిసారి ఉద్యోగాల్లో ప్రవేశిస్తారని అంచనా వేశామని తెలిపారు. అందులో 2025 ఆగష్టు నుంచి 27 వరకు ఉద్యోగాలు కల్పించిన యాజమాన్యాలకు. కొత్త ఉద్యోగులకు ప్రోత్సాహకాలు అందుతాయి. ఈ పథకాన్ని రెండు భాగాలుగా అమలు చేస్తారు.

తొలిసారి నమోదైన వారిని దృష్టిలో ఉంచుకొని తొలి పథకం అమలు చేస్తారు. ఈపీఎఫ్‌వో ద్వారా 15 వేల రూపాయలు రెండు దఫాలుగా అందజేస్తారు. కొత్తగా ఉద్యోగంలో చేరే వారికి ఇది వర్తిస్తుంది. రూ. లక్ష వేతనం ఉన్న వారు అర్హులని తెలిపారు.

రెండవ దశలో అప్పటికే సంస్థలో పని చేస్తున్న ఉన్న ఉద్యోగులకు అదనంగా కొలువులు కల్పించే యాజమాన్యాలకు ఈ ప్రోత్సాహకాలు అందజేస్తారు. ముఖ్యంగా తయారీ రంగాన్ని దృష్టిలో ఉంచుకొని దీన్ని రూపొందించారు. సంస్థలో అప్పుడున్న సిబ్బందికి అదనంగా ఎన్ని ఉద్యోగాలు కల్పిస్తే అంతమందికి నెలకు రూ. 3 వేల చొప్పున రెండేళ్ల పాటు యజమానులకు ప్రభుత్వం చెల్లిస్తుంది. రూ.లక్ష వరకు జీతాలు తీసుకుంటున్న ఉద్యోగులను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ఈ మొత్తాన్ని చెల్లిస్తుంది. అయితే, అదనంగా చేరిన ఉద్యోగులు సంస్థలో ఆరు నెలలు పని చేయాలి. ఈపీఎఫ్‌లో నమోదైన సంస్థలు మాత్రమే ఇది వర్తిస్తుందని కేంద్ర మంత్రి అశ్విని వివరించారు.

**పరిశోధన, అభివృద్ధి, నవకల్ప పథకం**

దేశంలో ప్రైవేట్ రంగంలో పరిశోధన రంగాన్ని ప్రోత్సహించడం కోసం కేంద్రం కార్పస్ ఫండ్‌ను ప్రకటించింది. దీని కోసం పరిశోధన, అభివృద్ధి నవ కల్పనల పథకాన్ని అమలుచేయాలని నిర్ణయించింది. పరిశోధన ప్రాజెక్టుల పెట్టుబడులకు దీర్ఘకాలం అతి తక్కువ వడ్డీ, లేదంటే వడ్డీ లేకుండానే నిధులు అందించే ఏర్పాట్లు దీనిలో ఉన్నాయి. ప్రపంచ క్రీడా రంగంలో భారత్ ఐదో అగ్రస్థానానికి చేరుకోవాలనే లక్ష్యంతో రూపొందించిన జాతీయ క్రీడా విధానం భారత్ నీతికి ఆమోదముద్ర వేసింది. 2036 ఒలింపిక్ క్రీడలను నిర్వహణ బిడ్డింగు దక్కించుకునే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకొన్నారు.

# ఆ శకం కాంగ్రెస్‌తోనే ముగిసింది

### ఖర్గే విమర్శలకు సింధియా కౌంటర్



ప్రధాని నరేంద్రమోదీ హయాంలో డిజిటల్ ఇండియా అంటే నెరవేర్చని హామీలేనని కాంగ్రెస్ చేసిన విమర్శలను కేంద్ర టెలికాం మంత్రి జ్యోతిరాధిత్య సింధియా తిప్పికొట్టారు. భారత్‌లో 'బఫరింగ్ యుగం' కాంగ్రెస్‌తోనే ముగిసిపోయిందని, ప్రధాని మోదీ పాలనలో దేశం 5జీ వేగంతో వెళ్తోందని అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడికి జ్ఞానోదయం కలిగించే మరో అవకాశం తమకు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో కాంగ్రెస్ నేతలు తమను ప్రశ్నించిన ప్రతిసారీ తగిన ఆధారాలతో జవాబు చెప్పామని పేర్కొన్నారు. దేశ ప్రజలకు కాంగ్రెస్ డయల్-అప్ సౌకర్యం కూడా అందించలేకపోయిందన్నారు. కానీ తమ ప్రభుత్వం ప్రపంచస్థాయి టెలికాం నెట్వర్క్, భారత్ నెట్ వంటి సేవలను దేశ ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు.

దాదాపు 18 ఏళ్ల తర్వాత ప్రభుత్వరంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ వరుసగా లాభాలు ఆర్జించడం, రెండు లక్షలకు పైగా గ్రామ పంచాయతీలకు బ్రాడ్ బ్యాండ్ అనుసంధానించడం వంటి విషయాలను సింధియా ఉదహరించారు. యూపీఐ వంటి వేదికల వల్ల ప్రపంచ డిజిటల్ లావాదేవీల్లో సగం మన దేశంలోనే జరుగుతున్నాయన్నారు. వ్యాపారాల్లో దళారుల ప్రమేయాన్ని తొలగించి ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) చేయడం వల్ల రూ.3.48 లక్షల కోట్ల డబ్బు ఆదా అవుతోందని అన్నారు.

'డిజిటల్ ఇండియా' కార్యక్రమం చేపట్టి మంగళవారానికి సరిగ్గా పదేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ తమ పాలనలో దేశాన్ని సాంకేతికత వైపు నడుపుతున్నామని తెలిపారు. భారతీయులు సాంకేతికతను వాడగలరా, లేదా అనే సందేహంతోనే దశాబ్దాలు గడిచిపోయాయన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక ఈ ధోరణిని మార్చిందని అన్నారు. ప్రస్తుతం దేశంలో 97 కోట్ల ఇంటర్నెట్ కనెక్షన్లు ఉన్నాయన్నారు. దీనిపై ఖర్గే స్పందిస్తూ ప్రభుత్వం ఎన్ని గొప్పలు చెప్పినా అవన్నీ శుష్క వాగ్దానాలుగానే మిగిలాయన్నారు. 65శాతం గ్రామాలకు ఇంకా బ్రాడ్ బ్యాండ్ అందుబాటులోకి రాలేదని, ప్రభుత్వరంగ టెలికాం కంపెనీల రుణభారం పెరిగిపోతోందని, సైబర్ నేరాలకు అంతే లేదని పేర్కొన్నారు.

# ఆకస్మిక మరణాలకు కోవిడ్ వ్యాక్సిన్ కారణం కాదు

### ఆపత్కాలంలో ఎన్నో ప్రాణాలను కాపాడిన ఔషధం - ప్రత్యేక పరిశోధనల్లో వెల్లడి



దేశంలో చోటు చేసుకుంటున్న ఆకస్మిక మరణాలకు కరోనా వ్యాక్సిన్ కారణం కాదని తేలింది. ఐసీఎంఆర్, ఎయిమ్స్ నిర్వహించిన అధ్యయనాల్లో ఆ మేరకు పరిశోధకులు గుర్తించారని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. కరోనా మహమ్మారి తర్వాత దేశంలో ఆకస్మిక మరణాల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా 40 ఏళ్ల లోపు వారు కూడా కార్డియాక్ అరెస్ట్ ప్రాణాలు కోల్పోతుండటం. కలవరపెడుతోంది. ఈ నేపథ్యంలో ఐసీఎంఆర్, ఎయిమ్స్ వంటి సంస్థలు దీనిపై పరిశోధనలు చేపట్టి కీలక విషయాలు వెల్లడించాయి. ఈ మరణాలకు, కోవిడ్ వ్యాక్సిన్లతో ఎలాంటి సంబంధం లేదని తమ అధ్యయనాల్లో తేలినట్లు స్పష్టం చేశాయి. మునుపటి అనారోగ్య సమస్యల ప్రభావమే ఆయా వ్యక్తుల మరణాల్లో కీలక అంశమని పేర్కొన్నాయి. ఈమేరకు అధ్యయనాల నివేదికలను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా ప్రకటించింది. 18-45 ఏళ్ల వయసు వారిలో ఆకస్మిక మరణాలు సంభవించడంపై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్), నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్సీడీసీ), ఎయిమ్స్ పరిశోధనలు చేశాయి. 2023 మే-ఆగస్టు మధ్య 18 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని పలు ఆసుపత్రుల్లో సర్వే చేశాయి. ఆరోగ్యంగా కన్పించినప్పటికీ 2021 అక్టోబరు నుంచి 2023 మార్చి మధ్య ఉన్నట్టుండి మరణించిన వారి డేటాను పరిశీలించాయి. వీటిని అధ్యయనం చేసిన తర్వాత..! ఈ ఆకస్మిక మరణాలకు కొవిడ్ వ్యాక్సిన్లతో ఎలాంటి సంబంధం లేదని గుర్తించినట్లు ఆయా సంస్థలు వెల్లడించాయి.

భారత్‌లో కోవిడ్ వ్యాక్సిన్లు సురక్షితం. సమర్థవంతమైనవి. వీటివల్ల దుష్ప్రభావాలు చాలా అరుదైన సందర్భాల్లో మాత్రమే కన్పించాయి. గుండె సంబంధిత ఆకస్మిక మరణాలకు అనేక కారణాలు ఉన్నాయి. జన్యుపరమైన సమస్యలు, జీవనశైలి, మునుపటి అనారోగ్యాలు.. ఇలా ఏవైనా కావొచ్చు" అని అధ్యయనాల్లో తెలిపాయి. ఈ ఆకస్మిక మరణాలకు కొవిడ్ టీకాలే కారణమంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, తప్పుదోవ పట్టించేవేనని పునరుద్ఘాటించాయి. ఆధారాల్లేకుండా చేసే ఇలాంటి ప్రచారాలు వ్యాక్సిన్లపై విశ్వసనీయతను దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తం చేశాయి.. కోవిడ్ మహమ్మారి సమయంలో ఈ టీకాల వల్లే ఎంతోమంది ప్రాణాలు నిలిచాయని గుర్తుచేశాయి.

# విద్యార్థిపై లైంగిక వేధింపుల కేసులో టీచర్ అరెస్టు

ముంబయిలోని ప్రభు పాఠశాలలో 11వ తరగతి చదువుతున్న విద్యార్థిపై ఓ మహిళా టీచర్ లైంగిక వేధింపులకు పాల్పడింది. దీంతో ఆమెకు పోక్సో చట్టం మీద పోలీసులు అరెస్టు చేశారు. టీచర్ ప్రవర్తనపై విద్యార్థి తల్లిదండ్రులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో వారు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. 18353లో పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా గ్రూప్ డ్యాన్స్ కోసం సిద్ధం చేస్తున్న సమయంలో బాధిత విద్యార్థితో టీచర్ పరిచయం పెంచుకున్నట్లు సమాచారం. తర్వాత అతడిని ఆమె పలు ఫైవ్‌స్టార్ హోటళ్లకు తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. తొలుత విద్యార్థి నిరాకరించినప్పటికీ మరో మహిళ సాయంతో బాలుడిని టీచర్ ఒప్పించినట్లు సమాచారం. దీంతో అతను బాలుడు కలిసేందుకు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో మహిళపై కూడా కేసు నమోదు చేసినట్లు పోలీసులు చెప్పారు. ఆ తర్వాత టీచర్ విద్యార్థిని నిర్మానుష్య ప్రాంతాలు తీసుకెళ్లిందని పోలీసులు చెప్పారు. అతడితో మద్యం కూడా తాగించేదని పేర్కొన్నారు. ఆ తర్వాత కొన్ని రోజులకు విద్యార్థి తీవ్ర ఆందోళనకు గురవ్వడంతో తగ్గేందుకు టీచర్ మందులు కూడా ఇచ్చేది. తర్వాత తమ కుమారుడి ప్రవర్తనలో మార్పును గమనించి తల్లిదండ్రులు ఆరాతీశారు. దీంతో జరిగిన విషయాన్ని అతడు తల్లితండ్రులుకు వివరించాడు. అయితే మొదట్లో దీనిపై ఫిర్యాదు చేయకూడదని తల్లిదండ్రులు నిర్ణయించుకున్నారు. త్వరలోనే తమ కుమారుడి గ్రాడ్యుయేషన్ పూర్తవుతుందని తర్వాత ఆ టీచర్ ను కలిసే వీలుండదని వారు భావించారు బోర్డు ఎగ్జామ్స్ పూర్తయిన తరువాత కూడా టీచర్ బాలుడిని కలిసేందుకు పయత్నించడంతో తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# విమాన ప్రమాదంపై దర్యాప్తు వేగం




అహ్మదాబాద్లో జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. రెండు ఇంజిన్లు విఫలమవడంతోనే విమానం కూలిపోయి ఉంటుందని తాజాగా బ్లూమ్‌బర్గ్ నివేదిక వెల్లడించింది. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో త్వరలో తొలి నివేదికను విడుదల చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి.

ఈ నేపథ్యంలో విమాన ప్రమాద దర్యాప్తుతో సంబంధమున్న వ్యక్తులను ఉటంకిస్తూ బ్లూమ్‌బర్గ్ పలు విషయాలను వెల్లడించింది. ఈ విమానయాన సంస్థకు చెందిన పైలట్లు.. కూలిన విమానం పారామీటర్లను ఫ్లైట్ సిమ్యులేటర్ ద్వారా రీక్రియేట్ చేసినట్లు సమాచారం. ల్యాండింగ్ గేర్, రెక్కల ఫ్లాప్‌ను వెనక్కి తీసుకోవడం లాంటివి ఇందులో ఉన్నాయి. అయితే ఈ సెట్టింగులు మాత్రమే ప్రమాదానికి కారణం కాదని వారు గుర్తించినట్లు ఈ నివేదిక పేర్కొంది. డ్యూయల్ ఇంజిన్ల వైఫల్యంపై దర్యాప్తు అధికారులు దృష్టిసారించినట్లు వెల్లడించింది. అధికారిక దర్యాప్తు నుంచి విడిగా ఈ 'సిమ్యులేటెడ్ ఫ్లైట్'ను నిర్వహించినట్లు సమాచారం. విమాన ప్రమాదానికి గల కారణాలను విశ్లేషించడంలో ఇది ఉపయోగపడుతుందని చెబుతున్నారు.

గత జూన్ 12వ తేదీన అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొన్ని క్షణాల్లోనే ఓ వైద్య కళాశాల వసతిగృహంపై కూలిపోయింది. ఈ విషాదకర ఘటనలో 241 మంది ప్రయాణికులు మృతిచెందగా.. 19 మంది స్థానికులు ప్రాణాలు కోల్పోయారు. విమానంలోని ఒకేఒక వ్యక్తి మృత్యుంజయుడిగా నిలిచారు. బ్లాక్ బాక్స్ విశ్లేషణ ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది.

# గిల్ అజేయ సెంచరీ

## - రెండో టెస్ట్ తొలిరోజు భారత్ స్కోర్ 310/5




టెండూల్కర్-అండర్సన్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లాండ్‌తో బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ స్టేడియంలో జరుగుతున్న రెండో టెస్ట్‌లో తొలిరోజు బుధవారం ఆటను టీమిండియా సంతృప్తికరంగానే ముగించింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అజేయ సెంచరీతో తొలి రోజు ఆట ముగిసే సరికి భారత్ 5 వికెట్ల నష్టానికి 310 పరుగులు చేసింది. గిల్ 114 (216 బంతులు, 12 ఫోర్లు), రవీంద్ర జడేజా 41 ( 67 బంతుల్లో, 5 ఫోర్లు) క్రీజులో ఉన్నారు. ఓపెనర్ యశస్వి జైశ్వాల్ 87 (107 బంతుల్లో, 13 ఫోర్లు) సెంచరీ చేజార్చుకున్నాడు. కరుణ్‌నాయర్ 31 (50 బంతుల్లో). రిషభ్ పంత్ 25 (42 బంతుల్లో) ఆరంభాలను సద్వినియోగం చేసుకోలేకపోయారు. తొలి టెస్ట్‌లో సెంచరీ చేసిన కేఎల్ రాహుల్ (2), తెలుగు కుర్రాడు నితీష్‌రెడ్డి (1) నిరాశ పరిచారు. ఇంగ్లాండ్ బౌలర్లలో క్రిస్ వోక్స్ 2, బ్రైడన్ కార్స్, బెన్ స్టోక్స్, షోయబ్ బషీర్ తలో వికెట్ పడగొట్టారు.

### మూడు మార్పులు

ఈ టెస్ట్‌లో భారత్ మూడు మార్పులతో బరిలోకి దిగింది. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి ఇచ్చి అతడి స్థానంలో ఆకాశ్‌దీప్‌ను తీసుకున్నారు. తొలిటెస్ట్‌లో విఫలమైన సాయి సుదర్శన్‌కు బదులు నితీష్‌కుమార్ రెడ్డి, శార్దూల్ ఠాకూర్ స్థానంలో ఆల్‌రౌండర్ వాషింగ్‌టన్ సుందర్ జట్టులోకి వచ్చారు.

### రికార్డ్ ముంగిట జైశ్వాల్ ఔట్

ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ అద్భుతంగా రాణిస్తున్నాడు. తొలి టెస్ట్ మ్యాచ్‌లో సెంచరీ చేసిన జైస్వాల్ జరుగుతున్న రెండో మ్యాచ్‌లోనూ అదిరే



ఆరంభాన్ని అందించాడు. అయితే సెంచరీకీ చేరువ అవుతున్న సమయంలో అవుటై నిరాశపరిచాడు. 107 బంతుల్లో 13 ఫోర్లతో 87 పరుగులు చేసి బెన్ స్టోక్స్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. దీంతో సెంచరీని మిస్ చేసుకోవడమే కాకుండా మరో అరుదైన రికార్డును కూడా కోల్పోయాడు. తాజా ఇన్నింగ్స్‌లో జైస్వాల్ మరో 10 పరుగులు చేసి ఉంటే తక్కువ ఇన్నింగ్స్‌ల్లోనే 2000 పరుగులు పూర్తి చేసిన తొలి భారత క్రికెటర్‌గా నిలిచేవాడు. ఆ రికార్డుకు మరో పది పరుగుల దూరంలో ఉండగా ఔటయ్యాడు. ఇంతకు ముందు ద్రవిడ్, సెహ్వాగ్ 40 ఇన్నింగ్స్‌ల్లో 2000 పరుగుల మైలురాయిని చేరుకున్నారు. ప్రస్తుతానికి జైస్వాల్ 39 ఇన్నింగ్స్‌ల్లో 1990 పరుగులు చేశాడు. మరో పది పరుగులు చేసి ఉంటే 39 ఇన్నింగ్స్‌ల్లోనే 2000 పరుగులు చేసిన తొలి భారత క్రికెటర్‌గా నిలిచేవాడు. తాజా మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో జైస్వాల్ 10 పరుగులు చేస్తే ద్రవిడ్, సెహ్వాగ్ రికార్డును సమం చేస్తాడు.

## మేజర్ లీగ్ టీ20 టోర్నీ..

### - ప్లే ఆఫ్స్ రేసులో సియాటెల్ ఆర్కాస్

### - శాన్ ఫ్రాన్సిస్కో యూనికార్న్స్‌పై విజయం

మేజర్ లీగ్ టీ20 క్రికెట్ టోర్నీలో సియాటెల్ ఆర్కాస్ ప్లే ఆఫ్ రేసులో నిలిచింది. కీలక మ్యాచ్‌లో శాన్ ఫ్రాన్సిస్కో యూనికార్న్స్‌పై సియాటెల్ నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన శాన్ ఫ్రాన్సిస్కో నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 168 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో సియాటెల్ ఆర్కాస్ ఆరు వికెట్లను కోల్పోయి 19.3 ఓవర్లలో 169 పరుగులు చేసి విజయం సాధించింది. షిమ్రోన్ హెట్‌మెయెర్ (78) హాఫ్ సెంచరీతో తన జట్టును గెలిపించాడు. షాయన్ జహంగీర్ (36) రాణించాడు. శాన్ ఫ్రాన్సిస్కో బౌలర్లలో జేవియర్ బార్ట్ 2.. లియామ్ ప్లంకెట్, రొమారియో షెఫర్డ్, కరీమా గోరె చెరో వికెట్ తీశారు.

### తొలి ఓవర్లోనే శాన్ ఫ్రాన్సిస్కోకు ఎదురుదెబ్బ..

తొలుత బ్యాటింగ్ చేసిన శాన్ ఫ్రాన్సిస్కోకు మొదటి ఓవర్ లోనే ఎదురుదెబ్బ తగిలింది. మాథ్యూ షార్ట్ (2)ను సియాటెల్ బౌలర్ హర్మీత్ సింగ్ నాలుగో బంతికే ఔట్ చేశాడు. ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు ఫిన్ అలెన్ (23), జేక్ ఫ్రేజర్ (35), సంజయ్ కృష్ణమూర్తి (41), సీఫెర్ట్ (31), హసన్ ఖాన్ (143), రొమారియో షెఫర్డ్ (13) రాణించడంతో శాన్ ఫ్రాన్సిస్కో పోరాడే స్కోరును చేయగలిగింది. సియాటెల్ బౌలర్లలో ఆయాన్ దేశాయ్ 2.. హర్మీత్, వాఖర్, రజా చెరో వికెట్ తీశారు. ఇప్పటికే శాన్ ఫ్రాన్సిస్కో ప్లే ఆఫ్స్‌కు క్వాలిఫై అయిన సంగతి తెలిసిందే. అయితే, అగ్రస్థానంపై కన్నేసిన ఆ జట్టుకు ఈ ఓటమి కాస్త ఇబ్బందికరమే అవుతుంది. ప్రస్తుతం 12 పాయింట్లతో టాప్‌లోనే ఉన్న శాన్ ఫ్రాన్సిస్కోకు వాషింగ్టన్ ఫ్రీడమ్ (12) నుంచి తీవ్ర పోటీ ఎదురుకానుంది.




## వింబుల్డన్ టెన్నిస్..

## కడుపు నొప్పితో బాధపడుతూనే తొలిరౌండ్ గెలిచిన జకో

వింబుల్డన్ టోర్నీని టెన్నిస్ స్టార్ నొవాక్ జకోవిచ్ ఘనంగా మొదలుపెట్టాడు. గత రెండుమార్లు రన్నరప్ గా నిలిచిన అతడు ఈసారి టైటిల్ సాధనే లక్ష్యంగా బరిలోకి దిగాడు. అయితే, తొలి రౌండ్ మొదటి సెట్ ఆడే క్రమంలోనే కడుపునొప్పితో తీవ్రంగా ఇబ్బందిపడ్డాడు. మ్యాచ్ జరుగుతున్న సమయంలోనే రెండుసార్లు వైద్యుడిని సంప్రదించాల్సిన పరిస్థితి ఎదురైంది. దాదాపు 45 నిమిషాలపాటు తీవ్రంగా ఇబ్బందిపడ్డానని.. డాక్టర్ ఇచ్చిన అద్భుతమైన మాత్రలతో కోలుకొని ఆడి విజయం సాధించినట్లు



పేర్కొన్నాడు. వరుసగా 20వ సారి వింబుల్డన్ తొలి రౌండ్‌లో జకోవిచ్ విజయం సాధించడం గమనార్హం. మ్యాచ్‌లో జకో అసౌకర్యంగా కనిపించడంతో సెర్బియా అభిమానులు తీవ్ర ఆందోళన చెందారు. తర్వాత రౌండ్ ఆడతాడా? లేదా? అనే అనుమానాలు మొదలయ్యాయి. అయితే, వాటికి జకోవిచ్ తనదైన శైలిలో సమాధానం ఇచ్చాడు.

తొలి రెండు సెట్లలో ఒకటి గెలిచి రెండో దాంట్లో ఓడా. మూడో సెట్లో 2-1తో ముందడుగు వేశా. అప్పటివరకు చాలా సౌకర్యంగా ఉన్న నేను ఒక్కసారిగా కడుపునొప్పితో ఇబ్బంది పడ్డా. దాదాపు 45 నిమిషాల పాటు అస్సలు బాగోలేదు. ఏం జరుగుతుందో తెలియలేదు. నొప్పి నన్ను తీవ్రంగా ఇబ్బంది పెట్టింది. ఆ సమయంలో వైద్యుడిని సంప్రదించా. ఆయన ఇచ్చిన మాత్రలతో తిరిగి శక్తి వచ్చినట్లు అనిపించింది. దాంతో మ్యాచ్‌లో విజయం సాధించా. తర్వాత రౌండుకు సిద్ధమవుతా. తప్పకుండా పూర్తిగా కోలుకొని ఆడతానని భావిస్తున్నానని జకోవిచ్ వెల్లడించాడు. తొలి రౌండ్‌లో ముల్లర్పై జకోవిచ్ 6-1, 6-7 (7-9), 6-2, 6-2 తేడాతో విజయం సాధించాడు.

### తొలి రౌండ్లోనే గాఫ్ ఔట్

ఇటీవలే ఫ్రెంచ్ ఓపెన్ ను కైవసం చేసుకుని ఊపు మీదున్న అమెరికా టెన్నిస్ స్టార్ కొకో గాఫ్‌కు వింబుల్డన్ తొలి రౌండ్లోనే చుక్కెదురైంది. ఉక్రెయిన్ క్రీడాకారిణి డయానా యాస్ట్రెమ్స్కా చేతిలో గాఫ్ పరాజయం చవిచూసింది. 79 నిమిషాలపాటు సాగిన పోరులో గాఫ్‌పై డయానా 7-6 (7/3), 6-1 తేడాతో విజయం సాధించింది.

# సారీ చెప్పిన శిరీష్






హీరో రామ్‌చరణ్‌ను కించపర్చే ఉద్దేశం తనకు ఎప్పుడూ లేదంటూ.. ఆయన అభిమానులకూ నిర్మాత శిరీష్ క్షమాపణలు చెప్పారు. చరణ్‌తో తనకు మంచి అనుబంధముందన్నారు. రామ్‌చరణ్ హీరోగా నిర్మించిన 'గేమ్ ఛేంజర్' సినిమా ఫలితంపై శిరీష్ గతంలో మాట్లాడుతూ.. ఆ మూవీ హీరో, డైరెక్టర్‌నుంచి ఎలాంటి స్పందన రాలేదని వ్యాఖ్యానించడం తెలిసిందే. దీంతో రామ్‌చరణ్ అభిమానులు పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఇప్పటికే ఓ లేఖ విడుదల చేసిన శిరీష్ తాజాగా వీడియో ద్వారా వివరణ ఇచ్చారు. "రామ్‌చరణ్, చిరంజీవి, శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ సంస్థకు మధ్య అవినాభావ సంబంధముంది. నేను అభిమానించే హీరోల్లో చరణ్ ఒకరు. ఆయనతో రిలేషన్‌ను పోగొట్టుకోవాలని అనుకోవట్లేదు. అభిమానుల బాధను నేను అర్థం చేసుకోగలను. అయితే, నేను ఉద్దేశపూర్వకంగా అలా అనలేదు. మా మధ్య ఉన్న స్నేహంతో మాట దొర్లాను. ఇతర మెగా హీరోలైన వరుణ్ తేజ్, సాయి తేజ్‌తోనూ మేం సినిమాలు చేశాం. చిరంజీవి నాతో, దిల్ రాజుతో తరచూ మాట్లాడుతుంటారు. అలాంటి అనుబంధమున్న వారిని అవమానించేంత మూర్ఖుడిని కాదు. అభిమానులు అర్థం చేసుకోవాలి. ఆయనతో ఇంకో సినిమా చేయబోతున్నాం. అది నా తొలి ఇంటర్వ్యూ కాబట్టి మాట దొర్లిందేమో. దాన్ని అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నా" అని శిరీష్ వివరణ ఇచ్చారు.




# ఆమెతో.. ఆన్‌స్క్రీన్ రొమాన్స్‌కు ఒకే అన్నా

అమిర్ ఖాన్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'థగ్స్ ఆఫ్ హిందుస్థాన్'. భారీ ప్రాజెక్ట్‌గా రూపొందిన సినిమా 2018లో విడుదలై పరాజయాన్ని అందుకుంది. ఇప్పుడీ చిత్రాన్ని ఉద్దేశించి అమిర్ ఖాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ సినిమా చేదు ఫలితాన్నే ఇస్తుందని తనకు ముందే తెలుసన్నారు. చిత్రీకరణ సమయంలోనే రిజల్ట్‌పై తనకొక క్లారిటీ వచ్చిందన్నారు. నటి ఫాతిమా సనా షేక్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడంపైనా మాట్లాడారు. ఆమెకు ప్రియుడిగా నటించడం తనకి ఏమీ ఇబ్బందిగా అనిపించలేదన్నారు. "ఈ సినిమాలో హీరో పాత్రకు ప్రియురాలిగా ఏ హీరోయిన్ నటిస్తే బాగుంటుందా? అని మేము ఎంతో చర్చించుకున్నాం. దీపికా పదుకొణె, శ్రద్ధాకపూర్, అలియాభట్ వంటి తారలను సంప్రదించాం. కానీ వారెవరూ అంగీకరించలేదు. స్క్రిప్ట్ నచ్చకపోవడంతో వారంతా తిరస్కరించి ఉండొచ్చు. చివరకు ఫాతిమా సనా షేక్‌ను ఆ రోల్‌కు ఎంపిక చేశాం. ఆమె అంగీకరించారు. గతంలో మేమిద్దరం 'దంగల్' కోసం పనిచేసిన విషయం తెలిసిందే. అందులో తండ్రీ కుమార్తెలుగా నటించాం. ఆ చిత్రాన్ని దృష్టిలో ఉంచుకొని.. "మీ పాత్రలమధ్య ఎలాంటి రొమాంటిక్ సన్నివేశాలను చిత్రీకరించాలనుకోవడం లేదు. ఎందుకంటే గతంలో మీరిద్దరూ తండ్రీకుమార్తెలుగా నటించారు. ఇప్పుడు ప్రేమికులుగా రొమాన్స్ చేస్తే ప్రేక్షకులు ఏమాత్రం అంగీకరించరు" అని దర్శకుడు చెప్పారు. ఆ మాటలను నేను ఖండించాను. ప్రేక్షకులు ఏమీ తెలివి తక్కువ వాళ్లు కాదన్నాను. నిజ జీవితంలో మేమిద్దరం తండ్రీకుమార్తెలం కాదని వారికి తెలుసు. కాబట్టి వాళ్లు ఏమీ తప్పుగా అనుకోరని బదులిచ్చా" అని అమిర్ ఖాన్ తెలిపారు. తాము మొదట అనుకున్న విధంగా సినిమా తెరకెక్కించలేకపోయామన్నారు. సమయానుగుణంగా స్క్రిప్ట్ మార్చడం పరాజయానికి ఒక కారణమని కావొచ్చన్నారు.

## అఖండ్-2లో భాయిజాన్ బాలిక



సల్మాన్ ఖాన్ హీరోగా నటించిన 'బజరంగీ భాయిజాన్'లో మున్ని పాత్రలో కనిపించి ప్రేక్షకుల మది గెలుచుకున్న నటి హర్షాలీ మల్హోత్ర. ఇప్పుడీమె టాలీవుడ్ ఎంట్రీకి రంగం సిద్ధమైంది. అగ్ర నటుడు బాలకృష్ణ హీరోగా తెరకెక్కుతోన్న సరికొత్త చిత్రం 'అఖండ 2: తాండవం'లో నటించే అవకాశాన్ని సొంతం చేసుకుంది. ఇదే విషయాన్ని టీమ్ అధికారికంగా ప్రకటించింది. ఇందులో ఆమె జనని పాత్రలో కనిపించనున్నారని వెల్లడించింది. ఈమేరకు ఆమెను స్వాగతిస్తూ పోస్ట్ పెట్టింది. ముంబయికి చెందిన హర్షాలి మల్హోత్ర బాలనటిగా కెరీర్ మొదలుపెట్టారు. హిందీలో తెరకెక్కిన పలు సీరియల్స్‌లో నటించారు. 2015లో విడుదలైన 'బజరంగీ భాయిజాన్' ఆమెకు గుర్తింపు తెచ్చిపెట్టింది. బధిర బాలిక పాత్రలో ఆమె నటన సినీ ప్రియుల హృదయాలను హత్తుకుంది. ఈ చిత్రానికిగాను పలు అవార్డులు సైతం లభించాయి. బాలకృష్ణ- దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌కు టాలీవుడ్‌లో ప్రత్యేక క్రేజ్ ఉన్న సంగతి తెలిసిందే. 'అఖండ 2: తాండవం'లో సంయుక్త, ఆది పినిశెట్టి ప్రత్యేక పాత్రల్లో కనిపించనున్నారు. తొలిభాగంలో నటించిన జగపతిబాబు తదితరులు సీక్వెల్లోనూ నటిస్తున్నారు. ముగింపు దశ చిత్రీకరణలో ఉన్న సినిమా దసరా సందర్భంగా సెప్టెంబరు 25న విడుదల కానుంది.

## ఫీనిక్స్‌తో వస్తున్న సెకెండ్ సేతుపతి

'ఫీనిక్స్' చిత్రంలో హీరోగా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇస్తున్నాడు విజయ్ సేతుపతి కొడుకు సూర్య సేతుపతి. స్టంట్ డైరెక్టర్ అనల్ అరసు దర్శకత్వంలో రూపొందిన సినిమా జులై 4న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈసందర్భంగా తన జర్నీ గురించి సూర్య మాట్లాడుతూ.. "ఈ సినిమాకు ముందు నేను 120 కేజీలున్నాను. బరువు తగ్గడానికి ఏడాదిన్నర సమయం పట్టింది. అందుకు చాలా కష్టపడాల్సి వచ్చింది' అన్నారు. ఇక తన అరంగేట్రం గురించి మాట్లాడుతూ.. "నాన్న నటించిన 'జవాన్' సెట్కుకు వెళ్లడం వల్ల నాకు ఈ సినిమాలో అవకాశం వచ్చింది. ఇండస్ట్రీకి రావాలని ఎప్పటినుంచో అనుకుంటున్నాను. 'జవాన్' క్లైమాక్స్ జరుగుతున్న సమయంలో సినిమా సెట్కుకు వెళ్లా. అక్కడ అనల్ అరసు నన్ను చూసి 'ఫీనిక్స్' కథ నాన్నకు చెప్పారు. 'సినిమా కథ సూర్యకు చెప్పండి. అతడు అంగీకరిస్తే నాకేం ఇబ్బంది లేదు అని నాన్న అనడంతో.. దర్శకుడు నాకు కథ చెప్పడం... ఒకే అనుకోవడం.. అన్నీ జరిగాయి" అని వివరించారు. ఇక ఈ చిత్రంలో వరలక్ష్మీ శరత్ కుమార్, హరీశ్ ఉత్తమన్ ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు.



## లైఫ్‌లాంగ్ నటిగానే...



నాని నటించిన 'హిట్ 3'లో వర్ష పాత్రతో ఆడియన్స్‌కు దగ్గరైంది నటి కోమలి ప్రసాద్. ఇటీవల ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారిన తన ఫొటోని ఉద్దేశించి తాజాగా క్లారిటీ ఇచ్చారు. తాను సినీ రంగంలోనే కొనసాగాలనుకుంటున్నానని, ఆ ఫొటోని ఆధారంగా చేసుకొని జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదన్నారు. నటి కోమలి ప్రసాద్ ముందు డెంటిస్ట్. ఆమె డాక్టర్ కోట్ ధరించి ఓ దంత వైద్యశాలలో దిగిన ఫొటోని ఇన్‌స్టా వేదికగా షేర్ చేశారు. దీంతో ఆమె యాక్టింగుకు గుడ్‌బై చెప్పి, డాక్టర్‌గా కొనసాగాలనుకుంటున్నట్టు కథనాలు వచ్చాయి. దీనిపై ఆమె క్లారిటీ ఇచ్చారు. "యాప్రాన్ ధరించిన ఫొటో షేర్ చేయడంతో అనవసరమైన చర్చకు దారితీసింది. ఆ కథనాల్లో ఎలాంటి నిజం లేదు. పరమేశ్వరుడి దయతో నటిగా నా ప్రయాణం మంచిస్థితికే చేరింది. చివరివరకూ ఇదే రంగంలో కొనసాగాలని.. ఉన్నతంగా వర్క్ చేయాలని అనుకుంటున్నా. నాపై నమ్మకముంచిన శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు. స్క్రిప్ట్ ఎంపిక విషయంలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తున్నా. మీ అందరూ గర్వపడేలా సినిమాలు చేస్తా. త్వరలోనే కొత్త సినిమాలకు సంబంధించిన ప్రకటనతో మీ ముందుకువస్తా" అని ఆమె పేర్కొన్నారు. 'నేను సీతాదేవి', 'నెపోలియన్', 'రౌడీ బాయ్స్', 'శశివదనే', 'హిట్ 2, 3' చిత్రాల్లో నటించారు కోమలి ప్రసాద్.

## పాఠ్యాంశంగా మమ్ముట్టి కెరీర్

సుమారు ఐదు దశాబ్దాలుగా సినీరంగానికి విలువైన సేవలు అందిస్తున్నారు మలయాళ అగ్ర నటుడు మమ్ముట్టి. ఏడు పదుల



వయసులోనూ వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారాయన. ఈ నేపథ్యంలోనే ఆయన సేవలను గౌరవిస్తూ కేరళలోని మహారాజ కళాశాల కీలక నిర్ణయం తీసుకుంది. బీఏ హిస్టరీలో ఆయన కెరీర్‌పై పాఠ్యాంశాన్ని అందించాలని నిర్ణయించింది. ఈమేరకు బీఏ ద్వితీయ సంవత్సరంలో విద్యార్థులకు 'హిస్టరీ ఆఫ్ మలయాళం సినిమా' పేరుతో ఒక చాప్టర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇందులో మమ్ముట్టి సినీ కెరీర్, ఎదుర్కొన్న సవాళ్లు, అందుకున్న పురస్కారాల గురించివివరించింది. మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన మోహన్ లాల్, జయన్, షీలా, ప్రేమ్‌నాజీర్ గురించి కూడా ఇందులో చర్చించారు. మరోవైపు, మమ్ముట్టి ఈ కళాశాల పూర్వ విద్యార్థి కావడం విశేషం.